TGTEL/26/A0320

# భారతీయ వెలుగు

జాతీయ తెలుగు దిన పత్రిక




శనివారం జనవరి 31, 2026 | సంపుటి :01 | సంచిక :16 | రంగారెడ్డి | గున్నాల లావణ్య | పేజీలు -12 | వెల-5

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

## హార్వర్డ్ వర్సిటీలో సిఎం రేవంత్ శిక్షణ



### వారం రోజుల సర్టిఫికెట్ కోర్సు పూర్తి

హైదరాబాద్,జనవరి 30(ఆర్ఎన్ఎ): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికాలో ప్రతిష్ఠాత్మక హార్వర్డ్ యూనివర్సిటీలోని కెన్నెడీ స్కూల్ ఆఫ్ గవర్నమెంట్‌లోఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. లీడర్ షిప్ అనే కోర్సును పూర్తిచేసి సంబంధిత ధ్రువీకరణ పత్రాన్ని పొందారు. జనవరి 25న ఈ కోర్సు ప్రారంభమవగా జనవరి 30 వరకు అంటే వారం రోజుల పాటు నిర్వహించారు. ఈ కోర్సులో సీఎం రేవంత్‌తో పాటు 62 మంది కోహోర్ట్ విద్యార్థులు కూడా పాల్గొన్నారు. దాదాపు 20కి పైగా దేశాల నుంచి ప్రతినిధులు ఇందులో భాగస్వాములయ్యారు. అమెరికాలోని కేంబ్రిడ్జ్‌లో మైనస్ 24 డిగ్రీల తీవ్ర చలిలోనూ రేవంత్ రెడ్డి ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు తరగతులకు హాజరయ్యారు. కేస్ స్టడీలు, గ్రూప్ డిస్కషన్లు, కన్సల్టేటివ్ వర్క్‌లతో కూడిన ఇంటెన్సివ్ ప్రోగ్రామ్‌లో భాగంగా అధికారం, నాయకత్వం, సంఘర్షణలు, అనిశ్చితి వంటి అంశాలపై శిక్షణ పొందారు. ప్రోగ్రామ్ ముగిసిన సందర్భంగా హార్వర్డ్ అధ్యాపకులు రేవంత్ రెడ్డితో పాటు మిగిలిన 62 మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. అయితే భారతదేశ చరిత్రలో అధికారంలో ఉండగానే హార్వర్డ్ నుంచి ఈ రకమైన సర్టిఫికెట్ పొందిన తొలి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి రికార్డ్ సృష్టించారు.




## ఆర్థికమంత్రిగా నిర్మలమ్మ రికార్డు

### వరుసగా తొమ్మిదోసారి బడ్జెట్ సమర్పణ

### అత్యధికసార్లు ప్రవేశ పెట్టిన మహిళా మంత్రిగా ఘనత



నిర్మలా సీతారామన్ ఆర్థికమంత్రిగా చరిత్ర సృష్టించేందుకు సిద్ధమయ్యారు. ఫిబ్రవరి 1న ఆమె పార్లమెంటులో బడ్జెడెట్ ప్రవేశపెట్టనున్న విషయం తెలిసిందే. ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ వరుసగా ప్రవేశపెట్టనున్న 9వ బడ్జెట్ ఇది. పార్లమెంటులో 9 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన రికార్డు మాజీ మంత్రి పి.చిదంబరం సొంతం. 1996లో అప్పటి ప్రధాని హెచ్‌డీ దేవగౌడ సారథ్యంలో మంత్రి చిదంబరం తొలిసారిగా బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. ఆ తరువాత 1997లో రెండోసారి, 2004-08 మధ్య కాలంలో వరుసగా ఐదు సార్లు, 2013, 2014ల్లో మరో రెండు సార్లు ఆయన బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఇక లోక్‌సభలో అత్యంత సుదీర్ఘ బడ్జెట్ ప్రసంగం చేసిన మంత్రిగా నిర్మలా సీతారామన్ ఇప్పటికే అరుదైన గుర్తింపును సొంతం చేసుకున్నారు. భారత్‌కు సంబంధించిన తొలి బడ్జెట్‌ను 1860లో అప్పటి ఆర్థిక మంత్రి జేమ్స్ విల్సన్ ప్రవేశపెట్టారు. భారత మండలి సభ్యుడిగా ఆయన ఈ బడ్జెట్‌ను తీసుకొచ్చారు. 1857 సిపాయి తిరుగుబాటు అనంతరం,

పేజి 2లో ▶

## ఆటిజం చికిత్సలో స్టెమ్‌సెల్స్ థెరపీ వాడొద్దు!: సుప్రీంకోర్టు



ఆటిజం క్లినికల్ చికిత్సకు సంబంధించి సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. దీని చికిత్సలో మూలకణ థెరపీ ని ఉపయోగించడం అనైతికమని, దీన్ని కొనసాగించడం ఉల్లంఘనే అవుతుందని పేర్కొంది. ఆమోదిత, వైద్య పర్యవేక్షణలో చేసే క్లినికల్ ట్రయల్స్ (జశ్రీఱఅఱషఝశ్రీ ః్తీఱూశ్రీం) కోసం మాత్రమే ఈ థెరపీని అనుమతించాలని స్పష్టం చేసింది.స్టెమ్ సెల్స్ థెరపీతో ఆటిజం నయమవుతుందని విపరీతంగా ప్రచారం జరుగుతోందని పేర్కొంటూ ముంబయికి చెందిన ఓ స్వచ్ఛంద సంస్థ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా ఈ చికిత్స ప్రభావంతమైందని నిరూపించేందుకు తగిన శాస్త్రీయ

2లో

## ప్రభుత్వం చేపే మంచిని చేరవేయండి

### దుష్ప్రచారాలను అంతే స్థాయిలో తిప్పికొట్టండి

### పార్టీ శ్రేణులకు లోకేశ్ పిలుపు

ప్రభుత్వం చేస్తున్న ప్రతి మంచి పనినీ ప్రజల్లోకి తీసుకెళ్లాలని, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉండాలని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు.టీడీపీ 11వ బ్యాచ్ క్యాడర్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న నేతలకు ముఖ్యమైన సూచనలు చేశారు. ఎన్ని ఇబ్బందులు, కష్టాలు ఎదురైనా ఓర్పుతో, ఐక్యంగా దుష్ప్రచారాలను ఎదుర్కోవాలని సూచించారు. అభివృద్ధిపైనే కాదు, దుష్ప్రచారాల రాజకీయాన్ని కూడా ఎదుర్కోవాలని చెప్పారు. 2014 -19 మధ్య టీడీపీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసినా.. వాటిని ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లడంలో వెనుకబడ్డామని, అదే ఓటమికి ప్రధాన కారణమని ఆయన విశ్లేషించారు. డోర్ టూ డోర్ క్యాంపెయిన్‌లతో క్షేత్రస్థాయిలో పనిచేయాలని సూచించారు. కూటమి నాయకుల మధ్య సఖ్యత చాలా ముఖ్యమని లోకేశ్ పేర్కొన్నారు. కూటమిని చీల్చేందుకు కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నా,
కూటమిని విడదీయడం ఎవరి తరం కాదని స్పష్టం చేశారు. గ్రామ స్థాయిలో కూటమి నేతలందరినీ కలుపుకొని కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. టీడీపీ నేతలు ఎవరూ అలగవద్దని... సమస్యలను కూర్చొని చర్చించుకుందామని సూచించారు. పేజి 2లో ▶



## కేసీఆర్‌కు మరో నోటీసు ఇవ్వాలని సిట్ నిర్ణయం

హైదరాబాద్: సంచలనం సృష్టించిన ఫోన్ అక్రమ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. విచారణకు హాజరు కావాలని మాజీ సీఎం కేసీఆర్‌కు సిట్ 160 సీఆర్పీసీ కింద మరోసారి నోటీస్ ఇవ్వాలని సిట్ నిర్ణయించింది. ఎల్లుండి మధ్యాహ్నం 3గంటలకు నందినగర్‌లోని నివాసంలో విచారణ చేయనున్నట్టు సమాచారం.విచారణకు రావాలని గురువారమే సిట్ నోటీసు ఇవ్వగా.. కేసీఆర్ వెంటనే స్పందించారు. మున్సిపల్ ఎన్నికల్లో తలమునకలై ఉన్నందున మరో తేదీ ఇవ్వాలని కోరారు. అందుకు సిట్ సుముఖత వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో ఇవాళ రెండో విడత నోటీసు ఇచ్చేందుకు రంగం సిద్ధం చేసింది. తనను ఎర్రవల్లిలోనే విచారించాలన్న కేసీఆర్ విజ్ఞప్తిని సిట్ తిరస్కరించింది. కేసీఆర్ విజ్ఞప్తిపై సిట్ అధికారులు న్యాయసలహా తీసుకున్నారు. నందినగర్‌లోని ఆయన నివాసంలోనే విచారించాలని సిట్ అధికారులు నిర్ణయించినట్టు సమాచారం.



## జంతువుల కొవ్వులు లేవని ఎక్కడా నిర్ధరణ కాలేదు: తితిదే ఛైర్మన్ బీఆర్‌నాయుడు



తిరుమల: గత ప్రభుత్వ హయాంలో శ్రీవారి లడ్డూల తయారీలో ప్రాణాలు తీసే రసాయనాలు వాడారని, కల్తీ నెయ్యితో 20 కోట్ల లడ్డూలు తయారు చేశారని తిరుమల తిరుపతి దేవస్థానం(తితిదే) ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. నెయ్యిలో నూటికి నూరు శాతం కల్తీ జరిగిందన్నారు. నివేదికలో జంతువుల కొవ్వులు లేవని ఎక్కడా నిర్ధరణ కాలేదని చెప్పారు.

పేజి 2లో ▶

## ఐపిఎస్ అధికారిపై ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలు

క్షమాపణలు చెప్పాలని అధికారుల సంఘం డిమాండ్

బేషరతుగా క్షమాపణలు చెప్పిన కౌశిక్ రెడ్డి



2లో

## 4 లక్షల ఉద్యోగాల కల్పనకు కృషి

80శాతం స్థానికులకే ఉద్యోగాలు

జేఎన్‌టీయూలో విద్యార్థులతో లోకేశ్ ముఖాముఖి



2లో

## నదీ జలాల వివాదాలపై కేంద్ర జలశక్తిశాఖ సమావేశం

ఢిల్లీ: తెలుగు రాష్ట్రాల మధ్య నదీ జలాల వివాదాలపై ఏర్పాటైన కమిటీ.. కేంద్ర జలసంఘం కార్యాలయంలో సమావేశమైంది. నీటి వివాదాలపై ఈనెల 2న కేంద్ర జలశక్తిశాఖ కమిటీ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. జలసంఘం ఛైర్మన్? అధ్యక్షతన జరుగుతున్న సమావేశానికి సీడబ్ల్యూసీ అధికారులు, కేఆర్ఎంబీ, జీఆర్ఎంబీ, ఎన్‌డబ్ల్యూడీఏ ఛైర్మన్లు, కేంద్ర జలసంఘం చీఫ్ ఇంజినీర్, తెలుగు రాష్ట్రాల అధికారులు హాజరయ్యారు. నీటి పంపకాలు, సమస్యలు, వివాదాలపై అధికారుల కమిటీ తొలిసారి భేటీ అయ్యింది.



TGTEL/26/A0320
భారతీయ తెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
శనివారం జనవరి 31, 2026

# ప్రభుత్వం చేపే మంచిని చేరవేయండి దుష్ప్రచారాలను అంతే స్థాయిలో తిప్పికొట్టండి

**- పార్టీ శ్రేణులకు లోకేశ్ పిలుపు**

ప్రభుత్వం చేస్తున్న ప్రతి మంచి పనినీ ప్రజల్లోకి తీసుకెళ్లాలని, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉండాలని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు.టీడీపీ 11వ బ్యాచ్ క్యాడర్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న నేతలకు ముఖ్యమైన సూచనలు చేశారు. ఎన్ని ఇబ్బందులు, కష్టాలు ఎదురైనా ఓర్పుతో, ఐక్యంగా దుష్ప్రచారాలను ఎదుర్కోవాలని సూచించారు. అభివృద్ధిపైనే కాదు, దుష్ప్రచారాల రాజకీయాన్ని కూడా ఎదుర్కోవాలని చెప్పారు. 2014 -19 మధ్య టీడీపీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసినా.. వాటిని ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లడంలో వెనుకబడ్డామని, అదే ఓటమికి ప్రధాన కారణమని ఆయన విశ్లేషించారు. డోర్ టూ డోర్ క్యాంపెయిన్‌లతో క్షేత్రస్థాయిలో పనిచేయాలని సూచించారు. కూటమి నాయకుల మధ్య సఖ్యత చాలా ముఖ్యమని లోకేశ్ పేర్కొన్నారు. కూటమిని చీల్చేందుకు కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నా,
కూటమిని విడదీయడం ఎవరి తరం కాదని స్పష్టం చేశారు. గ్రామ స్థాయిలో కూటమి నేతలందరినీ కలుపుకొని కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. టీడీపీ నేతలు ఎవరూ అలగవద్దని... సమస్యలను కూర్చొని చర్చించుకుందామని సూచించారు. తప్పుడు ప్రచారాలను వాస్తవాలతో తిప్పికొట్టాలని మంత్రి లోకేశ్ ఆదేశించారు. మరోవైపు కాకినాడలో పర్యటించిన మంత్రి లోకేశ్.. జేఎన్టీయూ విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. 'హలో లోకేశ్' కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు.. లోకేశ్ ఆసక్తికర సమాధానాలు ఇచ్చారు. 'మీరెప్పుడైనా క్లాస్‌లకు బంక్ కొట్టారా?' అని విద్యార్థులు అడగ్గా.. లోకేశ్ నవ్వుతూ 'తాను ఎప్పుడూ బంక్ కొట్టలేదు' అని సమాధానమిచ్చారు. తన ఎంబీఏ చదువులో 90? అటెండెన్స్ ఉందని, తన భార్య బ్రాహ్మణికి 100? అటెండెన్స్ ఉందని ఆయన చెప్పారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా సంభాషించి, వారి సందేహాలను తీర్చారు మంత్రి లోకేశ్.

## కర్మయోగి పోర్టల్‌లో ఏపి రికార్డు

**-ఆనందం వ్యక్తం చేసిన సిఎం చంద్రబాబు**

కర్మయోగి పోర్టల్‌లో ఆంధ్రప్రదేశ్ సరికొత్త జాతీయ రికార్డు సృష్టించింది. దేశంలో కోటి కోర్సుల దరఖాస్తులను పూర్తిచేసిన తొలి రాష్ట్రంగా నిలిచింది. ఈ సందర్భంగా సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఈ విజయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పంచుకున్నారు. ఈ పోర్టల్‌లో కోటికి పైగా ఎన్‌రోల్‌మెంట్లు, 80 లక్షలకు పైగా కోర్సులు పూర్తయ్యాయని.. 4,290 కోర్సుల ద్వారా ఇది సాధ్యమైందని సీఎం పేర్కొన్నారు. ' కర్మయోగి పోర్టల్‌లో ఆంధ్రప్రదేశ్ సరికొత్త రికార్డు సృష్టించింది. ఇందులో కోటికి పైగా దరఖాస్తులు వచ్చాయి. 80 లక్షలకు పైగా కోర్సులకు శిక్షణ పూర్తైంది. మొత్తం 4,290 కోర్సుల ద్వారా ప్రభుత్వ ఉద్యోగులు నైపుణ్యాభివృద్ధి పొందారు. ఇది ప్రభుత్వ ఉద్యోగుల నిరంతర అభ్యాసం పట్ల బలమైన నిబద్ధతను ప్రతిబింబిస్తోంది. ఆంధ్రప్రదేశ్ స్టేట్ డెవలప్‌మెంట్ ఎ÷-లానింగ్ సొసైటీ(ంఖాఆఖా) ఆధ్వర్యంలో సమర్థవంతంగా ఈ కర్మయోగి కార్యక్రమం అమలవుతోంది. నైపుణ్యంతో కూడిన భవిష్యత్తు వైపు ఆంధ్రప్రదేశ్ అడుగులు వేస్తోంది' అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. తిఉక్షి కర్మయోగి పోర్టల్.. భారత ప్రభుత్వం చేపట్టిన మిషన్ కర్మయోగి కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఒక డిజిటల్ లెర్నింగ్ ఎ÷-లాట్‌ఫామ్. దీనిని ప్రధానంగా ప్రభుత్వ ఉద్యోగులు, సివిల్ సర్వీసెస్ అధికారుల కోసం, ఇతర అధికారుల కోసం రూపొందించారు. ఉద్యోగుల సామర్థ్యాన్ని పెంచడం, నైపుణ్యాలు అభివృద్ధి చేయడం, భవిష్యత్తు సవాళ్లకు సిద్ధం చేయడం ఈ పోర్టల్ ప్రధాన లక్ష్యం.

## 4 లక్షల ఉద్యోగాల కల్పనకు కృషి 80శాతం స్థానికులకే ఉద్యోగాలు

**- జేఎన్‌టీయూలో విద్యార్థులతో లోకేశ్ ముఖాముఖి**

4 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామని.. అందులో 80 శాతం స్థానికులకే ఇస్తామని రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేసి, మందులు అందుబాటులో తెచ్చామన్నారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల తలెత్తుతున్న ఇబ్బందులు తన దృష్టికి వచ్చాయని, త్వరలో పరిష్కారం చేస్తామని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. కాకినాడలో పర్యటించిన జేఎన్‌టీయూలో విద్యార్థులతో లోకేశ్ ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాదయాత్ర చేసిన తర్వాత చాలా విషయాలు నేర్చుకున్నానని తెలిపారు. ప్రతి నెలా విద్యార్థులతో మాట్లాడతానని.. ఇలాంటి కార్యక్రమాలు ప్రతి నెలా నిర్వహిస్తామని తెలిపారు. తాను చిన్నప్పుడు బట్టీ పట్టి చదవలేదని, పాఠం మొత్తం విని నేర్చుకునేవాడినని గుర్తుచేశారు. కుంభమేళా కార్యక్రమం చూసి క్రౌడ్ మేనేజ్‌మెంట్ నేర్చుకున్నానని తెలిపారు. 'డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను మొదటిసారి హైదరాబాద్‌లో చంద్రబాబు ఇంటికి భోజనానికి పిలిచినప్పుడు చూశాను. ఆ తర్వాత రాజమండ్రి సెంట్రల్ జైలు వద్ద చంద్రబాబును అరెస్టు చేసిన సమయంలో మా కుటుంబానికి అండగా నిలబడ్డారు. కష్టకాలంలో తోడుగా వచ్చిన వారిని ఎప్పుడూ మరచిపోకూడదు. మీరు కూడా ఈ విషయం గుర్తుంచుకోవాలి' అని విద్యార్థులకు మంత్రి నారా లోకేశ్ సూచించారు. కులం, మతం, ప్రాంతం పేరుతో కొంతమంది గొడవలు పెడుతున్నారని, ఏ కుటుంబంలో పుడతామో ఎవరి చేతుల్లోనూ ఉండదని చెప్పారు. కెమికల్ ఇంజనీరింగ్ మంచి కోర్సు అని, భవిష్యత్తులో అనకాపల్లిలో కెమికల్ ఫార్మా కంపెనీలు పెడతామని లోకేశ్ తెలిపారు. త్వరలో రాష్ట్రానికి 760 కంపెనీలు తీసుకొస్తున్నామని, అగ్రికల్చర్ ఎంత ముఖ్యమో.. పరిశ్రమలు కూడా అంతే ముఖ్యమని మంత్రి నారా లోకేశ్ అన్నారు. దావోస్ వెళ్లి వచ్చిన తర్వాత విశాఖపట్నంలో చాలా కంపెనీలకు శంకుస్థాపన చేశామని చెప్పారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు మంత్రి ఆసక్తికర సమాధానం ఇచ్చారు. 'మీరెప్పుడైనా క్లాస్‌లకు బంక్ కొట్టారా?' అని విద్యార్థులు అడగగా, లోకేశ్ నవ్వుతూ 'తాను ఎప్పుడు బంక్ కొట్టలేదు' అని సమాధానమిచ్చారు. తాను ఎంబీఏ చదువుతున్న సమయంలో 90శాతం అటెండెన్స్ ఉందని, తన భార్య బ్రాహ్మణికి 100 శాతం అటెండెన్స్ ఉందని ఆయన చెప్పారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా సంభాషించిన లోకేశ్.. వారి సందేహాలను నివృత్తి చేశారు.

# ఆటిజం చికిత్సలో స్టెమ్‌సెల్స్ థెరపీ వాడొద్దు!: సుప్రీంకోర్టు

మొదటి పేజీ తరువాయి

థెరపీల్లో ఉపయోగించే స్టెమ్ సెల్స్‌ను డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం 1940లో 'డ్రగ్స్'గా పేర్కొన్నంత మాత్రాన చికిత్సలో దీన్ని ఉపయోగించలేమని పేర్కొంది.
రోగులు, సంరక్షకులు చికిత్స ప్రయోజనాలు ఆశిస్తుంటారని.. ఇటువంటి నేపథ్యంలో దీన్ని ఉపయోగించడం అనైతికం, వైద్య నిబంధనల ఉల్లంఘనే అవుతుందని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. ఇప్పటికే ఈ తరహా చికిత్స తీసుకుంటున్న రోగులకు విషయానికొస్తే.. వాణిజ్య ప్రయత్నంగా వీటిని కొనసాగించలేమని స్పష్టం చేసింది. అయితే, వీరిని క్లినికల్ ట్రయల్స్ చేస్తున్న కేంద్రాలకు తరలించేంత వరకు ఎయిమ్స్ అధికారులతో సంప్రదించి ఉత్తమ పరిష్కార మార్గాలు చూపాలని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖను ఆదేశించింది.

# ఆర్థికమంత్రిగా నిర్మలమ్మ రికార్డు

మొదటి పేజీ తరువాయి


భారత ఆర్థిక వ్యవస్థలో సంస్కరణల పేరిట వలసపాలకులు ఈ బడ్జెట్‌ను తీసుకొచ్చారు. ఇక స్వాతంత్ర్యానంతరం, 1947 నవంబర్ 26న భారత దేశ ఆర్థిక మంత్రి ఆర్‌కే షణ్ముఖం చెట్టి తొలి బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెట్టారు. అత్యధిక సార్లు బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన రికార్డును మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ సొంతం చేసుకున్నారు. మొత్తం 10 బడ్జెట్‌లను ఆయన పార్లమెంటు ముందుకు తెచ్చారు. 1959-64 మధ్యకాలంలో ఆర్థిక మంత్రిగా ఆరు సార్లు, ఆ తరువాత 1967-1969 మధ్య మరో నాలుగు సార్లు ప్రవేశపెట్టారు. ఇక ప్రణబ్ ముఖర్జీ కూడా వివిధ సందర్భాల్లో మొత్తం 8 బడ్జెట్‌లను ప్రవేశపెట్టారు. 1982-84 మధ్యకాలంలో వరుసగా మూడు సార్లు, ఆ తరువాత 2009-12 మధ్య వరుసగా ఐదు సార్లు బడ్జెట్‌ను తీసుకొచ్చారు. ఇక మాజీ ప్రధాని మన్మోహన్
సింగ్ వరుసగా ఐదు సార్లు పీవీ నరసింహారావు ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు.
ఇప్పుడు తొమ్మిదోసారి నిర్మలమ్మ బడ్జెట్‌తో ముందుకు రానున్నరు. ఈ మూడేళ్లు ఆమె ఆర్థికమంత్రిగా
కొనసాగితే రికార్డు సృష్టించడం ఖాయం.

## భవిష్యత్ భారత్ ఎలా ఉంటుందో.. విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి: సీఎం చంద్రబాబు



కుప్పం పట్టణం: భవిష్యత్ భారతదేశం ఎలా ఉండబోతోందనే అంశంపై విద్యార్థులు కూడా అవగాహన పెంచుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. చిత్తూరు జిల్లా గుడుపల్లి మండలంలో అగస్త్య విద్యాచల్ అకాడమీ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన టీచర్ల ట్రైనింగ్ సెంటర్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. రూ.3 కోట్ల వ్యయంతో 11 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేశారు. ఏడాదికి 5 వేల మంది టీచర్లు, స్కూల్ లీడర్లను తీర్చిదిద్దేలా శిక్షణ ఇవ్వనున్నట్టు అగస్త్య విద్యాచల్ అకాడమీ ప్రతినిధులు తెలిపారు. అనంతరం అకాడమీ ప్రాగంణంలోనే లెర్నర్స్ అకామిడేషన్ ఫెసిలిటీ సెంటర్‌కు చంద్రబాబు శంకుస్థాపన చేశారు.
ఈ సందర్భంగా అగస్త్య అకాడమీ ఆడిటోరియంలో విద్యార్థులతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. "ప్రపంచ వ్యాప్తంగా మారుతున్న పరిణామాలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలి. అలా అందిపుచ్చుకోవడం వల్లే ఐటీ రంగంలో ప్రపంచ వ్యాప్తంగా తెలుగు వాళ్లు విస్తరించారు. అప్పట్లో ఐటీని ప్రమోట్ చేశాను.. ఇప్పుడు ఏఐ గురించి అందరూ ఆలోచన చేయాలని చెబుతున్నా. విద్యార్థులు ఆలోచనా విధానాన్ని మార్చుకోవాలి.. భవిష్యత్ మనదే. రాబోయే రోజుల్లో మరిన్ని కొత్త ఆవిష్కరణలు వస్తాయి. కొత్త ఆవిష్కరణలకు, స్టార్టప్ కంపెనీలకు అవకాశాలు దక్కేలా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ పెట్టాం. డ్రోన్, స్పేస్ సిటీ వంటి వాటితో ఏపీని అభివృద్ధి చేస్తున్నాం. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు.. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను గమనించాలి. విద్యుత్ రంగంలో మార్పులు వస్తున్నాయి.. అందుకే విద్యుత్ కొనుగోలు ఛార్జీలు తగ్గించగలిగాం. టెక్నాలజీ అందిపుచ్చుకుంటే విద్యుత్ ఛార్జీలను తగ్గించవచ్చు. కుప్పంను ప్రయోగశాలగా చూస్తా.. ఇక్కడికి అన్ని రకాల టెక్నాలజీలు తెస్తున్నాం. హంద్రీ-నీవా ద్వారా కుప్పం వరకు నీళ్లు తెచ్చాం.. నీటి భద్రత కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం. నీటి సంరక్షణ విషయంలో అగస్త్య అకాడమీ ప్రతినిధులు వినూత్నంగా ఆలోచన చేయాలి. నీటి సంరక్షణ, నీటి సద్వినియోగం విషయంలో కుప్పంలో పైలెట్ ప్రాజెక్టు చేపడదాం" అని చంద్రబాబు తెలిపారు.

## రామకృష్ణ తీర్థ ముక్కోటికి ఏర్పాట్లు పూర్తి.. మార్గదర్శకాలు జారీ చేసిన తితిదే



తిరుమల: తిరుమలలో ఫిబ్రవరి 1న జరగనున్న శ్రీరామకృష్ణ తీర్థ ముక్కోటికి విచ్చే భక్తుల సౌకర్యార్థం తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ తీర్థానికి ఆదివారం ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మాత్రమే యాత్రికులను
అనుమతించనున్నారు. ఉదయం 7 గంటలకు శ్రీవారి ఆలయ అర్చకులు మంగళవాయిద్యాలతో ఆలయ మాడ వీధుల గుండా పూలు, పండ్లు, స్వామివారి ప్రసాదాలు తదితర పూజా సామగ్రిని శ్రీరామకృష్ణ తీర్థానికి తీసుకెళతారు. అక్కడున్న శ్రీరామచంద్రమూర్తి, శ్రీకృష్ణుని విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలు సమర్పిస్తారు. భక్తులకు ప్రసాద వితరణ చేస్తారు.

### భక్తులకు మార్గదర్శకాలు..

12 ఏళ్ల వయస్సులోపు ఉన్న చిన్న పిల్లలు, అధికబరువు, ఆస్తమా, గుండె సంబంధిత సమస్యలు, ఇతర దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారికి అటవీ మార్గంలో ఈ తీర్థానికి నడిచి వెళ్లడానికి అనుమతి లేదు.
పాపవినాశనం వద్ద భక్తులను మెడికల్ స్క్రీనింగ్ చేసిన తర్వాతే తీర్థానికి అనుమతిస్తారు.
భక్తులకు అత్యవసర వైద్యం అందించేందుకు ఈ మార్గంలో రెండు అంబులెన్సులు, 4 మెడికల్ క్యాంపుల ఏర్పాటు.
భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఏపీఎస్‌ఆర్టీసీ 40 బస్సులను ఏర్పాటు చేస్తోంది.
ఈ తీర్థానికి వెళ్లే యాత్రికులకు తితిదే అన్నప్రసాద విభాగం ఆధ్వర్యంలో మంచినీరు, మజ్జిగ, పాలు, కాఫీ, పొంగళి, ఉప్మా, సాంబారన్నం, పెరుగన్నం పంపిణీ చేస్తారు.

# ప్రభుత్వం చేపే మంచిని చేరవేయండి

మొదటి పేజీ తరువాయి

తప్పుడు ప్రచారాలను వాస్తవాలతో తిప్పికొట్టాలని మంత్రి లోకేశ్ ఆదేశించారు. మరోవైపు కాకినాడలో పర్యటించిన మంత్రి లోకేశ్.. జేఎన్టీయూ విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. 'హలో లోకేశ్' కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు.. లోకేశ్ ఆసక్తికర సమాధానాలు ఇచ్చారు. 'మీరెప్పుడైనా క్లాస్‌లకు బంక్ కొట్టారా?' అని విద్యార్థులు అడగ్గా.. లోకేశ్ నవ్వుతూ 'తాను ఎప్పుడూ బంక్ కొట్టలేదు' అని సమాధానమిచ్చారు. తన ఎంబీఏ చదువులో 90? అటెండెన్స్ ఉందని, తన భార్య బ్రాహ్మణికి 100? అటెండెన్స్ ఉందని ఆయన చెప్పారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా సంభాషించి, వారి సందేహాలను తీర్చారు మంత్రి లోకేశ్.

# 4 లక్షల ఉద్యోగాల కల్పనకు కృషి

మొదటి పేజీ తరువాయి

4 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామని.. అందులో 80 శాతం స్థానికులకే ఇస్తామని రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేసి, మందులు అందుబాటులో తెచ్చామన్నారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల తలెత్తుతున్న ఇబ్బందులు తన దృష్టికి వచ్చాయని, త్వరలో పరిష్కారం చేస్తామని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. కాకినాడలో పర్యటించిన జేఎన్‌టీయూలో విద్యార్థులతో లోకేశ్ ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాదయాత్ర చేసిన తర్వాత చాలా విషయాలు నేర్చుకున్నానని తెలిపారు. ప్రతి నెలా విద్యార్థులతో మాట్లాడతానని.. ఇలాంటి కార్యక్రమాలు ప్రతి నెలా నిర్వహిస్తామని తెలిపారు. తాను చిన్నప్పుడు బట్టీ పట్టి చదవలేదని, పాఠం మొత్తం విని నేర్చుకునేవాడినని గుర్తుచేశారు. కుంభమేళా కార్యక్రమం చూసి క్రౌడ్ మేనేజ్‌మెంట్ నేర్చుకున్నానని తెలిపారు. 'డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను మొదటిసారి హైదరాబాద్‌లో చంద్రబాబు ఇంటికి భోజనానికి పిలిచినప్పుడు చూశాను. ఆ తర్వాత రాజమండ్రి సెంట్రల్ జైలు వద్ద చంద్రబాబును అరెస్టు చేసిన సమయంలో మా కుటుంబానికి అండగా నిలబడ్డారు. కష్టకాలంలో తోడుగా వచ్చిన వారిని ఎప్పుడూ మరచిపోకూడదు. మీరు కూడా ఈ విషయం గుర్తుంచుకోవాలి' అని విద్యార్థులకు మంత్రి నారా లోకేశ్ సూచించారు. కులం, మతం, ప్రాంతం పేరుతో కొంతమంది గొడవలు పెడుతున్నారని, ఏ కుటుంబంలో పుడతామో ఎవరి చేతుల్లోనూ ఉండదని చెప్పారు. కెమికల్ ఇంజనీరింగ్ మంచి కోర్సు అని, భవిష్యత్తులో అనకాపల్లిలో కెమికల్ ఫార్మా కంపెనీలు పెడతామని లోకేశ్ తెలిపారు. త్వరలో రాష్ట్రానికి 760 కంపెనీలు తీసుకొస్తున్నామని, అగ్రికల్చర్ ఎంత ముఖ్యమో.. పరిశ్రమలు కూడా అంతే ముఖ్యమని మంత్రి నారా లోకేశ్ అన్నారు. దావోస్ వెళ్లి వచ్చిన తర్వాత విశాఖపట్నంలో చాలా కంపెనీలకు శంకుస్థాపన చేశామని చెప్పారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు మంత్రి ఆసక్తికర సమాధానం ఇచ్చారు. 'మీరెప్పుడైనా క్లాస్‌లకు బంక్ కొట్టారా?' అని విద్యార్థులు అడగగా, లోకేశ్ నవ్వుతూ 'తాను ఎప్పుడు బంక్ కొట్టలేదు' అని సమాధానమిచ్చారు. తాను ఎంబీఏ చదువుతున్న సమయంలో 90శాతం అటెండెన్స్ ఉందని, తన భార్య బ్రాహ్మణికి 100 శాతం అటెండెన్స్ ఉందని ఆయన చెప్పారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా సంభాషించిన లోకేశ్.. వారి సందేహాలను నివృత్తి చేశారు.

# ఐపిఎస్ అధికారిపై ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ ఐపీఎస్ అధికారుల సంఘానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి బేషరతుగా క్షమాపణలు చెప్పారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'ఎవరినీ ఉద్దేశ్యపూర్వకంగా అన్న మాటలు కాదు.. మనోభావాలు దెబ్బతింటే క్షమాపణలు చెబుతున్నాను. సీఎం రేవంత్ రెడ్డి ప్రోత్బలంతో నాపై, నా కుటుంబం పై రాజకీయ కక్షకు తెగబడ్డారు. పోలీసులు, అధికారులు అంటే నాకు ఎంతో గౌరవం ఉంది. కానీ కొందరు.. మేము సమ్మక్క జాతరకు వెళ్తున్న క్రమంలో అడ్డుకొని, తీవ్ర ఒత్తిడికి గురి చేశారు. ఆ ఫ్రస్టేషన్, ఒత్తిడిలో తెలియకుండా నోరు జారాను. అంతే తప్ప ఉద్దేశ్య పూర్వకంగా అన్న మాటలు కావు. నా మాటలతో ఎవరివైనా మనోభావాలు దెబ్బతింటే వారికి నా క్షమాపణలు తెలియజేస్తున్నాను. ఈ విషయంలో కొందరు పనిగట్టుకొని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ వివాదాన్ని ఇంతటితో ముగించాలని అందరిని వేడుకుంటున్నాను.' అని అభ్యర్థిస్తూ కౌశిక్ రెడ్డి వీడియో విడుదల చేశారు. గురువారం నాడు వీణవంకలోని స్థానిక సమ్మక్క సారలమ్మ జాతరకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కుటుంబ సమేతంగా వెళ్లారు. ఆ సమయంలో పోలీసులకు, కౌశిక్ రెడ్డికి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. సహనం కోల్పోయిన కౌశిక్ రెడ్డి.. ఐపీఎస్ అధికారిని మతం పేరుతో దూషించారు. దీన్ని తీవ్రంగా పరిగణించిన రాష్ట్ర ఐపీఎస్ అధికారుల సంఘం.. కౌశిక్ రెడ్డి తీరును తీవ్రంగా ఖండించింది. ఆయన చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని.. వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసింది. ఈ నేపథ్యంలో స్పందించిన కౌశిక్ రెడ్డి.. పోలీసులకు క్షమాపణలు చెబుతూ ఎక్స్ వేదికగా వీడియో విడుదల చేశారు. తన వ్యాఖ్యల పట్ల వివరణ ఇచ్చారు. తన క్షమాపణల అనంతరం ఈ వివాదాన్ని ఇక్కడితో ముగించాలని కౌశిక్ రెడ్డి కోరారు. అయితే ఐపీఎస్ అధికారిపై బీఆర్ఎస్ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ ఐపీఎస్ అధికారుల అసోసియేషన్ పేర్కొంది. మతం పేరుతో ఆరోపణలు చేయడం దారుణమని చెప్పుకొచ్చింది. కరీంనగర్ సీపీ గౌస్ ఆలంపై కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. విధుల్లో నిబద్ధతతో పనిచేస్తున్న అధికారిపై వ్యక్తిగత దాడి చేశారని అసోసియేషన్ మండిపడింది. మత మార్పిడుల ఆరోపణలకు ఎలాంటి ఆధారాలూ లేవని తెలంగాణ ఐపీఎస్ అధికారుల అసోసియేషన్ స్పష్టం చేసింది. ఈ ఘటన సివిల్ సర్వీస్ అధికారుల మనోబలాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని తెలిపింది. ఎమ్మెల్యే ప్రవర్తనపై తక్షణ విచారణకు డిమాండ్ చేసింది. ఎమ్మెల్యే నుంచి బహిరంగ క్షమాపణ కోరింది. ప్రస్తుతం పనిచేస్తున్న అధికారి మతమార్పిడికి ప్రయత్నిస్తున్నారని తప్పుడు ఆరోపణలు చేస్తూ.. అతని మతం గురించి చేసిన ఆరోపణలతో తీవ్రంగా కలత చెందుతున్నామని పేర్కొంది. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ క్రమంలో కౌశిక్ రెడ్డి క్షమాపణలు తెలిపారు.

## జంతువుల కొవ్వులు లేవని ఎక్కడా నిర్ధరణ కాలేదు: తితిదే ఛైర్మన్ బీఆర్‌నాయుడు

మొదటి పేజీ తరువాయి



శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. కమీషన్ల కోసం కక్కుర్తిపడి భోలే బాబా డెయిరీకి టెండర్లు ఇచ్చారని, గత తితిదే ఛైర్మన్, ముఠా మేస్త్రి సహకారం లేకుండా ఇవన్నీ చేయగలరా అని ప్రశ్నించారు. "సుబ్బారెడ్డి పీఏ చిన్నప్ప ఖాతాలోకి రూ.కోట్లు వచ్చాయి. ఆ ఖాతా నుంచి ఎక్కడికి వెళ్లాయో సీబీఐ వెల్లడించాలి. ఈ అక్రమాల వెనుక ఉన్నవారి పేర్లు బయటపెట్టాలని సీబీఐని కోరుతున్నాం. కూటమి ప్రభుత్వం రాకుంటే ఆ కల్తీ నెయ్యి ఇంకా కొనసాగేది. దుర్మార్గుల నుంచి తితిదేని మనమంతా కాపాడుకోవాలి"అని బీఆర్ నాయుడు అన్నారు.

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
శనివారం జనవరి 31, 2026

# రేపు సాయిరాం కాలనీలో నగర సంకీర్తన




**జహీరాబాద్ భారతీయ వెలుగు ప్రతినిధి, జనవరి 30:** జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 1న ఉదయం 6గంటలకు సాయిరాం కాలనీలోని పోచమ్మ ఆలయ ప్రాంగణంలో 192వ నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆ సంస్థ బాధ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. హరేకృష్ణ మహామంత్ర జపం, ప్రభుపాదుల వారి ప్రార్థన, శ్రీకృష్ణ కీర్తనలతో శోభాయాత్ర, పిమ్మట సంగారెడ్డి జిల్లా కంది హరేకృష్ణ మందిరం ప్రతినిధి శ్రీ గోకులేష్ ప్రభుజీ ద్వారా శ్రీమద్భగవద్గీత ప్రవచనం, ఈ ప్రవచన కార్యక్రమం లో సాంఖ్యయోగం లోని శ్లోకాలపై విశ్లేషణ, శ్రీ లక్ష్మి నరసింహ ఆరతి అనంతరం ప్రసాద వితరణ ఉంటుందని పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై నగర సంకీర్తన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

# ఎన్నికల సందర్బంగా పౌర సంభందాల శాఖ నిరంతర అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా ఎన్నికల అధికారి ప్రతీక్ జైన్**






**భారతీయ వెలుగు: తెలంగాణ బ్యూరో/ వికారాబాద్, జనవరి: 30,** మున్సిపల్ సాదారణ ఎన్నికల సందర్భంగా ఎన్నికల వార్తలపై ప్రత్యేక నిఘా ఉంచాలని జిల్లా ఎన్నికల అధికారి ప్రతీక్ జైన్ అన్నారు. శుక్రవారము కలెక్టరేట్‌లోని డీపీఆర్ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసిఎంసీ) సెంటర్ ను జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ రాజేశ్వరి, అదనపు కలెక్టర్ సుదీర్ లతో కలిసి మీడియా సెంటర్ ను ప్రాంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మాధ్యమాల్లో వచ్చే రాజకీయ వార్తలపై పటిష్టమైన నిఘా ఉంచాలని ఆదేశించారు. దినపత్రికలు, స్థానిక ఛానళ్లలో వచ్చే వార్తలను నిశితంగా గమనించాలని, ఎన్నికల నియమావళికి విరుద్ధంగా ఉండే అంశాలను వెంటనే గుర్తించాలని సూచించారు. అనుమానిత పెయిడ్ న్యూస్ పై ప్రత్యేక దృష్టి సారించి, వాటి వివరాలను ఎప్పటికప్పుడు రిజిస్టర్లలో నమోదు చేయాలన్నారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలు, ప్రకటనలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. మీడియా సెంటర్‌కు సంబంధించి అన్ని రకాల రిజిస్టర్ లను పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వాసుచంద్ర, డిపిఆర్ఓ చెన్నమ్మ, ఇడిఎస్సి కార్పోరేషన్ బాబు మోసెస్ అసిస్టెంట్ పిఆర్ఓ ప్రభాకర్, తహసిల్దార్ ఆనంద రావు , కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్యం సాధించడంలో మహాత్మాగాంధీ కీలక పాత్ర: ఎమ్మెల్యే నల్లమిల్లి



**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(అనపర్తి):** సత్యం, అహింస అస్త్రాలుగా చేసుకుని దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో కీలక పాత్ర పోషించిన గొప్ప మహనీయుడు జాతిపిత మహాత్మాగాంధీ అని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు.శుక్రవారం మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి,యువనేత నల్లమిల్లి మనోజ్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ జుత్తుగ సూర్యకుమారి, మాజీ జెడ్పీటీసీ కర్రి శేషారత్నం, కూటమి నేతలు మామిడిశెట్టి శ్రీను, పోతంశెట్టి సుభాషిని,వెంకన్న బాబు, బాబూరావు, సబ్బెళ్ళ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలపై ఆధారపడకుండా స్వయం ఉపాధితో ఎదగాలి... ఊట్ల చంద్రారెడ్డి

**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి** ప్రభుత్వంపై ఆధారపడకుండా ప్రతి ఒక్కరు స్వయం ఉపాధితో ఎదగాలని కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి, సీనియర్ నేత భాస్కర్ రెడ్డి లు తెలిపారు. పాపరాయుడు నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన అమృతం కిచెన్స్ ను వారు ముఖ్య అతిధులుగా హాజరై



ప్రారంభించి నిర్వాహకులు సతీష్ కుమార్ రెడ్డి, కిరణ్మయి లకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి, చంద్రయ్య, శ్రీకాంత్ రెడ్డి, కనక రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ కు నోటీసుల సిగ్గు సిగ్గు











**భారతీయ వెలుగు శేరిలింగంపల్లి ప్రతినిధి** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, రాష్ట్రాన్ని సిద్ధించిన కేసీఆర్‌కు సిట్ నోటీసులందజేతకు వ్యతిరేకంగా శుక్రవారం శేరిలింగంపల్లి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకుల నిరసన తెలిపారు. ఆల్విన్ చౌరస్తా జంక్షన్ వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. రేవంత్ రెడ్డి డౌన్ టౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీ కొమిరిశెట్టి సాయిబాబా , చందానగర్ మాజీ కార్పొరేటర్ నవతా రెడ్డి ,వాళ్ళహరీష్ రావు, బాబు మోహన్ మల్లేష్, సంగారెడ్డి,బి ఎస్ ఎన్ కిరణ్ యాదవ్, కలిదిండి రోజా, శ్రీనివాస్ గౌడ్, దారుగుపల్లి నరేష్, రమేష్ గౌడ్, శ్రీనివాస్, పార్నాంది శ్రీకాంత్, అలాఉద్దీన్ పటేల్, రామకృష్ణ గౌడ్, గోపరాజు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు కృషి చేసి రాష్ట్రాన్ని సిద్ధించిన ప్రాణాలను లెక్కచేయని కేసీఆర్‌పై అక్రమ కేసులు పెట్టడం విడ్డూరమనరు. బి ఆర్ ఎస్ నేతలు నిరసనకారులు తో ఆగ్రహం వ్యక్తం చేశారు.ఫోన్ ట్యాపింగ్ కేసుతో కేసీఆర్‌కు ఏమి సంబంధం ఉందని నోటీసులు ఇస్తున్నారు? వద్దు రా నాయన కాంగ్రెస్ పాలనా, రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ బిఆర్ఎస్ నాయకులు నినాదాలు చేశారు. మియాపూర్ పోలీసులు సీఐ శివప్రసాద్ టిఆర్ఎస్ నాయకులను కార్యకర్తలను అరెస్టు చేసి స్టేషన్ కి తరలించారు. సొంత పోషికతపై విడుదల చేశారు.

# హుస్నాబాద్‌లో మున్సిపల్ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేసిన బీజేపీ



**భారతీయ వెలుగు, హుస్నాబాద్, జనవరి 30:** రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల సందడి ముమ్మరమవుతున్న నేపథ్యంలో, భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అన్ని మున్సిపాలిటీలకు ఇన్‌ఛార్జ్‌లను నియమించింది. ఈ క్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని హుస్నాబాద్ మున్సిపాలిటీకి బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యురాలు, బీజేపీ మహిళా మోర్చా మాజీ రాష్ట్ర అధ్యక్షురాలు గీతా మూర్తిని ఇన్‌ఛార్జ్‌గా నియమించారు.

తన నియామకం అనంతరం, గీతా మూర్తి నెరెడ్‌మెట్ నుండి వచ్చిన బీజేపీ మిత్రులు మరియు పార్టీ కార్యకర్తలతో కలిసి హుస్నాబాద్‌ను సందర్శించారు. ఆమె వెంట సుధాకర్, రాజిరెడ్డి, మల్లికార్జున, మీనాక్షి గిరిధారి, నాగరాజు, శ్రీనివాస్ ఉన్నారు. హుస్నాబాద్ చేరుకున్న తర్వాత, ఆమె రాబోయే మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి స్థానిక పార్టీ నాయకులతో విస్తృతంగా చర్చలు జరిపారు.ముఖ్య అతిథిగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, హుస్నాబాద్ మున్సిపాలిటీలోని 20 వార్డు కౌన్సిలర్ స్థానాలకు పెద్ద సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయని గీతా మూర్తి తెలిపారు. పార్టీ దరఖాస్తులను పద్ధతి ప్రకారం పరిశీలిస్తోందని, స్థానిక నాయకులతో సంప్రదించిన తర్వాత అభ్యర్థులను ఖరారు చేసి, వారికి బి-ఫారాలు అందజేస్తామని ఆమె చెప్పారు. అదే రోజు మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావుకు సిట్ నోటీసులు జారీ చేయడంపై ప్రస్తావిస్తూ, ముఖ్యమంత్రిగా పనిచేసినప్పటికీ ఆయనపై తీవ్రమైన ఆరోపణలు ఎదురవుతున్నందున ప్రజలు ఇకపై కేసీఆర్‌ను, ఆయన పార్టీని విశ్వసించడం లేదని ఆమె అన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిపై కూడా ఆమె విమర్శలు గుప్పించారు. తెలంగాణకు నిధులు తెస్తున్నానని చెబుతున్న ఆయన, దావోస్‌కు వెళ్లి రాష్ట్రంలో కనిపించడం లేదని విమర్శించారు. ఇదే పరిస్థితి కొనసాగితే, ప్రజలు త్వరలోనే కాంగ్రెస్ పార్టీని కూడా మర్చిపోతారని ఆమె హెచ్చరించారు.

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హుస్నాబాద్‌కు సీఎస్ఆర్ నిధులతో అనేక అభివృద్ధి పనులను మంజూరు చేయించారని, ఆయన ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటారని గీతా మూర్తి హైలైట్ చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి మద్దతు ఇచ్చి, పార్టీ విజయాన్ని ఖాయం చేయాలని ఆమె హుస్నాబాద్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.ఈ విలేకరుల సమావేశంలో బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు శంకర్ బాబు, సీనియర్ నాయకులు రామ్ గోపాల్, ఎన్నికల ఇన్‌ఛార్జ్ కోరపాటి విజయ్ కుమార్ మరియు ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ ఎన్నికల నామినేషన్ల చివరి రోజున చేవెళ్లలో బిజెపి నామినేషన్ ర్యాలీ ఘనంగా నిర్వహణ...





**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి** మున్సిపాలిటీ ఎన్నికల నామినేషన్ల పర్వం చివరి ఘట్టానికి చేరుకున్న సందర్భంగా చేవెళ్ల మున్సిపాలిటీలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నామినేషన్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు.

చేవెళ్ల మున్సిపాలిటీ ఎన్నికల బిజెపి ఇంచార్జ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు సూచన మేరకు నామినేషన్లకు చివరి రోజు కావడంతో, మున్సిపాలిటీలోని అన్ని వార్డుల బిజెపి అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి చేవెళ్లలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భారీ ఎత్తున కాషాయ జెండాలతో, నినాదాలతో ర్యాలీగా బయలుదేరి చేవెళ్ల మున్సిపల్ కార్యాలయం వరకు నామినేషన్ ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ చేవెళ్ల మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపించాలంటే నిజాయితీగల, సేవాభావం ఉన్న బిజెపి అభ్యర్థులను ప్రజలు గెలిపించాలి అన్నారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో ముందుకు సాగుతున్నప్పటికీ, స్థానిక సంస్థలలో కూడ అదే అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందాలంటే బిజెపి అధికారంలోకి రావడం అవసరం ఉందన్నారు. మున్సిపాలిటీలో మౌలిక సదుపాయాలు, తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, పారిశుధ్యం వంటి సమస్యలపై బిజెపి స్పష్టమైన ప్రణాళికతో ప్రజల ముందుకు వస్తోందని తెలిపారు.

అలాగే ఈ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు అందరూ ఐక్యంగా పనిచేసి ఘన విజయం సాధించాలన్నారు.

కార్యకర్తలు ప్రతి ఇంటికీ వెళ్లి పార్టీ విధానాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కే.ఎస్ రత్నం, ఎన్నికల సహాఇంచార్జ్ చంద్రశేఖర్ , బిజెపి సీనియర్ నాయకులు వెంకటరమణారెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షుడు అనంతరెడ్డి, యువ నాయకులు వైభవ్ రెడ్డి,బిజెపి నాయకులు కార్యకర్తలు, వార్డు అధ్యక్షులు, మోర్చా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిది 8 ... టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్..




**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి** నిరుపేదలకు ముఖ్య మంత్రి సహాయనిధి వరంగ మారిందని టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్ పేర్కొన్నారు. కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా దరఖాస్తు చేసుకున్న పలువురు లబ్ధిదారులకు మంజూరైన 160,000 రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బండి రమేష్ శుక్రవారం అందజేశారు.

కూకట్పల్లి నియోజక వర్గం కూకట్పల్లి డివిజన్ లో నివాసం ఉంటున్న గంగాధర్ నా/శీ భరత్ వయస్సు 54 సంవత్సరాలు పక్షవాతం సమస్యతో రాందేవ్ రావు ఆసుపత్రిలో హాస్పిటల్ లో చేరడం జరిగింది. భరత్ కూకట్పల్లి లోని గొట్టిముక్కల వెంకటేశ్వరరావు కార్యాలయం లో సంప్రదించగా వారికి కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ గారి ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిది కి అప్లై చేయడం జరిగింది.. వారికి 160,000 రూపాయల సీఎంఆర్ఎఫ్ మంజూరు అయ్యింది..

ఆ సీఎంఆర్ఎఫ్ లెటర్ ను కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ గారి చేతుల మీదుగా శుక్రవారం రోజున శ్రీ హేమదుర్గ భవన్ కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో గంగాధర్ గారి కుమారుడు భారత్ కి అందజేయడం జరిగింది...

ఈ కార్యక్రమంలో ఎక్స్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, వెంకటేష్, పాల్గొన రావు, సలీం, అబ్దుల్లా, సాయి తులసి, బాలరాజు ,రవి, మోహన్ తదితరులు పాల్గొన్నారు...

ఈ సందర్భంగా భరత్ దంపతులు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి గారికి, కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ బండి రమేష్ గారికి కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు లకు కృతజ్ఞతలు తెలియజేశారు...

# సి.ఎస్.ఆర్ ఫండ్స్‌తో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆధునీకరణ... ప్రారంభించిన ఎంపీ ఈటల రాజేందర్





**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే లక్ష్యంగా కార్పొరేట్ సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ పేర్కొన్నారు. సి.ఎస్.ఆర్ ఫండ్స్ ద్వారా సేల్స్‌ఫోర్స్ సంస్థ వారి సౌజన్యంతో ప్రభాకర్ రెడ్డి నగర్‌లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనాన్ని పూర్తిగా మరమ్మత్తులు చేసి ఆధునీకరించిన అనంతరం పాఠశాల భవన ప్రారంభోత్సవ కార్యక్రమం మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ చేతుల మీదుగా బూరుగుపల్లి రామ్మోహన్ ఆధ్వర్యంలో అధికారికంగా ప్రారంభించారు. ప్రారంభోత్సవం అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఈటల రాజేందర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే లక్ష్యంగా కార్పొరేట్ సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు అందినప్పుడే నాణ్యమైన విద్య సాధ్యమవుతుందని ఈ తరహా సి ఎస్ ఆర్ కార్యక్రమాలు భవిష్యత్ తరాలకు బలమైన పునాదిగా నిలుస్తాయని పేర్కొన్నారు.
అదేవిధంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ, సేల్స్‌ఫోర్స్ సంస్థ సి ఎస్ ఆర్ ఫండ్స్ ద్వారా ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి చేయూతనివ్వడం ప్రశంసనీయమని అన్నారు. పేద,మధ్యతరగతి కుటుంబాల పిల్లలు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలకు ఆధునిక సౌకర్యాలు కల్పించడమే నిజమైన సామాజిక సేవ అని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్‌లో మిన్నంటిన దేశభక్తి







– మహాత్మా గాంధీ కి ఘన నివాళి....

**భారతీయ వెలుగు శేరిలింగంపల్లి జనవరి 30:**
భారతదేశ స్వాతంత్ర్య సంగ్రామంలో కీలక పాత్ర పోషించి స్వాతంత్రాన్ని సిద్ధించిన మహనీయుడు మహాత్మా గాంధీ అని మియాపూర్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్. ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రశాంత్ లు మాట్లాడారు. మాత్మ గాంధీ వర్ధంతి పురస్కరించుకుని దేశం కోసం పోరాడిన యోధుడని స్మరిస్తూ మియాపూర్ ప్రాంతంలో ఘనంగా నివాళులర్పించారు. మహాత్మా గాంధీ సంస్మరణ దినం' సందర్భంగా ప్రభుత్వం పిలుపు మేరకు మియాపూర్‌లో ఉదయం సరిగ్గా 11:00 గంటలకు మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు , లా అండ్ ఆర్డర్ సిబ్బంది, సమన్వయంతో, ఆల్విన్ చౌరస్తా మియాపూర్ వద్ద వాహనాల రెండు నిమిషాలు మౌనం పాటిస్తూ రాకపోకలను నిలిపివేశారు. పోలీసు అధికారులతో పాటు, ఆ సమయంలో ప్రయాణిస్తున్న ప్రయాణికులు, పాదచారులు స్థానిక కార్యాలయాల సిబ్బంది అందరూ తమతమ స్థానాల్లోనే నిలబడి. ఎటువంటి సందడి లేకుండా, అత్యంత నిశ్శబ్దం పాటించి నివాళులర్పించారు . ఈ కార్యక్రమంలో ఎస్సైలు నరసింహారెడ్డి, వెంకటేష్, కృష్ణ గౌడ్, మల్లేష్, లింగం, శిరీష రెడ్డి, మౌనిక, సవిత తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

# సాధికారత సాధించిన మహిళలే తెలంగాణ ప్రగతికి పునాది

– జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వల్లాల నవీన్ యాదవ్




**భారతీయ వెలుగు,హైదరాబాద్, జనవరి 30:**
పారిశ్రామిక మరియు వ్యాపార రంగాల్లో పోటీపడి సాధికారత సాధించిన మహిళలే తెలంగాణ ప్రగతికి పునాది అని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వల్లాల నవీన్ యాదవ్ అన్నారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లో ప్రముఖ సౌందర్య నిపుణురాలు రమణి పెనుబాల ఏర్పాటు చేసిన మీయోరీ సెలూన్ ఌ అకాడమీ ను శుక్రవారం ఆయన ఘనంగా ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహిళలకు ఉజ్వలమైన మరియు సమానమైన భవిష్యత్తు అందించేందుకు, వారిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లే పలు ప్రభావవంతమైన విధానాలను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం దృఢంగా కృషి చేస్తోందని పేర్కొన్నారు.
అకాడమీ నిర్వాహకురాలు రమణి పెనుబాలను అభినందించిన ఎమ్మెల్యే, ఈ సంస్థ ద్వారా యువతికి నాణ్యమైన శిక్షణ అందించి వారికి ఉత్తమ ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆకాంక్షించారు.
రమణి పెనుబాల మాట్లాడుతూ, చర్మ సంరక్షణ, మేకప్ అప్లికేషన్, హెయిర్ స్టైలింగ్, నెయిల్ కేర్, వాక్సింగ్, హెయిర్ అండ్ ఫేస్ ట్రీట్మెంట్స్ వంటి కోర్సుల్లో అనుభవజ్ఞులైన బోధకుల పర్యవేక్షణలో ఆచరణాత్మక శిక్షణ అందిస్తామని చెప్పారు. ఈ శిక్షణ ద్వారా యువతీయువకులు విజయవంతమైన కెరీర్‌ను ప్రారంభించేందుకు మార్గదర్శనం చేస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపార వృద్ధి విశ్లేషకులు వేణు కళ్యాణ్, ప్రముఖ సంఘసేవకులు భాను కిరణ్ పసుల, కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంధ్య రెడ్డి, టీడీపీ ప్రధాన కార్యదర్శి ఏ. విశ్వం తదితరులు పాల్గొన్నారు.

# అమ్మోరు మైసమ్మ తల్లి కృపతో - అక్నాపూర్ గ్రామస్థులు ఐక్యతను కాపాడుతుంది

– ప్రజలకు గ్రామ కమిటీ ఆహ్వాన పిలుపు



**భారతీయ వెలుగు: తెలంగాణ, బ్యూరో, వికారాబాద్, జనవరి:30,**
అమ్మోరు శ్రీ మైసమ్మ తల్లి కృపతో అక్నాపూర్ గ్రామస్థులు కుల మతాలకు అతిహితంగా ఐక్యతను కాపాడుతుందని దేవాలయం కమిటీ సభ్యులు ప్రకటించారు. అక్నాపూర్ గ్రామ ప్రజలందరు ఏకమై శ్రీ శ్రీ శ్రీ మైసమ్మ జాతరను ఘనంగా నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నారు. గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, శివారులోని పంటపొలాలు అధిక దిగుబడిని రైతులు పొందాలని అమ్మవారి కృప ఎల్లప్పుడూ అందరి పై ఉండాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ పవిత్ర జాతర సందర్భంగా గ్రామంలో ఐక్యత, శాంతి, సమృద్ధి నెలకొనాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఈ శుభ సందర్భంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, అక్నాపూర్ గ్రామం 5వ వార్డు మెంబర్ డి.కిస్తయ్య, యాదమ్మ, నవాబ్‌పేట్ ఏఎంసీ డైరెక్టర్ డి. బాలరాం, మాజీ ఏఎంసీ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ తలారి అజయ్ కుమార్, మాజీ వార్డు సభ్యులు చెంద్రయ్య గౌడ్, సర్వర్ ఖాన్ లు ఎమ్మెల్యే కు స్వాగతం పలుకుతూ అక్నాపూర్ గ్రామ ప్రజలందరికీ మైసమ్మ జాతర శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

# పాపి రెడ్డి నగర్ చిన్న మేడారంలో ముక్కులు తీసుకున్న బి.ఆర్.ఎస్ పార్టీ నేతలు...





**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
వెంకటేశ్వర నగర్ డివిజన్లో గల రంగారెడ్డి నగర్ కమాన్ దగ్గర కొలువైన చిన్న మేడారం జాతరను బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు సందర్శించారు. ఈ సందర్భంగా గొట్టిముక్కుల పెద్ద భాస్కర్ రావు సమ్మక్క సారక్కలను పగిడిద్దరాజులను దర్శించుకొని ముక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు శేర్లింగంపల్లి నియోజకవర్గం ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని సమ్మక్క సారక్కలను మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాచర్ల భద్రయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గొట్టిముక్కల పెద్ద భాస్కర్ ఆలయ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# శేర్లింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం తన వంతు కృషి...పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు పాటుపడుతున్నామని పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ అన్నారు. శుక్రవారం ఆల్విన్ కాలనీ, హైదర్ నగర్ డివిజన్ల పరిధిలోని సుమారు కోటి 20 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులను డివిజన్ కార్పొరేటర్లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ నియోజకవర్గం పరిధిలోని అన్ని డివిజన్లో భూగర్భ డ్రైనేజీ సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజల నుండి వచ్చిన వినతులు, కార్పొరేటర్ల సూచనల ఆధారంగా అత్యవసర ప్రాంతాలకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు చేపడుతున్నామని తెలిపారు. నిత్యం మురుగు నీరు పొంగి ప్రజలు ఇబ్బందులు పడుతున్న ప్రాంతాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి సమస్యల రహిత కాలనీలుగా తీర్చిదిద్దడమే తమ ధ్యేయమన్నారు.
కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తూ, డ్రైనేజీతో పాటు స్వచ్ఛమైన తాగునీటి పైప్‌లైన్‌ల నిర్మాణం ద్వారా ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తామని గాంధీ పేర్కొన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడబోమని, పనులు వేగంగా పూర్తి చేసి ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో జలమండలి, జిహెచ్ఎంసి అధికారులు, స్థానిక కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# శ్రీవారి లడ్డూలో కల్తీ నెయ్యి కలిసింది నిజం గత చైర్మన్ హస్తం లేకుండా కల్తీ జరిగేదా

- ఆయన పిఎ ఖ్యాతాల్లోకి కోట్లు ఎలా వచ్చాయి
- టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు విమర్శలు
- గజనీ, గోరీ మహ్మద్‌లాగా వ్యవహరించిన జగన్: భాను

గత ప్రభుత్వ హయాంలో శ్రీవారి లడ్డూల తయారీలో ప్రాణాలు తీసే రసాయనాలు వాడారని, కల్తీ నెయ్యితో 20 కోట్ల లడ్డూలు తయారు చేశారని తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. నెయ్యిలో నూటికి నూరు శాతం కల్తీ జరిగిందన్నారు. నివేదికలో జంతువుల కొవ్వులు లేవని ఎక్కడా నిర్ధరణ కాలేదని చెప్పారు. శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. కమిషన్ల కోసం కక్కుర్తిపడి భోలే బాబా డెయిరీకి టెండర్లు ఇచ్చారని, గత తితిదే ఛైర్మన్, ముఠా మేస్త్రి సహకారం లేకుండా ఇవన్నీ చేయగలరా? అని ప్రశ్నించారు. సుబ్బారెడ్డి పీఏ చిన్నప్ప ఖాతాలోకి రూ.కోట్లు వచ్చాయి. ఆ ఖాతా నుంచి ఎక్కడికి వెళ్లాయో సీబీఐ వెల్లడించాల్సి ఉందన్నారు. ఈ అక్రమాల వెనుక ఉన్నవారి పేర్లు బయటపెట్టాలని సీబీఐని కోరుతున్నట్లు వెల్లడించారు. కూటమి ప్రభుత్వం రాకుంటే ఆ కల్తీ నెయ్యి ఇంకా కొనసాగేది. దుర్మార్గుల నుంచి తితిదేని మనమంతా కాపాడుకోవాలని బీఆర్ నాయుడు అన్నారు. ఇదిలావుంటే వైకాపా తీరుపై తితిదే బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి మండిపడ్డారు. గజినీ మహమ్మద్, గోరీ మహమ్మద్ వ్యవహరించినట్లుగా వైకాపా పాలన సాగిందని వ్యాఖ్యానించారు. తిరుపతిలో ఆయన మీడియాతో మాట్లాడారు. నెయ్యి లేకుండా రసాయనాలు వాడి తిరుమల లడ్డూను కల్తీ చేశారని మండిపడ్డారు. సిట్ ఇచ్చిన నివేదికలో వైకాపా నేతలకు ఎక్కడైనా క్లీన్‌చిట్ కనిపించిందా? ఏ ముఖం పెట్టుకొని సంబరాలు చేసుకుంటున్నారు? యాగాలు చేసినా, గంగానదిలో మునిగినా స్వామి క్షమించరు. ప్రజల ఆగ్రహంతో 11 స్థానాలకే పడిపోయినా వైకాపా నేతలకు బుద్ధి రాలేదు. శ్రీవారి ఆగ్రహం వైకాపాపై.. అనుగ్రహం ఎన్డీయేపై ఉంటుందని భానుప్రకాశ్ అన్నారు.

# ఫిబ్రవరి 1న శ్రీరామకృష్ణ తీర్థ ముక్కోటి

తిరుమలలో ఫిబ్రవరి 1న జరగనున్న శ్రీరామకృష్ణ తీర్థ ముక్కోటికి విచ్చే భక్తుల సౌకర్యార్థం తిరుమల తిరుపతి దేవస్థానం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ తీర్థానికి ఆదివారం ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మాత్రమే యాత్రికులను అనుమతించనున్నారు. ఉదయం 7 గంటలకు శ్రీవారి ఆలయ అర్చకులు మంగళవాయిద్యాలతో ఆలయ మాడ వీధుల గుండా పూలు, పండ్లు, స్వామివారి ప్రసాదాలు తదితర పూజా సామగ్రిని శ్రీరామకృష్ణ తీర్థానికి తీసుకెళతారు. అక్కడున్న శ్రీరామచంద్రమూర్తి, శ్రీకృష్ణుని విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలు సమర్పిస్తారు. భక్తులకు ప్రసాద వితరణ చేస్తారు. 12 ఏళ్ల వయస్సులోపు ఉన్న చిన్న పిల్లలు, అధికబరువు, ఆస్తమా, గుండె సంబంధిత సమస్యలు, ఇతర దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారికి అటవీ మార్గంలో ఈ తీర్థానికి నడిచి వెళ్లడానికి అనుమతి లేదు. పాపవినాశనం వద్ద భక్తులను మెడికల్ స్క్రీనింగ్ చేసిన తర్వాతే తీర్థానికి అనుమతిస్తారు. భక్తులకు అత్యవసర వైద్యం అందించేందుకు ఈ మార్గంలో రెండు అంబులెన్సులు, 4 మెడికల్ క్యాంపుల ఏర్పాటు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఏపీఎస్ఆర్టీసీ 40 బస్సులను ఏర్పాటు చేస్తోంది. ఈ తీర్థానికి వెళ్లే యాత్రికులకు తితిదే అన్నప్రసాద విభాగం ఆధ్వర్యంలో మంచినీరు, మజ్జిగ,
పాలు, కాఫీ, పొంగలి, ఉప్మా, సాంబారన్నం, పెరుగన్నం పంపిణీ చేస్తారు.

# అమరావతిలో బిట్స్ పిలాని క్యాంపస్ తొలిదశలో వేయికోట్లతో నిర్మాణం

రాజధాని అమరావతిలో బిట్స్ పిలానీ నిర్మాణానికి సంబంధించి ఆ సంస్థ ప్రతినిధులు సీఆర్డీఏతో ఒప్పందం చేసుకున్నారు. దేశంలోనే ప్రముఖ విద్యాసంస్థల్లో ఒకటైన బిట్స్.. అమరావతిలో క్యాంపస్ ఏర్పాటు చేయనుంది. దీని కోసం తుళ్లూరు మండలంలోని మందడం, వెంకటపాలెం గ్రామాల పరిధిలో 70 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. ఈ మేరకు బిట్స్ సంస్థ ప్రతినిధులు సీఆర్‌డీఏతో భూ విక్రయ ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీఆర్‌డీఏ ఎస్టేట్స్ విభాగం జాయింట్ డైరెక్టర్ వి.డేవిడ్ రాజు, బిట్స్ పిలానీ తరపున అధీకృత ప్రతినిధిగా డిప్యూటీ రిజిస్ట్రార్ వి.వి.ఎస్.ఎన్. మూర్తి పాల్గొన్నారు. మందడం సబ్ రిజిస్ట్రార్ సి.హెచ్. రాంబాబు సమక్షంలో ఈ ఒప్పందం జరిగింది. బిట్స్ నిర్మాణ పనులు మొదలైతే... అమరావతి ప్రాంతం ఉన్నత విద్యకు కేంద్రంగా మారే క్రమంలో ముందడుగు పడినట్లవుతుంది. బిట్స్ అమరావతి క్యాంపస్‌ను మూడు దశలుగా అభివృద్ధి చేయనున్నట్లు ఆ సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. మొదటి దశలోనే సుమారు రూ.వెయ్యి కోట్ల పెట్టుబడితో పనులు ప్రారంభించనున్నారు. 2027 నుంచి అమరావతి క్యాంపస్‌లో విద్యార్థులకు ప్రవేశాలు లభించేలా నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేస్తామన్నారు. నవ్యాంధ్ర రాజధాని అమరావతి విద్యా హబ్‌గా రూపాంతరం చెందే దిశలో ఓ భారీ ముందడుగు పడింది. రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణంలో భాగంగా విద్యా రంగానికి పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం.. బిట్స్ పిలానీ సంస్థకు అవసరమైన భూమిని కేటాయించింది. తుళ్లూరు మండలంలోని మందడం, వెంకటపాలెం పరిధిలో మొత్తం 70.011 ఎకరాల స్థలాన్ని కేటాయించింది. ఏపీ సీఆర్డీఏ కార్యాలయంలో బిట్స్ ప్రతినిధులు, ప్రభుత్వ
అధికారుల మధ్య శుక్రవారం భూ విక్రయ ఒప్పందం పూర్తయింది. మొదటి దశలోనే సుమారు రూ.1,000 కోట్ల భారీ పెట్టుబడితో నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి.

# మాజీమంత్రి విడుదల రజనికి కల్తీ లడ్డూ సెగ

పల్నాడు జిల్లాలోని యడ్లపాడు మండలం బోయపాలెం వేంకటేశ్వరస్వామి దేవాలయాన్ని మాజీ మంత్రి, వైసీపీ నేత విడదల రజనీ శుక్రవారం సందర్శించారు. వేంకటేశ్వరస్వామి దర్శనం అనంతరం ఆమెకు భక్తులు, గ్రామస్తుల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న 'లడ్డూ కల్తీ' వ్యవహారమే ఈ నిరసనలకు ప్రధాన కారణమైంది. విడదల రజనీ తన అనుచరులతో కలిసి బోయపాలెం వెంకన్నను దర్శించుకుని, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.
విడదల రజనీ ఆలయం నుంచి బయటకు రాగానే అప్పటికే అక్కడ వేచి ఉన్న గ్రామస్తులు, భక్తులు ఒక్కసారిగా నిరసనకు దిగారు. 'గో బ్యాక్ రజనీ' అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పవిత్రమైన తిరుమల లడ్డూ విషయంలో మహాపాపం చేసిన వారు, తమ గ్రామ దేవాలయానికి రావొద్దంటూ భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ హయాంలో జరిగిన పరిణామాలపై తమ నిరసనను వ్యక్తం చేశామని పేర్కొన్నారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారుతుండటంతో విడదల రజనీ ఎటువంటి వ్యాఖ్యలు చేయకుండానే నిరసనల మధ్య తన కారులో అక్కడి నుంచి సైలెంట్‌గా వెనుదిరిగారు. ఆమెతో పాటూ ఉన్న వైసీపీ నేతలు కూడా అక్కడి నుంచి నిష్క్రమించారు.

భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
శనివారం జనవరి 31, 2026

# మహా శివరాత్రి జాతర పోస్టర్ ను ఆవిష్కరించిన ఇంచార్జి కలెక్టర్

» కలెక్టర్ కు ఆహ్వాన పత్రిక అందజేసిన ఆలయ ఈఓ, అర్చకులు



**భారతీయ వెలుగు ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి సన్నిధిలో ఈ నెల 14 నుండి 16 వరకు నిర్వహించనున్న మహా శివరాత్రి జాతర పోస్టర్ ను రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అదరపు కలెక్టర్ గడ్డం నగేష్, రాజన్న ఆలయ ఈవో ఎల్. రమాదేవి, అధికారులు అర్చకులతో కలిసి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం ఆలయ ఈఓ, అర్చకులు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు జాతర ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 14 నుండి 16 వ తేదీ వరకు వేములవాడలో మహా శివరాత్రి జాతర ఉత్సవాలు నిర్వహించనున్నామని వెల్లడించారు. 15 న మహా శివరాత్రి జాతర జరుగుతుందని తెలిపారు. జాతర సందర్భంగా భక్తులకు కల్పిస్తున్న ఏర్పాట్లపై అధికారులను ఇంచార్జి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రణాళిక ప్రకారం అన్ని వసతులు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాజన్న ఆలయ ఈఈ రాజేష్, డీఈలు మధు రఘునందన్, మైపాల్ రెడ్డి, ఆలయ ఏఈఓ లు బ్రహ్మన్న గారి శ్రీనివాస్, జి శ్రావణ్, జి అశోక్, అర్చకులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మూడు రోజుల్లో దాఖలైన నామినేషన్లు 260

**– మున్సిపల్ ఎన్నికల అధికారులు**



**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి మూడు రోజుల్లో మొత్తం 260 నామినేషన్లు దాఖలయినట్లు మున్సిపల్ ఎన్నికల అధికారులు శు క్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. చివరిరోజు కాంగ్రెస్ 47,బీజేపీ 37,బీఆర్ఎస్ 43,ఇండిపెండెంట్ -21,జనసేన - 3,సిపిఐ 1, ఏఐఎస్ఎఫ్ 3 మొత్తం 154 నామినేషన్లు వచ్చినట్లు అధికారులు తెలిపారు.

## జోగిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల అతిథి అధ్యాపకుల కమిటీ ఎన్నిక




**భారతీయ వెలుగు , అందోలు (జనవరి 30)**
సంగారెడ్డి జిల్లా జోగిపేట పట్టణ కేంద్రంలో నెహ్రూ మెమోరియల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. పి . రమేశ్ అనుమతితో కళాశాలలోని అతిథి అధ్యాపకుల 2026-27 విద్యా సంవత్సరానికి గానూ అతిథి అధ్యాపకుల కమిటీ ని సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ కమిటీలో అధ్యక్షులుగా సిహెచ్. అంజి బాబు, ఉపాధ్యక్షురాలిగా వి.కల్పన, ప్రధాన కార్యదర్శిగా పి. రవీందర్, కార్యదర్శిగా వి.మాధవి, కోశాధికారిగా టీ.విద్యాసాగర్, కమిటీ సభ్యులుగా ఎం.అజిత, డి.కీర్తన, బి. రాజేశ్వరి, ఎం.ప్రభాకర్, బి. శివకుమార్ లు ఎన్నికయ్యారు.

## వేములవాడలో ప్రశాంతంగా బార్ కౌన్సిల్ ఎన్నికలు

– ఎన్నికల అధికారి పొత్తూరు అనిల్ కుమార్



**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ కోర్టులో తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలు శుక్రవారం బార్ అసోసియేషన్ హాల్లో సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో కొనసాగాయని ఎన్నికల అధికారి పొత్తూరు అనిల్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌన్సిల్ ఎన్నికల్లో ఓటు వేయడానికి వేములవాడ బార్ లో 121 మంది న్యాయవాదులకు ఓట్లు ఉండగా, సాయంత్రం ఐదు గంటల వరకు 111 ఓట్లు పోలైనట్లు అనిల్ కుమార్ తెలిపారు. ఎన్నికలు ముగిసిన వెంటనే జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి బ్యాలెట్ బాక్స్ కు సీల్ వేశారని, బ్యాలెట్ బాక్స్ ను కొరియర్ లో రాష్ట్ర బార్ కౌన్సిల్ హైదరాబాద్ కు పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అబ్జర్వర్ సీనియర్ సివిల్ కోర్టు సూపరిండెంట్ అంజయ్య, సహాయ ఎన్నికల అధికారి న్యాయవాది నక్క దివాకర్ ఉన్నారు.

# 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన పంతాటి రవీందర్

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట జనవరి 30**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలలో
7వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పంతాటి రవీందర్ అను నేను, ఈ రోజు అధికారికంగా నా నామినేషన్‌ను దాఖలు చేయడం జరిగింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు ఒక పండుగ లాంటివి. ఈ పండుగలో ప్రజల ఆశలు, ఆకాంక్షలు, ఆశయాలను ప్రతిబింబించాల్సిన బాధ్యత అభ్యర్థులపై ఉంటుంది. అటువంటి బాధ్యతను భుజాన వేసుకుని,ప్రజల సమస్యల పరిష్కారమే నా లక్ష్యంగా, సేవే నా సిద్ధాంతంగా,సత్యం--నిజాయితీ--నిబద్ధత అనే విలువలతో నేను ఈ ఎన్నికల బరిలోకి అడుగుపెడుతున్నాను. ఈ సందర్భంగా నా ప్రియమైన 7వ వార్డు కుటుంబ సభ్యులందరికీ నా వినమ్ర విజ్ఞప్తి--- నేను మీ మధ్యలోనే పుట్టి పెరిగిన వ్యక్తిని. మీ కష్టాలు నాకు తెలుసు. మీ సమస్యలు నాకు అనుభవమే. మీ ఆశలు నా ఆశలే. అందుకే నేను 24 గంటలు మన వార్డులోనే ఉంటూ మీ ఇంటి బిడ్డగా



మీలో ఒకడిగా మీ మాట వినే ప్రతినిధిగా మీ తరపున పోరాడే నాయకుడిగా మీ సేవ చేసేందుకు ముందుకు వస్తున్నాను. ఇప్పటివరకు మన వార్డులో తాగునీటి సమస్యలు, డ్రైనేజీ సమస్యలు, రోడ్ల దుస్థితి, పారిశుధ్య లోపాలు, వీధి దీపాల సమస్యలు, యువతకు అవకాశాల లేమి, మహిళల భద్రత, పేదల సంక్షేమం వంటి అనేక సమస్యలు ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోలేదు. ఈ పరిస్థితిని మార్చాలనే తపనతోనే నేను మీ ముందుకు వస్తున్నాను. మీరు నాపై ఉంచే నమ్మకం ఒక్కసారి కాదు--- ప్రతి రోజు, ప్రతి సమస్యలో మీతో పాటు నిలబడే బాధ్యతగా భావిస్తాను. మీ అమూల్యమైన ఒక్క ఓటు ద్వారా నన్ను ఆశీర్వదించి, మీ సేవ చేసే అవకాశాన్ని కల్పించాలని హృదయపూర్వకంగా, వినమ్రంగా కోరుకుంటున్నాను. మీరు నాపై ఉంచే ప్రతి నమ్మకాన్ని ఎప్పటికీ వృథా చేయకుండా, ప్రతి రూపాయి అభివృద్ధికే ఖర్చు చేసేలా, ప్రతి పని పారదర్శకంగా జరిగేలా, ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా నిబద్ధతతో, నిజాయితీగా పని చేస్తానని ఈ సందర్భంగా మీకు మాట ఇస్తున్నాను. వార్డు సమగ్ర అభివృద్ధే నా ధ్యేయం. ప్రజల సంక్షేమమే నా లక్ష్యం. సమస్యల పరిష్కారమే నా కార్యాచరణ. కాంగ్రెస్ పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, పేదల పక్షాన నిలబడే పార్టీగా, ప్రజల గొంతుకగా, సమస్యలపై రాజీ పడని నాయకుడిగా మీ విశ్వాసాన్ని నిలబెట్టుకుంటానని హామీ ఇస్తున్నాను. మీ విశ్వాసపాత్రుడు మీ ఇంటి బిడ్డ మీ సేవకుడు పంతాటి రవీందర్ 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మీ ఆశీర్వాదమే నా బలం మీ నమ్మకమే నా ప్రేరణ మీ ఓటే నా విజయానికి మార్గం నన్ను ఆశీర్వదించండి... మీ సేవ చేసే అవకాశాన్ని ఇవ్వండి...

# మున్సిపల్ నామినేషన్ల ఘట్టం ముగిసింది..

**-ఉత్సాహంగా కొనసాగిన నామినేషన్లు**
**-తారుమారు అయిన రిజర్వేషన్లు**
**-ప్రతి పార్టీ నుంచి రెబల్ దెబ్బ తప్పడం లేదు**
**-ఆశావాహుల్లో ఉత్కంఠ**
**-నేతలకు తలనొప్పి**
**-నిరాశ పరులకు బుజ్జగింపులు షురూ**
**-స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేసేందుకు సిద్ధమవుతున్న లీడర్లు**

**భారతీయ వెలుగు , సంగారెడ్డి ప్రతినిధి (చాపల సత్యం:)**
మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ఘట్టం శుక్రవారంతో ముగిసింది. కానీ కొన్ని ప్రాంతాల్లో పోటీ చేయాలనుకున్న ఆశావహులలో రిజర్వేషన్లు కుంపటి




లేపాయి. సంగారెడ్డి జిల్లా అందోలు-జోగిపేట మున్సిపాలిటీ 20 వార్డులతో మమేకమై ఉంది. ఇక్కడ ప్రస్తుతం చైర్మన్ పదవి జనరల్ రిజర్వుడు కావడంతో ఇంతకాలం ఉన్న రిజర్వేషన్లు తారుమారు కావడంతో కారణాలు ఏంటో అన్న మున్సిపాలిటీ పరిధిలో చేర్చనీయశంగా మారింది. దీంతో పోటీలో ఉండాలనుకున్న ఆశావాహుల్లో ఉత్కంఠత నెలకొంది. ఆయా వార్డులలో పోటీ చేయాలనుకున్న నాయకులు సేవా కార్యక్రమాలతో పాటు వార్డుల సమస్యల విషయాలలో పరిష్కరిస్తూ వచ్చారు. తీరా రిజర్వేషన్లు మారడంతో ఆశావహుల్లో నిరాశ ఉత్కంఠత నెలకొంది. కొందరు నాయకులు ఆవేదనతో కుమిలి పోతావున్నారు. ఏది ఏమైనప్పటికీ వివిధ రాజకీయ పార్టీల నేతలు మాత్రం తలలు బాదుకుని పరిస్థితి ఏర్పడిందని చెప్పవచ్చు. ఇది ఇలా ఉండగా అందోలు-జోగిపేట మున్సిపాలిటీ ప్రజలు మానసిక వేదనలో ఉన్నారు. అలాగే ఏ వార్డుకు ఎవరు వస్తారో.. ఎవరికి ఓటు వేయాలో..తెలియని పరిస్థితుల్లో కొందరు..నోటాకు ఓటు వేద్దామనే అయోమయంలో పడిపోయారు. ఏది ఏమైనా జిల్లాలోని ఈ ఎన్నికలు

# జామే మస్జిద్‌లో ఘన సన్మానం..

– డీజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మహబూబ్ అలీ ఎన్నికపై అభినందనల వెల్లువ

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట, జనవరి 30 :**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంటలో గల జామే మస్జిద్‌లో డీజేఎఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన ప్రముఖ జర్నలిస్ట్ మహబూబ్ అలీకి ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగింది.
ఈ సందర్భంగా జామే మస్జిద్ ఒ ఈద్గా కమిటీ సెక్రటరీ ఖాజా అన్వర్ మొయినుద్దీన్ మాట్లాడుతూ, మృదుస్వభావి, స్నేహశీలి అయిన మహబూబ్ అలీ మీడియా రంగంలో ఒక సాధారణ జర్నలిస్టుగా తన ప్రస్థానాన్ని ప్రారంభించి, నిరంతరం జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం పోరాడుతూ డీజేఎఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నిక కావడం ఎంతో గర్వకారణమని అన్నారు. ఇది కేవలం ఆయన



వ్యక్తిగత విజయం మాత్రమే కాకుండా, జమ్మికుంట ప్రాంతానికి దక్కిన గౌరవమని పేర్కొన్నారు.
అలాగే జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో, వృత్తి పరమైన ఇబ్బందుల పరిష్కారంలో మహబూబ్ అలీ మరింత క్రియాశీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. మీడియా రంగంలో నైతిక విలువలను కాపాడుతూ, సమాజ హితాన్ని దృష్టిలో ఉంచుకుని ఆయన ముందుకు సాగాలని అభిలషించారు.
సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న మజీద్ ఇమామ్ మాట్లాడుతూ, జర్నలిజం అనేది ప్రజల గొంతుకగా పనిచేయాల్సిన పవిత్ర వృత్తి అని, ఆ వృత్తిలో మహబూబ్ అలీ లాంటి వ్యక్తులు ముందుండటం సమాజానికి శుభపరిణామమని అన్నారు. రానున్న రోజుల్లో ఆయన మరింత ఉన్నత పదవులు అధిరోహించాలని దీవించారు.
ఈ కార్యక్రమంలో ఖాదర్ ఖాన్, సయ్యద్ అక్బర్ అలీ, గౌస్ పాషా, అంజద్, గౌస్ ఖాన్, అబ్దుల్ హబీబ్, అహమద్ హుస్సేన్, ఎస్.కె. మహబూబ్ అలీ, ఇస్మాయిల్, ఎండి సాదిక్, ఎండి యాకుబ్, ఎండి తాజ్ తదితర ప్రముఖులు పాల్గొని మహబూబ్ అలీని శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.
కార్యక్రమం ముగింపు సందర్భంగా మహబూబ్ అలీ మాట్లాడుతూ, తనపై చూపిన ప్రేమాభిమానాలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని, సమాజానికి న్యాయం చేయడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు.

# రోడ్డు భద్రత నియమములు అందరూ పాటించాలని,రోడ్డు ప్రమాదల నివారణే లక్ష్యంగా రోడ్డు భద్రత మాసోత్సవాలు

– హుజురాబాద్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు

**భారతీయ వెలుగు ప్రతినిధి హుజురాబాద్ జనవరి 30**
జనవరి 1 నుండి 31, 2026 వరకు రోడ్డు భద్రత మాసోత్సవాలు ఘనంగా ముగిశాయి. రవాణా శాఖ, ఆధ్వర్యంలో జరిగిన ఈ నెల రోజుల ప్రచారంలో 'సడక్ సురక్ష – జీవన్ రక్ష' ఇతివృత్తంతో బైక్ ర్యాలీలు, అవగాహన సదస్సులు, ట్రాఫిక్ నిబంధనల అమలుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, హెల్మెట్/సీట్ బెల్ట్ ధరించాలని ప్రజలకు



విజ్ఞప్తి చేశారు. ముఖ్య ఉద్దేశం రోడ్డు ప్రమాదాల నివారణ మరియు సురక్షితమైన ప్రయాణం ఈ ఏడాది "సడక్ సురక్ష – జీవన్ రక్ష" (రోడ్డు భద్రత – ప్రాణ రక్షణ) అనే నినాదంతో ఈ అవగాహన కార్యక్రమాలు జరిగాయి. లక్ష్యం రోడ్డు ప్రమాదాలను 50 శాతం తగ్గించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ 31 రోజుల ప్రణాళికను అమలు చేసింది. నిర్వహించిన కార్యక్రమాలు హెల్మెట్లు, సీట్ బెల్టుల వినియోగంపై వాహనదారులకు అవగాహన కల్పించారు. థీమ్ సడక్ సురక్ష – జీవన్ రక్ష కార్యక్రమాలు వాహనదారులకు కౌన్సెలింగ్, బైక్ ర్యాలీలు, ఉల్లంఘనులపై జరిమానాలు, పాఠశాల విద్యార్థులకు అవగాహన ఈ నెల రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమాల వల్ల రోడ్డు భద్రతపై ప్రజలలో అవగాహన పెరిగినట్లు అధికారులు పేర్కొన్నారు.
కాలేజీ విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహించారు. రక్తదాన శిబిరాలు, ఉచిత కంటి పరీక్షలు మరియు డ్రైవర్లకు వైద్య పరీక్షలు నిర్వహించారు.
ఈ మాసోత్సవాల ద్వారా రోడ్డు భద్రత అనేది కేవలం ఒక నెలకే పరిమితం కాకుండా, ప్రతిరోజూ పాటించాల్సిన బాధ్యత అని హుజురాబాద్ వెహికల్ ఇన్స్పెక్టర్ తెలియజేశారు...

## నేడు నామినేషన్ పత్రాల పరిశీలన

– అభ్యర్థులు సకాలంలో హాజరవ్వాలి
– వేములవాడ మున్సిపల్ కమిషనర్ కె. సంపత్ కుమార్




**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ మున్సిపల్ ఎన్నికల నామినేషన్ పత్రాలను శనివారం మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 11 గంటల నుండి పరిశీలన (స్క్రూటీని) చేయడం జరుగుతుందని, నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులు లేదా బలపరిచిన అభ్యర్థులు సకాలంలో హాజరుకావాలని మున్సిపల్ కమిషనర్ కె. సంపత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

భారతీయ వెలుగు
శనివారం జనవరి 31, 2026

# ఇల్లందకుంట మండల కేంద్రంలో మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమం -- ఘన నివాళులు

**భారతీయ వెలుగు ప్రతినిధి ఇల్లందకుంట జనవరి 30**

ఇల్లందకుంట మండల కేంద్రంలో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు,
ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి, గాంధీజీకి ఘన నివాళులు అర్పించారు.
అనంతరం గాంధీజీ జీవితం, ఆయన చేసిన త్యాగాలు, స్వాతంత్ర్య పోరాటంలో ఆయన పాత్రను నాయకులు గుర్తు చేసుకున్నారు.
ఈ కార్యక్రమంలో మాట్లాడిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కుమార్ మాట్లాడుతూ---



స్వాతంత్ర్య పోరాటాన్ని ప్రజల ఉద్యమంగా మార్చిన మహానాయకుడు మహాత్మా గాంధీ అని కొనియాడారు.
సామాన్యుడికి కూడా శక్తి ఉందని, అహింస మార్గంలో నడిస్తే ఏ సామ్రాజ్యాన్నైనా ఎదుర్కోవచ్చని ప్రపంచానికి చాటి చెప్పిన నాయకుడు గాంధీజీ అని తెలిపారు.
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కనుమల్ల సంపత్ మాట్లాడుతూ---
గాంధీజీ భారతదేశ చరిత్రలోనే కాకుండా, ప్రపంచ మానవ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానుభావుడన్నారు.
ఆయన శరీరం మన మధ్య లేకపోయినా, ఆయన ఆలోచనలు, ఆదర్శాలు నేటి తరాలకు దిశానిర్దేశం చేస్తున్నాయని పేర్కొన్నారు.
సత్యం, అహింస, త్యాగం అనే మూడు ఆయుధాలతోనే గాంధీజీ బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదుర్కొన్నారని,
హింసకు హింసతో కాదు---ప్రేమతో సమాధానం చెప్పాలనే సందేశాన్ని ప్రపంచానికి అందించిన మహాత్ముడు గాంధీ అని తెలిపారు.
గాంధీజీ కేవలం రాజకీయ నాయకుడు మాత్రమే కాదని,
ఆయన ఒక మహానుభావుడు, సమాజ మార్గదర్శి అని,
స్వదేశీ, స్వచ్ఛత, సమానత్వం, గ్రామ స్వరాజ్యం వంటి భావనలతో భారతదేశాన్ని బలోపేతం చేయాలనే సంకల్పంతో పనిచేశారని పేర్కొన్నారు.
ఈ రోజున గాంధీజీ వర్ధంతి సందర్భంగా ఆయన చూపిన అహింస మార్గాన్ని అనుసరించడం,
సమాజంలో న్యాయం, సమానత్వం కోసం పోరాడటమే ఆయనకు మనం అందించగల నిజమైన నివాళి అని నేతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్త, వార్డ్ మెంబర్ గోలి కిరణ్, గూడెపు ఓదెలు, మూడెడ్ల రమేష్, జక్కు కుమారస్వామి, రావుల రాజబాబు, కట్టల కుమారస్వామి, పెద్ది అభిలాష్, దార నరేష్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సొంత గూటికి చేరిన గూడూరి మధు దంపతులు

## – మున్సిపల్ బరిలో 25 వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ

**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**



వేములవాడ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకుడు గూడూరి మధు,తన భార్య మాజీ కౌన్సిలర్ గూడూరి లక్ష్మి శుక్రవారం బిఆర్ఎస్ పార్టీలో నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు సమక్షంలో సొంతగూటిలో చేరారు. ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడుతూ మధు కుటుంబానికి మొదటి నుండి బిఆర్ఎస్ పార్టీతో అనుబంధం ఉందని, సొంత గూటికి వచ్చిన వారిని సాదరంగా ఆహ్వానిస్తున్నామని తెలిపారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో 25వ వార్డు నుంచి బిఆర్ఎస్ అభ్యర్థిగా గూడూరి మధు పోటీలో ఉంటారని ఆయన ప్రకటించారు. వార్డు అభివృద్ధి లక్ష్యంగా, ప్రజలకు మరింత చేరువయ్యేందుకే తాము ఈ నిర్ణయం తీసుకున్నట్లు మధు దంపతులు పేర్కొన్నారు. ఈ చేరికతో మున్సిపల్ ఎన్నికల వేళ రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది.

# పెద్దంపల్లి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమం.

**భారతీయ వెలుగు ప్రతినిధి, జమ్మికుంట జనవరి 30**

మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవాన్ని గ్రామ సర్పంచ్ ఎగిత పద్మ అధ్యక్షతన నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎగితపద్మ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో ఎటువంటి వివక్షత లేకుండా అందరూ సమానంగా జీవించాలని వయస్సుతో తేడా లేకుండా అందరూ చదువుకోవాలని గ్రామంలో నిరక్షరాస్యత అనేదే లేకుండా చేయాలని తెలుపడం జరిగింది గ్రామంలో రెండు వర్గాల పద్ధతి పాటించరాదని పాటించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు, ప్రతి వ్యక్తి దేవాలయానికి వెళ్లే హక్కు ఉన్నదని స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతత్వంగా జీవించాలని ఆర్టికల్ 25 లో భారత దేశంలోని ప్రతి వ్యక్తి ఏ మతాన్నైనా స్వీకరించే హక్కు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత



రాజ్యాంగంలో తెలిపారు అన్నారు. బాల్యవివాహాలు ,బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, జోగిని వ్యవస్థ నిర్మూలించాలని తెలిపారు. అనంతరం గాంధీ వర్ధంతి సందర్భంగా జిల్లాను కుష్టు వ్యాధి రహిత జిల్లాగా మార్చుటలో పెద్దంపల్లి గ్రామ ప్రజల సమక్షంలో స్పర్ష్ లేప్రసి అవేర్నెస్ క్యాంపెనింగ్ సందర్భంగా ప్రజలందరి చేత తమ వంతు ప్రయత్నం చేస్తామని తమ గ్రామంలో ఆ వ్యాధి లక్షణాలు ఉన్న వారి పట్ల వివక్ష



చూపించకుండా వారికి వ్యాధి నిర్మూలనకై ప్రభుత్వం వారు చేస్తున్న శిక్షణ కార్యక్రమాల గురించి మోటివేట్ చేసి వ్యాధి నిర్మూలనకై కృషి చేస్తామని గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎగిత పద్మ కుమార్, గ్రామ కార్యదర్శి ప్రదీప్, ఏఎన్ఎం శ్యామల, ఆశ వర్కర్లు సుమలత స్వరూప, అంగన్వాడి టీచర్ రమాదేవి, జి పి ఓ పాక సతీష్, వార్డు సభ్యులు, నవీన్, హరీష్ ,రాజ్

# శాఖల వారీగా ఉద్యోగాల ఖాళీల సేకరణ

## – ఉగాది నాటికి జాబ్ క్యాలండర్ ప్రకటించే ఛాన్స్

ఆంధ్రప్రదేశ్‌లో నిరుద్యోగ యువతకు ప్రభుత్వం శుభవార్త చెప్పనుంది. జాబ్ క్యాలెండర్‌పై కూటమి ప్రభుత్వం కసరత్తు ముమ్మరం చేసింది. వివిధ శాఖల వారీగా ఖాళీల వివరాలు సేకరిస్తోంది సర్కార్. పకడ్బందీగా జాబ్ క్యాలెండర్ నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ప్రభుత్వంలో ఉన్న వివిధ శాఖల వారీగా భర్తీ చేయ్యాల్సిన ఉద్యోగాల వివరాలను అధికారులు సేకరించే పనిలో ఉన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటికే గణనీయంగా ఉద్యోగ భర్తీలు చేపట్టిన విషయం తెలిసిందే. మెగా డీఎస్సీ ద్వారా ఇప్పటికే 16,347 టీచర్ పోస్టులను భర్తీ చేసింది. కేవలం 150 రోజుల్లోనే ఈ పక్రియను పూర్తి చేసి టీచర్ల నియామకాలు విజయవంతంగా పూర్తి చేసింది. అలాగే 6 వేల కానిస్టేబుల్ పోస్టులను కూడా భర్తీ చేసింది కూటమి ప్రభుత్వం. ఇప్పుడు అన్ని శాఖల్లో ఖాళీల జాబితాను సేకరించి ఉద్యోగాల భర్తీ చేపట్టాలని సర్కార్ కసరత్తు ప్రారంభించింది. ఆర్థిక శాఖపై పడే భారం, ఉన్న ఖాళీలు అన్నీ బేరీజు వేసుకుని ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ విడుదల చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. ఉగాది సందర్భంగా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి, వీలైనంత త్వరగా ఉద్యోగాల భర్తీ చేపట్టాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం నిరుద్యోగ యువతకు భారీ ఊరట కలిగించే అంశం. త్వరలోనే అధికారిక ప్రకటనలు రావాలని నిరుద్యోగులు ఆశిస్తున్నారు.

# ప్రజాసేవే నా లక్ష్యం..జోగిపేట మాజీ కౌన్సిలర్ చిట్టిబాబు



**భారతీయ వెలుగు , సంగారెడ్డి ప్రతినిధి:**

ప్రజాసేవే లక్ష్యంగా..అందోలు–జోగిపేట మున్సిపల్ అభివృద్ధి ధ్యేయంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారంతో కృషి చేస్తానని 15వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీలో నిలిచిన కౌన్సిలర్ ఆకుల సత్యనారాయణ ( చిట్టిబాబు ) అన్నారు. శుక్రవారం మున్సిపల్ ఎన్నికలకు నామినేషన్లు చివరి రోజు



కావడంతో జోగిపేట పట్టణంలో నామినేషన్ల పండగ వాతావరణం కనిపించింది. 15వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా చిట్టిబాబు వార్డు ప్రజలు, అభిమానులు, కార్యకర్తలతో కలిసి స్థానిక శ్రీ పోచమ్మ దేవాలయం వద్ద ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కార్యాలయానికి వెళ్లి అధికారులకు నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీని ప్రస్తుతం దీనిని అభివృద్ధి దిశలో నడిపించేందుకు తాను కృషి చేస్తానని, ఆదరించి ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. గత పాలనలో కనీసం మున్సిపాలిటీ భవనాన్ని



నిర్మించుకోలేకపోయారని అన్నారు. మంత్రి అయ్యాక మున్సిపాలిటీ భవనానికి జరిగిందని తెలిపారు. జోగిపేట పట్టణం వ్యాపారంగంగా అభివృద్ధి చెందేందుకు కూడా మంత్రి కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఏది ఏమైనప్పటికీ ఈ జోగిపేట మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఆయన వెంట 14వ వార్డు అభ్యర్థి నాగరాజు, 17వ అభ్యర్థి చందర్ నాయక్ తోపాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తిరుమల కల్తీ లడ్డూ వ్యవహారం ప్రభుత్వానికి సిట్ లేఖ రాసినట్లు సమాచారం

## – లడ్డూ వ్యవహారంపై వివరాలు వెల్లడించిన సిట్

తిరుమల కల్తీ లడ్డూ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వానికి సిట్ లేఖ రాసినట్లు సమాచారం. జరిగిన పరిణామాలు, దర్యాప్తులో తేలిన అంశాలు లేఖలో ప్రస్తావించినట్లు తెలుస్తోంది. 2019-24 మధ్య లడ్డూ ప్రసాదంలో అనేక తప్పిదాలను సిట్ లేఖలో ప్రస్తావించింది. లడ్డూలో కల్తీ జరిగిందని నిర్ధరించటంతో పాటు భవిష్యత్తు దిద్దుబాటు చర్యలను సూచించినట్లు సమాచారం. సిట్ లేఖను పూర్తిగా అధ్యయనం చేశాక స్పందించాలని ప్రభుత్వ భావిస్తోంది. సిట్ క్లీన్ చిట్ అంటూ ప్రజల్ని వైకాపా తప్పుదోవ పట్టించే యత్నాలపై ప్రభుత్వం సీరియస్‌గా ఉంది. తప్పుడు ప్రచారాన్ని గట్టిగా తిప్పికొట్టడంతో పాటు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం యోచిస్తోంది. భక్తుల విశ్వాసం, తితిదే ప్రయోజనాలు కాపాడే విషయంలో రాజీ లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారం మరోసారి రాజకీయంగా, పరిపాలనాపరంగా వేడెక్కింది. ఈ సున్నితమైన అంశంపై ఏపీ ప్రభుత్వం నియమించిన ప్రత్యేక దర్యాప్తు బృందం సర్కార్‌కి కీలక లేఖ రాయడం ఇప్పుడు ఏపీవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. దర్యాప్తులో తేలిన ప్రాథమిక అంశాలను క్రోడీకరిస్తూ సిట్ బృందం ప్రభుత్వానికి నివేదిక రూపంలో ఒక లేఖను సమర్పించింది. అందులో ప్రధానంగా ఈ కింది అంశాలను ప్రస్తావించినట్లు తెలుస్తోంది. వైఎస్ జగన్ హయాంలో (2019 నుంచి 2024 వరకు) టీటీడీ పరిపాలనలో, ముఖ్యంగా లడ్డూ ప్రసాదం తయారీకి వాడే నెయ్యి కొనుగోలు పక్రియలో అనేక ఉల్లంఘనలు జరిగినట్లు సిట్ గుర్తించింది. లడ్డూ తయారీలో వాడిన నెయ్యి నాణ్యత లోపించిందని, అందులో కల్తీ జరిగిన మాట వాస్తవమేనని సిట్ తన నివేదికలో స్పష్టం చేసినట్లు సమాచారం. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండటానికి టీటీడీ అనుసరించాల్సిన కఠినమైన నిబంధనలు, నాణ్యత పరీక్షల నిర్వహణపై కీలక సూచనలు చేసింది. సిట్ పంపిన సుదీర్ఘ లేఖను ప్రభుత్వం అత్యంత జాగ్రత్తగా పరిశీలిస్తోంది. పూర్తిస్థాయిలో అధ్యయనం చేసిన తర్వాతే అధికారికంగా స్పందించాలని ముఖ్యమంత్రి కార్యాలయం భావిస్తోంది.

సిట్ దర్యాప్తులో ఏమీ తేలలేదని, క్లీన్ చిట్ ఇచ్చేసిందని వైసీపీ సోషల్ మీడియాలో చేస్తున్న ప్రచారాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది. ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఈ తప్పుడు ప్రచారాలు ఉన్నాయని ప్రభుత్వం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. తప్పుడు వార్తలు వ్యాప్తి చేసే వారిపై, భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం యోచిస్తోంది.

ఈ వివాదంపై ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేసింది. తిరుమల పవిత్రతను కాపాడటంలో రాజీ పడే ప్రసక్తే
లేదని స్పష్టం చేసింది. కోట్లాది మంది భక్తుల సెంటిమెంట్‌తో ముడిపడి ఉన్న తిరుమల లడ్డూ విషయంలో తప్పు చేసిన వారు ఎంతటి వారైనా వదిలిపెట్టేది లేదని పేర్కొంది. టీటీడీ ప్రయోజనాలు, హిందూ ధర్మ పరిరక్షణెళి మా మొదటి ప్రాధాన్యత అని ప్రభుత్వం స్పష్టం చేసింది.

# ఐపిఎస్ అధికారిపై ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలు క్షమాపణలు చెప్పాలని అధికారుల సంఘం డిమాండ్

**– బేషరతుగా క్షమాపణలు చెప్పిన కౌశిక్ రెడ్డి**

తెలంగాణ ఐపీఎస్ అధికారుల సంఘానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి బేషరతుగా క్షమాపణలు చెప్పారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'ఎవరినీ ఉద్దేశ్యపూర్వకంగా అన్న మాటలు కాదు.. మనోభావాలు దెబ్బతింటే క్షమాపణలు చెబుతున్నాను. సీఎం రేవంత్ రెడ్డి ప్రోత్బలంతో నాపై, నా కుటుంబం పై రాజకీయ కక్షకు తెగబడ్డారు. పోలీసులు, అధికారులు అంటే నాకు ఎంతో గౌరవం ఉంది. కానీ కొందరు.. మేము సమ్మక్క జాతరకు వెళ్తున్న క్రమంలో అడ్డుకొని, తీవ్ర ఒత్తిడికి గురి చేశారు. ఆ ఫ్రస్టేషన్, ఒత్తిడిలో తెలియకుండా నోరు జారాను. అంతే తప్ప ఉద్దేశ్య పూర్వకంగా అన్న మాటలు కావు. నా మాటలతో ఎవరివైనా మనోభావాలు దెబ్బతింటే వారికి నా క్షమాపణలు తెలియజేస్తున్నాను. ఈ విషయంలో కొందరు పనిగట్టుకొని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ వివాదాన్ని ఇంతటితో ముగించాలని అందరిని వేడుకుంటున్నాను.' అని అభ్యర్థిస్తూ కౌశిక్ రెడ్డి వీడియో విడుదల చేశారు. గురువారం నాడు వీణవంకలోని స్థానిక సమ్మక్క సారలమ్మ జాతరకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కుటుంబ సమేతంగా వెళ్లారు. ఆ సమయంలో పోలీసులకు, కౌశిక్ రెడ్డికి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. సహనం కోల్పోయిన కౌశిక్ రెడ్డి.. ఐపీఎస్ అధికారిని మతం పేరుతో దూషించారు. దీన్ని తీవ్రంగా పరిగణించిన రాష్ట్ర ఐపీఎస్ అధికారుల సంఘం.. కౌశిక్ రెడ్డి తీరును తీవ్రంగా ఖండించింది. ఆయన చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని.. వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసింది. ఈ నేపథ్యంలో స్పందించిన కౌశిక్ రెడ్డి.. పోలీసులకు క్షమాపణలు చెబుతూ ఎక్స్ వేదికగా వీడియో విడుదల చేశారు. తన వ్యాఖ్యల పట్ల వివరణ ఇచ్చారు. తన క్షమాపణల అనంతరం ఈ వివాదాన్ని ఇక్కడితో ముగించాలని కౌశిక్ రెడ్డి కోరారు. అయితే ఐపీఎస్ అధికారిపై బీఆర్ఎస్ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ ఐపీఎస్ అధికారుల అసోసియేషన్ పేర్కొంది. మతం పేరుతో ఆరోపణలు చేయడం దారుణమని చెప్పుకొచ్చింది. కరీంనగర్ సీపీ గౌస్ ఆలంపై కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. విధుల్లో నిబద్ధతతో పనిచేస్తున్న అధికారిపై వ్యక్తిగత దాడి చేశారని అసోసియేషన్ మండిపడింది. మత మార్పిడుల ఆరోపణలకు ఎలాంటి ఆధారాలూ లేవని తెలంగాణ ఐపీఎస్ అధికారుల అసోసియేషన్ స్పష్టం చేసింది. ఈ ఘటన సివిల్ సర్వీస్ అధికారుల మనోబలాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని తెలిపింది. ఎమ్మెల్యే ప్రవర్తనపై తక్షణ విచారణకు డిమాండ్ చేసింది. ఎమ్మెల్యే నుంచి బహిరంగ క్షమాపణ కోరింది. ప్రస్తుతం పనిచేస్తున్న అధికారి మతమార్పిడికి ప్రయత్నిస్తున్నారని తప్పుడు ఆరోపణలు చేస్తూ.. అతని మతం గురించి చేసిన ఆరోపణలతో తీవ్రంగా కలత చెందుతున్నామని పేర్కొంది. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ క్రమంలో కౌశిక్ రెడ్డి క్షమాపణలు తెలిపారు.

# జలశక్తి కమిటీ ముందు ముగిసిన భేటీ

కేంద్ర జలవివాదాల పరిష్కార కమిటీ సమావేశం ముగిసింది. దాదాపు రెండు గంటలపాటు ఈ భేటీ జరిగింది. అజెండాలో 12 అంశాలు చేర్చాలని తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించింది. పోలవరం, నల్లమలసాగర్ ప్రాజెక్టును అజెండాలో పెట్టవద్దని కోరింది. ట్రైబ్యునల్ తీర్పు వచ్చే వరకు 50 శాతం వాడుకునే అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేసింది. తెలంగాణ అధికారులు లేవనెత్తిన పలు అంశాలపై ఏపీ ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేసింది. వారంలోగా అజెండా అంశాలు ఖరారు చేసి లిఖితపూర్వకంగా ఇవ్వాలని సీడబ్ల్యూసీ ఛైర్మన్ తెలిపారు. అజెండా అంశాలు ఖరారయ్యాక భేటీ తేదీని ఖరారు చేస్తామని ఛైర్మన్ స్పష్టం చేశారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య నదీ జలాల నిర్వహణ, వినియోగం విషయంలో కొనసాగుతున్న వివాదాల పరిష్కారానికి కేంద్ర జలశక్తి శాఖ ఏర్పాటు చేసిన కమిటీ

# కెసిఆర్‌కు నోటీసులపై బిఆర్ఎస్ నిరసన

మాజీ సీఎం కేసీఆర్‌కు సిట్ అధికారులు నోటీసులు ఇవ్వడంపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ లక్ష్మీదేవిపల్లి శ్రేణులు భగ్గుమన్నాయి. పార్టీ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు పిలుపుమేరకు లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వరరావు అధ్యక్షతన పార్టీ శ్రేణులు శుక్రవారం కండ్లకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేసీఆర్‌కు సిట్ నోటీసులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బూటకపు కేసులు, విచారణలు పక్కనపెట్టి ముందు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి పనులపై దృష్టి సాధించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ అధ్యక్షుడు ఇగ్బాల్ పాషా, ప్రశాంతి నగర్ ఉప సర్పంచ్ ఎర్రబడి శ్రీను, శ్రీకాంత్ నాయక్, మాజీ సర్పంచులు తాడూరి రజాక్, కోరం చంద్రశేఖర్, పొదిలి వెంకటాచలం, బీఆర్ఎస్ మండల నాయకులు రాజావరపు మురళి, కల్లుగడ్డ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మేడారం జాతరలో డిజిపి పర్యటన

- గవర్నర్, మంత్రి సీతక్క లతో దర్శనం

హైదారాబాద్ : జనవరి 30: భారతీయ వెలుగు

మేడారం లోని అడవి తల్లులు సమ్మక్క-సారలమ్మల మహాజాతరలో అత్యంత కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. భక్తజనసందోహం పోటెత్తిన వేళ.. క్షేత్రస్థాయిలో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు డైరెక్టర్ జనరల్ అఫ్ పోలీస్ బి.శివధర్ రెడ్డి శుక్రవారం మేడారంలో పర్యటించారు. ఈ సందర్భంగా హెలికాప్టర్?లో విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు రాష్ట్ర మంత్రి సీతక్కతో కలిసి దర్శనం చేసుకున్నారు. అంతకుముందు, గద్దెల వద్దకు చేరుకున్న డిజిపి వనదేవతలను దర్శించుకుని మొక్కుల రూపంలో 'నిలువెత్తు బంగారం' (బెల్లం) సమర్పించుకున్నారు. జాతరలో రద్దీ పెరిగిన నేపథ్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ యంత్రాంగం తీసుకుంటున్న చర్యలను ఆయన స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా తనను కలిసిన మీడియాతో డిజిపి మాట్లాడుతూ.... జాతర చరిత్రలో తొలిసారిగా ప్రవేశపెట్టిన అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం భద్రతలో కీలక మార్పులు తీసుకొచ్చిందని వివరించారు. 'మేడారం 2.0' పేరుతో అమలు చేస్తున్న 'టీజీ-క్వెస్ట్' కృత్రిమ మేధ ఆధారిత డ్రోన్ పోలీసింగ్ వ్యవస్థ ద్వారా సుమారు





30 చదరపు కిలోమీటర్ల మేర ప్రతి అంగుళాన్ని నిశితంగా గమనిస్తున్నామన్నారు. ఈ డ్రోన్లు 'డిజిటల్ బీట్ ఆఫీసర్లు'గా వ్యవహరిస్తూ అటవీ ప్రాంతం, జంపన్న వాగు వంటి ప్రదేశాల నుంచి ఎప్పటికప్పుడు ప్రత్యక్ష సమాచారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా జనసందడిలో పిల్లలు తప్పిపోకుండా ఉండేందుకు ప్రవేశపెట్టిన క్యూఆర్ కోడ్ రిస్ట్ బ్యాండ్లు మంచి ఫలితాలనిస్తున్నాయని, పాత నేరస్తులను గుర్తించేందుకు ఫేషియల్ రికగ్నిషన్ సాఫ్ట్?వేర్, అనుమానాస్పద వస్తువులను పసిగట్టేందుకు ఏఐ అలర్ట్స్ వాడుతున్నామని ఆయన పేర్కొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణ కోసం సుమారు 13 వేల మందికి పైగా పోలీస్ సిబ్బంది ఏడు రోజుల పాటు నిరంతరం విధుల్లో ఉంటారని డిజిపి వెల్లడించారు.

వాహనాల రాకపోకలకు ఆటంకం కలగకుండా 2000 ఎకరాల్లో 37 పార్కింగ్ ప్రదేశాలను సిద్ధం చేసి, వాటిని ఏఎన్పీఆర్ నిఘా వ్యవస్థతో అనుసంధానించామన్నారు. దాదాపు 450 సీసీటీవీల ద్వారా జాతరలోని ప్రతి కదలికను హైదరాబాద్?లోని రాష్ట్ర కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. భక్తుల సౌకర్యార్థం 3800 ఆర్టీసీ బస్సులు నడుస్తున్నాయని, జాతరలో ఎక్కడ ఏ సమస్య ఎదురైనా తక్షణమే స్పందించేలా 24 గంటల పాటు పోలీస్ హెల్ప్ డెస్కులు అందుబాటులో ఉన్నాయని డిజిపి వివరించారు. ఈ పర్యటనలో మల్టీ జోన్-1 ఐజీ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి, ములుగు ఎస్పీ కేకన్ సుధీర్ రామ్ నాథ్, మేడారం బందోబస్తు కోసం వచ్చిన ఐపిఎస్ అధికారులు డిజిపి వెంట ఉన్నారు.

# 'గ్లోబల్ వర్క్ ఫోర్స్'గా తెలంగాణ యువత...

- స్కిల్లింగ్, రీ స్కిల్లింగ్, అప్ స్కిల్లింగ్ పై ప్రత్యేక దృష్టి
- ఆర్థిక వ్యవస్థను శాసించేది మూలధనం కాదు.. నైపుణ్యమే
- 'ఫీస్టా 2026' సదస్సులో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

హైదరాబాద్ జనవరి 30 భారతీయ వెలుగు

తెలంగాణ యువతను ప్రస్తుత అంతర్జాతీయ స్థాయి అవసరాలకు అనుగుణంగా 'గ్లోబల్ వర్క్ ఫోర్స్'గా తీర్చి దిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఆ దిశగా యువతలో నైపుణ్యాలను పెంపొందించేందుకు స్కిల్లింగ్, రీ-స్కిల్లింగ్, అప్-స్కిల్లింగ్ పై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. శుక్రవారం హైటెక్ సిటీలోని ట్రైడెంట్ హోటల్ లో నిర్వహించిన 'ఫ్యూచర్ ఆఫ్ ఇంటెలిజెంట్ అండ్ ఎవాల్వ్ స్ట్రాటజీస్ ఇన్ టాలెంట్ ఆక్విజిషన్(ఫీస్టా) 2026'



సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాబోయే రోజుల్లో ఆర్థిక వ్యవస్థ గమనాన్ని శాసించేది మూలధనం కాదని, నైపుణ్యం మాత్రమేనన్నారు. నిరంతరం నేర్చుకునే తత్వం ఉన్న చోటే ప్రతిభ నిలుస్తుందని, అదే వృద్ధికి అసలైన ప్రాతిపదిక అన్నారు. భారత వృద్ధి రేటు సుమారు 7 శాతం వరకు ఉండొచ్చని తాజాగా విడుదలైన కేంద్ర ఆర్థిక సర్వే అంచనా వేసిందన్నారు. ఇది శుభపరిణామని, అయితే... ఈ వృద్ధిని నిలబెట్టుకోవాలంటే కేవలం బడ్జెట్ కేటాయింపులు సరిపోవని, సంస్థాగత సామర్థ్యాన్ని పెంచుకోవాల్సిన అవసరముందన్నారు. కృత్రిమ మేధపై ఆధారపడటం కంటే, దానిని సమర్థవంతంగా వాడుకునేలా సంస్థలు రూపాంతరం చెందాలని, లేకపోతే... దీర్ఘకాలంలో సవాళ్లు ఎదురయ్యే ప్రమాదముందన్నారు. కేవలం ఉద్యోగాలను సృష్టించే రాష్ట్రంగానే కాకుండా, పరిశ్రమలకు భవిష్యత్తు భాగస్వామిగా మార్చేలా తెలంగాణను తీర్చి దిద్దుతున్నామన్నారు. అత్యుత్తమ మానవ వనరులకు కేరాఫ్ అడ్రస్ గా తెలంగాణను నిలపడంలో ఏఐ యూనివర్సిటీ, స్కిల్ యూనివర్సిటీ, ఐకాం, లైఫ్ సైన్సెస్ స్కూల్, యంగ్ ఇండియా ఇంటర్నేషన్ స్కూల్స్ కీలక పాత్ర పోషిస్తాయన్నారు. కార్యక్రమంలో అంతర్జాతీయ, జాతీయ టెక్ కంపెనీలకు చెందిన హెచ్ ఆర్ హెడ్స్, సోషల్ టాలెంట్ ఫౌండర్ జానీ క్యాంప్ బెల్, క్యారలాన్ గ్లోబల్ సొల్యూషన్స్ ఎండీ పవన్ సచ్ దేవా, క్రౌడ్ స్ట్రైక్ వైస్ ప్రెసిడెంట్ రాజేష్ మీనన్, ప్రముఖ నటి, రచయిత్రి మందిరాబేడీ, ఫీస్టా 2026 ఆర్గనైజింగ్ కమిటీ ప్రతినిధులు హరికృష్ణ, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్ కోసం మినీ సీవరేజ్ మాస్టర్ ప్లాన్

- భవిష్యత్ సీవరేజ్ అవసరాలకు తగ్గట్లుగా ప్రణాళిక రూపొందించాలి
- నానక్ రాం గూడ, ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్ ప్రాంతాల్లో పర్యటన
- ముఖ్యమంత్రి ఆదేశాలతో ఎండీ అధికారులతో కలిసి పరిశీలన

హైదరాబాద్ జనవరి 30 భారతీయ వెలుగు

శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నానక్ రాం గూడ, ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్ ప్రాంతంలో సీవరేజ్ సిస్టమ్ ను మెరుగుపరచడానికి, ట్రంక్ మెయిన్లను అభివృద్ధి చేయడానికి మినీ సీవరేజ్ మాస్టర్ ప్లాన్ రూపొందించాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో గచ్చిబౌలి, నానక్ రాం గూడ, ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్ ప్రాంతాలను ఎండీ అధికారులతో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా.. అధికారులతో ఈ ప్రాంతాల్లో ప్రస్తుతానికి ఉత్పన్నం అవుతున్న మురుగు, ఇప్పటివరకు ఉన్న సీవరేజ్ లైన్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తు అవసరాలను బట్టి సీవరేజ్ లైన్లను, ట్రంక్ మెయిన్ల అభివృద్ధికి మినీ సీవరేజ్ ప్లాన్ లను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఇప్పటికే ఈ ప్రాంతంలో ఉన్న నాలాలు, వాననీటి కాలువలు, ట్రంక్ మెయిన్ల వివరాలను సేకరించి అధ్యయనం చేయాలని సూచించారు.

అలాగే, మూసీ , ఇతర సమీప చెరువుల్లో మురుగు చేరి కలుషితం కాకుండా వర్షపు నీటి కాలువలనుంచి మురుగునీటి పైపు లైన్లను వేరుచేసి 2047 మాస్టర్ ప్లాన్ ఆధారంగా సీవరేజ్ ట్రంక్ మెయిన్లు, సబ్ సీవరేజ్ లైన్ల నిర్మాణంకోసం ప్రతిపాదనను సమర్పించాలని అన్నారు.

దీనికై ఓ అండ్ ఎం, ఎస్టీపీ విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు.



దీంతోపాటు నానక్ రాం గూడ ఎస్టీపీ క్యాచ్ మెంట్ ప్రాంతాల్లో ఉత్పన్నమయ్యే మురుగును అంచనావేసి భవిష్యత్తు అవసరాల దృష్ట్యా ఎస్టీపీ సామర్థ్యాన్ని పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎస్టీపీ విభాగ అధికారులకు సూచించారు.

గచ్చిబౌలి నుంచి కోకపేట్ పరిసర ప్రాంతాల్లో ఉత్పన్నం అవుతున్న మురుగును కోకాపేట ఎస్టీపీకి తరలించి.. శుద్ధి చేయడానికి సీవర్ ట్రంక్ మెయిన్ నిర్మాణం కోసం ప్రతిపాదనలు సమర్పించాలి అధికారులను కోరారు. అలాగే కోకపేట్ దిగువనున్న ప్రాంతాలోని మురుగును సమీపంలోని చిత్రపురి, ఇబ్రహీం చెరువు ఎస్టీపీకి మళ్ళించడానికి ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు.

అంతకుముందు నానక్ రాం గూడలోని 4.5 ఎమ్మెల్డీల సామర్థ్యం కలిగిన ఎస్టీపీని సందర్శించారు. మురుగుశుద్ధి ప్రక్రియను పరిశీలించిన ఎండీ..ఎస్టీపీ సామర్థ్యం, శుద్ధి నీటి నాణ్యత తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమీప ప్రాంతాల్లోని ఉత్పన్నమయ్యే మురుగును ఈ ఎస్టీపీలో శుద్ధి చేసే సామర్థ్యం ఉందా..? లేకుంటే సామర్థ్యం పెంచడానికి, కొత్త ఎస్టీపీ నిర్మించడానికి సాధ్యసాధ్యాలను అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు.

ఎస్టీపీ కార్యాలయం సందర్శించిన ఎండీ అన్నీ ఎస్టీపీల మురుగుశుద్ధి వివరాలను, గణాంకాలను ఎప్పటికప్పుడు నమోదుచేయడానికి ప్రత్యేకమైన యాప్ ను రూపొందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. దీనివల్ల ఎక్కడినుంచి అయినా వివరాలను తెలుసుకునే వెసులుబాటు ఉంటుందని అన్నారు.

నానక్ రాంగూడ ఎస్టీపీలో శుద్ధి చేసిన నీటిని గోల్ఫ్ కోర్టులో వినియోగించే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అందుకు ఓఆర్ఆర్ వెంట శుద్ధి చేసిన నీటిని సరఫరా చేయడానికి పైప్ లైన్ నిర్మించడానికి డీపీఆర్ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ పైప్ లైన్ తో ఓఆర్ఆర్ చుట్టూ ఉన్న గార్డెనింగ్ కి శుద్ధి చేసిన నీటిని సరఫరా చేయడానికి సంబంధించిన అధికారులతో మాట్లాడాలని చెప్పారు.

ఈ కార్యక్రమంలో సీజీఎం పద్మజ, జీఎం ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మార్చి 01లోపు ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ దరఖాస్తు సమర్పించాలి... జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సంగీత

పెద్దపల్లి, జనవరి -30: భారతీయ వెలుగు



మార్చి 01 లోపు ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ దరఖాస్తు సమర్పించాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సంగీత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ డ ఎయిడెడ్ పాఠశాలలోని గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు 5వ తరగతి నుండి 8వ తరగతి వరకు న్యూ స్కీం పథకం క్రింద, 9 నుంచి 10వతరగతి వరకు రాజీవ్ విద్యా దీవెన పథకము క్రింద గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు ప్రి-మెట్రిక్ స్కాలర్షిప్ ఈ-పాస్ లాగిన్ లో మార్చి 01 లోపు రిజిస్ట్రేషన్ చేసి హార్డ్ కాపీలను జిల్లా గిరిజన అభివృద్ధి ఆధికారి కార్యాలయం కరీంనగర్ గారికి త్వరితగతిన సమర్పించాలని, ఇతర వివరాలకు 9502664044 ఫోన్ నెంబర్ నందు సంప్రదించ గలరని గిరిజన అభివృద్ధి అధికారి

ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## గోదావరి పుష్కరాల ఏర్పాట్లకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి..... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**2027 గోదావరి నది పుష్కరాల ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి జనవరి- 30: భారతీయ వెలుగు



గోదావరి పుష్కరాల ఏర్పాట్లకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.

శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని లోని ఆర్డీఓ కార్యాలయంలో 2027 గోదావరి నది పుష్కరాల ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, 2027 జూన్ 26 నుంచి 2027 జూలై 7 వరకు గోదావరి నదికి 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే మహా పుష్కరాలు జరుగుతాయని, దీనికి సంబంధించి మన జిల్లాలో భక్తులు పుణ్యస్నానాలు చేసేందుకు అవసరమైన ఘాట్ నిర్మాణం, రోడ్డు విస్తరణ, లైటింగ్, ఇతర ఏర్పాట్లు, ఆలయాల అభివృద్ధి కు ప్రతిపాదనలు తయారు చేసి వీలైనంత త్వరగా సమర్పించాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, ఈఈ ఆర్ అండ్ బి భావ్ సింగ్, ఈఈ మిషన్ భగీరథ ఇంట్రా శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

## ప్రభుత్వ స్వాదార్ హోమ్ ను సందర్శించిన సీనియర్ సివిల్ జడ్జి



కరీంనగర్ జనవరి 30 భారతీయ వెలుగు

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలకు అనుగుణంగా, గౌరవనీయులు కె . రాణి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇంచార్జి కార్యదర్శి గారు స్వాదార్ హోమ్ ను సందర్శించారు, విద్యార్థి దశలో ఎటువంటి లైంగిక వేధింపులకు గురైన కూడా తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు లేదా మిత్రులకు తెలియజేయాలని విద్యార్థి దశలో ఎటువంటి చెడు అలవాటులకు లోనై బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని కోరారు. చిన్నతనం నుండి చదువుపై ఆసక్తి కనపరచాలని ఇతర అలవాట్లకు లోను కావద్దని తెలియజేశారు. ఆహార పదార్థాలను నిలువచేసే గదులను తనిఖీ చేశారు ఆహార పదార్థాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు, ఎలాంటి న్యాయపరమైన లేదా న్యాయ సేవ అవసరమైన సంప్రదించవలసిందిగా నిర్వాహకులను ఆదేశించారు, ఈ సందర్భంగా స్వాధార్ హోమ్ లో పండ్ల పంపిణీ చేశారు.

# ఎస్సీ వర్గాల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి..

- వారి జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడేలా చర్యలు తీసుకోండి
- క్షేత్ర స్థాయి పర్యవేక్షణ మరింత పెంచాలి.
- జాతీయ ఎస్సీ కమిషన్ కార్యదర్శి గూడె శ్రీనివాస్
- జిల్లాలో ఎస్సీ వర్గాల సంక్షేమంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, వారి జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడేలా సమగ్ర చర్యలు తీసుకోవాలని జాతీయ ఎస్సీ కమిషన్ కార్యదర్శి గూడె శ్రీనివాస్ ఆదేశించారు.

కరీంనగర్ జనవరి 30 భారతీయ వెలుగు

జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం కరీంనగర్?కు వచ్చిన ఆయన ఆర్ అండ్ బి అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్?తో పాటు సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా



జిల్లాలో ఎస్సీ వర్గాల సంక్షేమానికి అమలవుతున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై సమగ్రంగా చర్చించారు. ఎస్సీలపై జరుగుతున్న వివక్ష, అణచివేత ఘటనలపై ఫిర్యాదు వచ్చిన వెంటనే అధికారులు స్పందించాలని ఆయన సూచించారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో వేగవంతమైన విచారణ చేపట్టి బాధితులకు తక్షణ సహాయం అందేలా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు.గ్రామ స్థాయి వరకు సంక్షేమ పథకాలు అర్హులైన అందేలా చర్యలు తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ మరింత పెంచాలని సూచించారు. ఎస్సీ వర్గాల విద్యా ప్రగతి, ఆర్థిక సాధికారత, జీవన ప్రమాణాల మెరుగుదలే లక్ష్యంగా ప్రభుత్వ పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ఎస్సీ సంక్షేమ శాఖ ద్వారా అమలవుతున్న విద్య, ఉపాధి, గృహనిర్మాణం, ఆరోగ్యం, సామాజిక భద్రత పథకాల అమలు తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్కాలర్?షిప్?ల పంపిణీ, హాస్టళ్ల వసతులు, స్వయం ఉపాధి యూనిట్లు, ఆర్థిక సహాయం, భూ సమస్యలపై ప్రత్యేకంగా వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జిల్లాలో ఎస్సీ--ఎస్టీల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అట్రాసిటీ కేసులపై తరచూ సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ విచారణ వేగవంతం అయ్యేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఎస్సీ--ఎస్టీల ఆర్థిక అభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని వివరించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు జాతీయ ఎస్సీ కమిషన్ కార్యదర్శి గూడె శ్రీనివాస్?కు ఘన స్వాగతం పలికారు. ఈ సమావేశంలో జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ సునీల్ కుమార్ బాబు, ఆర్డీవో కె మహేశ్వర్, అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఎస్సీ సంక్షేమ శాఖ ఉపసంచాలకులు నాగైలేశ్వర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అనిల్ ప్రకాష్, ఏసీపీ వెంకటస్వామి సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తార్నాక స్ట్రీట్ నంబర్--1లో రూ.27 లక్షల వ్యయంతో నూతన ఆర్ఎంసీ రోడ్డు పనులకు శంకుస్థాపన...



హైదరాబాద్, జనవరి 30: భారతీయ వెలుగు

గ్రేటర్ హైదరాబాద్ నగర పరిధిలోని తార్నాక డివిజన్ స్ట్రీట్ నంబర్--1, జనరలేట్ లేన్‌లో నూతనంగా నిర్మించనున్న ఆర్ఎంసీ (రెయిన్‌ఫోర్స్‌డ్ మెటల్ కాంక్రీట్) రోడ్డు పనులకు శుక్రవారం ఘనంగా శంకుస్థాపన జరిగింది. సుమారు 182 మీటర్ల పొడవుతో, రూ.27 లక్షల వ్యయంతో చేపట్టనున్న ఈ రోడ్డు అభివృద్ధి పనులను గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలత శోభన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిటీయూసీ జాతీయ అధ్యక్షులు శ్రీ మోతే శోభన్ రెడ్డి, తెలంగాణ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరామ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. స్థానిక ప్రజల దీర్ఘకాలిక సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఈ రోడ్డు పనులను చేపట్టినట్లు డిప్యూటీ మేయర్ తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ, నగరంలో మౌలిక వసతుల అభివృద్ధే లక్ష్యంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ముందుకు సాగుతోందని అన్నారు. నాణ్యమైన రహదారుల నిర్మాణం ద్వారా వాహనదారులు, స్థానిక నివాసితులకు సౌకర్యవంతమైన రాకపోకలు అందించడమే ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. వర్షాకాలంలో నీరు నిల్వ ఉండకుండా, దీర్ఘకాలిక మన్నిక కలిగిన ఆర్ఎంసీ రోడ్లను నిర్మిస్తున్నామని స్పష్టం చేశారు. స్థానిక ప్రజలు ఈ రోడ్డు నిర్మాణంతో తమ సమస్యలు పరిష్కారమవుతాయని హర్షం వ్యక్తం చేస్తూ ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చర్లపల్లి రైల్వే స్టేషన్ను తనిఖీచేసిన

- దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ

హైదరాబాద్ జనవరి 30 భారతీయ వెలుగు

స్టేషన్‌లో కొత్త రన్నింగ్ రూమ్ మరియు క్రూ బుకింగ్ లాబీని జనరల్ మేనేజర్ ప్రారంభించారు.దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సికింద్రాబాద్ డివిజన్‌లోని చర్లపల్లి రైల్వే స్టేషన్‌ను శుక్రవారం తనిఖీ చేశారు. ఈ తనిఖీలో ఆయనతో పాటు సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ డాక్టర్ ఆర్.గోపాలకృష్ణన్ ఇతర సీనియర్ అధికారులు కూడా ఉన్నారు.రైలు అనుసంధానాన్ని మెరుగుపరచడం, ఆధునిక ప్రయాణీకుల సౌకర్యాలను అందించడం సికింద్రాబాద్, హైదరాబాద్, కాచిగూడ స్టేషన్లలో రద్దీని తగ్గించడం లక్ష్యంగా, హైదరాబాద్ జంట నగరాలలో చర్లపల్లి స్టేషన్‌ను ఇటీవల రూ. 413 కోట్ల వ్యయంతో కొత్త టెర్మినల్ స్టేషన్‌గా అభివృద్ధి చేయబడింది. దీనిలో భాగంగా, కొత్తగా అభివృద్ధి చేసిన చర్లపల్లి టెర్మినల్‌లో పలు రైళ్లకు ఆగే సౌకర్యం



కల్పించబడింది. చర్లపల్లి రైల్వే టెర్మినల్‌లో లోకో పైలట్లు, అసిస్టెంట్ లోకో పైలట్లు మరియు ట్రైన్ మేనేజర్లు మొదలైన రైలు నడిపే సిబ్బందికి రైళ్ల నిర్వహణలో ఏర్పడే అవసరాలను తీర్చడానికి, కొత్త రన్నింగ్ రూమ్ మరియు క్రూ లాబీ సౌకర్యాలు కల్పించబడ్డాయి. ఇందుకుగాను దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ ఈరోజు కొత్త రన్నింగ్ రూమ్ మరియు క్రూ లాబీని ప్రారంభించారు. జనరల్ మేనేజర్ కొత్త రన్నింగ్ రూమ్‌లో అందించిన కంప్యూటరైజ్డ్ బెడ్ ఆక్యుపేషన్, మహిళా సిబ్బందికి ఏర్పాటు చేసిన ప్రత్యేక వసతి, ఎయిర్ కండిషనింగ్, యోగా మరియు ధ్యానం కోసం నిర్మించిన గదులు, మాడ్యులర్ కిచెన్, ఆర్.ఓ ప్లాంట్లు, సిసిటివి నిఘా వంటి సౌకర్యాలను పరిశీలించారు. క్రూ లాబీలోని క్రూ మేనేజ్‌మెంట్ సిస్టమ్, వంటగది మరియు సీటింగ్ ఏర్పాట్లు వంటి సౌకర్యాలను కూడా ఆయన సమీక్షించారు. సంజయ్ కుమార్ శ్రీవాస్తవ చర్లపల్లి స్టేషన్‌లోని ఐ.ఓ.ఎచ్ (ఇంటర్మీడియట్ ఓవర్‌హాలింగ్ షెడ్)ను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఆయన కోచ్ నిర్వహణ సౌకర్యాలను సమీక్షించారు మరియు అధికారులతో భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలపై చర్చించారు. జనరల్ మేనేజర్ షెడ్‌లో ఉన్న ఖాళీ అమృత్ భారత్ రైలు రేక్‌ను తనిఖీ చేసి, కోచ్‌లలో అందించిన కొత్త సౌకర్యాలను సమీక్షించారు. చర్లపల్లి టెర్మినల్‌లోని ప్లాట్‌ఫామ్ నంబర్ 1లో ప్రతిపాదిత కొత్త ఎంట్రీ అలైన్‌మెంట్ మరియు అప్రోచ్‌ను శ్రీ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ పరిశీలించారు. జనరల్ మేనేజర్ సుస్థిరత మరియు పర్యావరణహిత భవిష్యత్తు కోసం రన్నింగ్ రూమ్ వద్ద మొక్కలు నాటారు.

## సబ్ జైలు, పరాకలను సందర్శించిన డీజీ ప్రిజన్స్ కారెక్షనల్ సర్వీసెస్

హైదరాబాద్ జనవరి 30 భారతీయ వెలుగు




డీజీ ప్రిజన్స్ ః కారెక్షనల్ సర్వీసెస్ డా. సౌమ్య మిశ్రా ఐపీఎస్ శుక్రవారం సబ్ జైలు, పరాకలను సందర్శించారు. ఈ సందర్భంగా జైలు ప్రాంగణాన్ని సమగ్రంగా పరిశీలించి, ఖైదీలకు అందుతున్న వసతులు, సౌకర్యాలపై సమీక్ష నిర్వహించారు. ఖైదీలతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సంక్షేమం, జీవన పరిస్థితులు, పునరావాస చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఖైదీలను మానవీయంగా చూడటం, సంస్కరణాత్మక విధానాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని ఆమె ఈ సందర్భంగా సూచించారు.అనంతరం సబ్ జైలు, పరాకలలో పదవీ విరమణ ఫెలిసిటేషన్ కార్యక్రమం నిర్వహించారు. 31 జనవరి 2026న సూపర్‌అన్న్యుయేషన్ వయస్సు పూర్తి చేసుకుని పదవీ విరమణ చేయనున్న గడ్డం దైనమ్మ, అసిస్టెంట్ డిప్యూటీ జైలర్ గారి సేవలను ఈ సందర్భంగా ఘనంగా స్మరించుకున్నారు.ఈ కార్యక్రమానికి డీజీ ప్రిజన్స్ ః కారెక్షనల్ సర్వీసెస్ డా. సౌమ్య మిశ్రా ఐపీఎస్ వరంగల్ రేంజ్ డీఐజీ ఆఫ్ ప్రిజన్స్ ఎం. సంపత్ గారు, వరంగల్ డీఎస్జేఓ పి. వెంకటేశ్వర స్వామి , సబ్ జైలు, పరాకల సూపరింటెండెంట్ ఎన్. ప్రభాకర్ ఇతర కారాగార శాఖ అధికారులు, సిబ్బంది, అలాగే పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగి కుటుంబ సభ్యులు హాజరయ్యారు.ఈ సందర్భంగా డా. సౌమ్య మిశ్రా ఐపీఎస్ మాట్లాడుతూ, గడ్డం దైనమ్మ గారి నిష్కలంకమైన సేవలు, శాఖ పట్ల చూపిన నిజాయితీ, అంకితభావాన్ని ప్రశంసించారు. సేవలకు గుర్తింపుగా ఉద్యోగుల నెలవారీ విరాళాలతో కూడిన వెల్ఫేర్ ఫండ్ నుంచి చెక్కును పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగికి అందజేశారు.దీనికి స్పందించిన గడ్డం దైనమ్మ తనకు అందించిన గౌరవం, ఆదరణకు శాఖాధికారులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఆమె కుటుంబ సభ్యులు కూడా ఈ సందర్భంగా తమకు కలిగిన గౌరవానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం ఆమె దీర్ఘకాలిక, అంకితభావంతో కూడిన సేవలకు తగిన గౌరవంగా నిలిచిందని, ఇతర సిబ్బందికి వృత్తి నైపుణ్యం, నైతిక విలువలు, అంకితభావంతో విధులు నిర్వహించేందుకు ఇది ప్రేరణగా నిలిచిందని అధికారులు పేర్కొన్నారు.

# నగర వీధుల నుంచి ఐఐటీ కలల దాకా

**--కమిషనర్ ప్రత్యేక చొరవతో పారిశుద్ధ్య కార్మికుల పిల్లలకు తొలిసారి ఈ నెల 31 న ప్రత్యేక ఐఐటీ హైదరాబాద్ ఎక్స్‌పోజర్ విజిట్**

**-- పారిశుద్ధ్య కార్మికుల పిల్లలకు కొత్త దిశ చూపుతున్న జిహెచ్ఎంసీ**

హైదరాబాద్, జనవరి 30, భారతీయ వెలుగు :

కమిషనర్ ఆర్ వి కర్ణన్ ప్రత్యేక చొరవతో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నగర పారిశుద్ధ్య కార్మికుల పిల్లల జీవితాల్లో ఆశల దీపం వెలిగించే వినూత్న కార్యక్రమానికి తొలిసారి శ్రీకారం చుట్టింది. దేశంలోని ప్రతిష్టాత్మక విద్యా సంస్థలలో ఒకటైన ఐఐటీ హైదరాబాద్ ద్వారాలు ఈ పిల్లల కోసం తెరవడం ద్వారా, వారికి కేవలం క్యాంపస్ పర్యటన మాత్రమే కాకుండా, ఆశలు, అవకాశాలు, అపారమైన భవిష్యత్తుకు దారి చూపే అనుభవాన్ని జిహెచ్ఎంసీ కల్పిస్తోంది.జనవరి 31, 2026న నిర్వహించనున్న ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిహెచ్ఎంసీ పరిధిలోని వివిధ సర్కిళ్ల నుంచి ఎంపికైన పారిశుద్ధ్య కార్మికుల పిల్లలు ఈ ప్రత్యేక ఎక్స్‌పోజర్ విజిట్‌లో పాల్గొననున్నారు. ఇది కేవలం ఫీల్డ్ విజిట్ మాత్రమే కాకుండా, నగరాన్ని నిశ్శబ్దంగా నిలబెట్టే కుటుంబాల పిల్లల మనసుల్లో పెద్ద కలలకు బీజం వేసే కార్యక్రమంగా నిలవనుంది.ప్రతిరోజూ తెల్లవారుజామునే లేచి హైదరాబాద్‌ను శుభ్రంగా ఉంచే కుటుంబాలకు ఈ పర్యటన ద్వారా ఒక గట్టి సందేశం జిహెచ్ఎంసి పంపనుంది. పారిశుద్ధ్య కార్మికుల పిల్లల కలలు కూడా ముఖ్యమే,

సంకల్పం, సాధన వారి కలలను సాకారం చేసుకోవచ్చు అని చాటిచెప్పే ప్రయత్నమిది. ఐఐటీ అధ్యాపకులు, విద్యార్థులతో పరస్పర చర్య, అకడమిక్ భవనాలు, గ్రంథాలయాలు, ఇన్నోవేషన్ సెంటర్ల సందర్శన, ప్రేరణాత్మక సమావేశాల ద్వారా ఈ పిల్లలకు ఒక ప్రపంచ స్థాయి విద్యా వాతావరణాన్ని పరిచయం చేయనున్నారు. చాలా మంది పిల్లలకు ఇది తొలిసారి ప్రపంచ స్థాయి విద్యా సంస్థను చూడనున్న అనుభవం కావడం విశేషం ఇది వారి ఊహలను ప్రేరణగా మార్చే క్షణంగా నిలవనుంది.

ఈ కార్యక్రమాన్ని ఐఐటీ హైదరాబాద్‌లోని ఈ-సెల్ సహకారంతో నిర్వహిస్తున్నట్లు జీహెచ్ఎంసీ నిర్వహిస్తుంది.

రవాణా, భోజనం, భద్రత, మార్గదర్శక సహాయం వంటి అన్ని ఏర్పాట్లు ప్రత్యేకంగా చేపట్టి, ప్రతి పిల్లవాడికి ఆత్మవిశ్వాసం కలిగేలా, విలువైన అతిథులుగా భావించేలా చర్యలు తీసుకుంటున్నారు.ఈ కార్యక్రమం నగర శుభ్రత కేవలం వీధులు శుభ్రంగా ఉండడమే కాకుండా, విద్య, ఆశ, సామాజిక ఎదుగుదలకు అడ్డంకులు తొలగించడమే నిజమైన స్వచ్ఛత అనే సందేశాన్ని బలంగా తెలియజేస్తోంది.

హృదయాన్ని హత్తుకునే ఈ కార్యక్రమం ద్వారా జిహెచ్ఎంసీ కేవలం శుభ్రమైన నగరాన్ని మాత్రమే కాదు . ప్రతి చిన్నారికి ప్రకాశవంతమైన భవిష్యత్తును నిర్మిస్తోంది.

"హైదరాబాద్‌కు పారిశుద్ధ్య కార్మికులే వెన్నెముక. ఈ కార్యక్రమం ద్వారా వారి పిల్లలకు వారి భవిష్యత్తు కూడా ఎవరి కంటే తక్కువ కాదని చెప్పాలనుకుంటున్నాం. ఈ ఎక్స్‌పోజర్ విజిట్ చిన్నదైనప్పటికీ, వారు తమపై నమ్మకం పెంచుకుని, పరిమితులు లేకుండా కలలు కనేందుకు దోహదపడే కీలక అడుగు."

## నేత్రాలయ వైద్య శిబిరం

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 30 భారతీయ వెలుగు



నార్సింగ్ సర్కిల్ పరిధిలోగల మణికొండ లో సిలికాన్ ల్యాబ్స్ వారి ఆధ్వర్యంలో పారిశుద్ధ సిబ్బందికి శుక్రవారం నేత్రాలయ వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్య అతిథిగా నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ టీ కృష్ణమోహన్ రెడ్డి గారు ప్రారంభించడం జరిగింది. అతిధులుగా డా×× కె.ఎస్.రవి గారు వైద్య అధికారి గారు నార్సింగి సర్కిల్, ముకేశ్ చోప్రా గారు సీనియర్ డైరెక్టర్ సిలికాన్ లాబ్స్ ,ఎన్ వెంకటేష్ గారు సీనియర్ డైరెక్టర్ సిలికాన్ లాబ్స్ , మరియు వాలెంటీర్స్ గా సిలికాన్ లాబ్స్ ఉద్యోగులు మరియు అనుభూతి వెల్ఫేర్ ఫౌండేషన్ సభ్యులు హాజరు కావడం జరిగింది.

## కస్తూరిబా పాఠశాలను పరిశీలించిన డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి పొన్నం ప్రభాకర్

- విద్యార్థినీలతో కలిసి భోజనం, వసతి సౌకర్యాలపై ఆరా

హైదరాబాద్ జనవరి 30 భారతీయ వెలుగు

రంగారెడ్డి జిల్లా మొగిలిగిద్ద ప్రభుత్వ పాఠశాల 150 వసంతాల కార్యక్రమానికి హాజరైన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ అకస్మాత్తుగా స్థానికంగా ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల వసతిగృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో, వసతి గృహంలో ఉన్న సౌకర్యాల గురించి విద్యార్థినీలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినీలతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విద్యార్థినీలతో మాట్లాడుతూ ఏ క్లాస్ చదువుతున్నారు, పాఠశాల ఎలా ఉంది, భోజన వసతులు ఎలా ఉన్నాయి, ఈ లక్ష్యంతో ప్రస్తుతం పాఠశాలలో చదువుకుంటున్నారు, పెద్దయ్యాక ఏం చేయాలనుకుంటున్నారు, ఆ కోరికను సాధించేందుకు ఎలాంటి ప్రణాళికలు మీ వద్ద ఉన్నాయి అంటూ డిప్యూటీ సీఎం విద్యార్థినిలను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహంలో బోధన, బోధ నేతర అంశాలపై నిర్వాహకులను ప్రశ్నించి పలు విషయాలు ఆరా తీశారు.



భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
శనివారం జనవరి 31, 2026

## ఐపీఎస్ అధికారిపై కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలను ఖండించిన ఖలీద్ సైఫుల్లా, సయ్యద్ నిజాముద్దీన్

**హైదరాబాద్, జనవరి 30: భారతీయ వెలుగు**
హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ ఖలీద్ సైఫుల్లా మరియు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధికార ప్రతినిధి సయ్యద్ నిజాముద్దీన్ కలిసి, విధుల్లో ఉన్న ఐపీఎస్ అధికారిపై బీఆర్?ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఆ ఆరోపణలు ఆధారహీనమైనవని, బాధ్యతారాహిత్యంగా ఉన్నాయని, సివిల్ సర్వీసుల గౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని వారు పేర్కొన్నారు. శుక్రవారం విడుదల చేసిన మీడియా ప్రకటనలో, ప్రజా శాంతి పరిరక్షణ కోసం విధులు నిర్వహిస్తున్న అధికారిపై ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం అత్యంత విచారకరమని అన్నారు. అధికారిక పోలీస్ వ్యవహారాల్లో మతపరమైన సంకేతాలు చేర్చడం పూర్తిగా అంగీకారయోగ్యం కాదని, ఇది లౌకికత్వం మరియు సమానత్వం అనే రాజ్యాంగ సూత్రాలకు విరుద్ధమని స్పష్టం చేశారు. తన కుటుంబ వివాదాల నుంచి దృష్టి మళ్లించేందుకు కౌశిక్ రెడ్డి ఈ ప్రయత్నం చేస్తున్నారని వారు ఆరోపించారు. ఇప్పటికే ఈ విషయం కోర్టుకు చేరిందని తెలిపారు. కౌశిక్ రెడ్డి కుటుంబ సభ్యులే న్యాయస్థానాన్ని ఆశ్రయించి, గత ఐదు దశాబ్దాలుగా జాతర శాంతియుతంగా జరుగుతోందని, ఈ ఏడాది స్వర్ణోత్సవం అని పేర్కొన్నారని చెప్పారు. అనవసర జోక్యం వల్ల అవాంఛనీయ పరిస్థితులు ఏర్పడవచ్చని తెలిసినా, జాతర క్రెడిట్ తనకే రావాలనే ఉద్దేశంతో కౌశిక్ రెడ్డి గందరగోళం సృష్టించి, అనంతరం పోలీసులపై నిందలు మోపారని అన్నారు. చట్టపాలనను గౌరవించకుండా, తన పదవిని మరియు ప్రోటోకాల్?ను వ్యక్తిగత అజెండాకు వినియోగించుకుని, విధులు నిర్వహిస్తున్న అధికారులపై తప్పుడు ఆరోపణలు చేశారని విమర్శించారు. ఇటువంటి ప్రవర్తన చట్ట ఉల్లంఘనతో పాటు ప్రజాస్వామ్య మర్యాదలకు విరుద్ధమని పేర్కొన్నారు. నిజాయితీగా పనిచేసే అధికారుల పక్షాన కాంగ్రెస్ పార్టీ గట్టిగా నిలుస్తుందని, రాజకీయ కారణాలతో అధికారులను బెదిరించే, అపకీర్తిపాలు చేసే లేదా మనోధైర్యం దెబ్బతీసే ప్రయత్నాలను సహించబోమని తెలిపారు. ప్రజాప్రతినిధులు మరింత బాధ్యతతో వ్యవహరించి ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని సూచించారు. ఐపీఎస్ అధికారి మరియు పోలీస్ విభాగానికి కౌశిక్ రెడ్డి వెంటనే, షరతులు లేని బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే సంబంధిత అధికారులు ఈ ఘటనను పరిగణనలోకి తీసుకుని, భవిష్యత్తులో ఇలాంటి ప్రవర్తన పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. తెలంగాణకు బలమైన పరిపాలనా సంప్రదాయం ఉందని, సంస్థల స్వతంత్రత మరియు గౌరవాన్ని కాపాడటం మంచి పాలనకు అత్యంత అవసరమని అన్నారు. నిర్లక్ష్య వ్యాఖ్యలు, వ్యక్తిగత దాడులు ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసి, ప్రజల అసలు సమస్యల నుంచి దృష్టి మళ్లిస్తాయని హెచ్చరించారు. సామాజిక సౌహార్దాన్ని భంగం చేసే లేదా సంస్థల విశ్వసనీయతను దెబ్బతీసే వ్యాఖ్యలకు దూరంగా ఉండాలని అన్ని రాజకీయ ప్రతినిధులను కాంగ్రెస్ నేతలు కోరారు. ప్రజాజీవితంలో ఉన్న ప్రతి ఒక్కరికీ బాధ్యత మరియు రాజ్యాంగ క్రమశిక్షణ సమానంగా వర్తించాలని స్పష్టం చేశారు.

## ప్రత్యేక పోలీసు అధికారుల (డ్రైవర్లు) నియామక నోటీసు

**హైదరాబాద్ జనవరి 30 భారతీయ వెలుగు**
తెలంగాణ ఈగిల్లో 22 ప్రత్యేక పోలీసు అధికారులు (డ్రైవర్లు) తాత్కాలిక ప్రాతిపదికన నియామకానికి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయి. అర్హత కలిగిన అభ్యర్థులు ఎక్స్-సర్వీస్‌మెన్, ఎక్స్-పారా మిలిటరీ ఫోర్సెస్ మరియు తెలంగాణ రాష్ట్రానికి చెందిన రిటైర్డ్ పోలీసు సిబ్బంది.

**అర్హత నిబంధనలు:**
1.ఎక్స్-సర్వీస్‌మెన్ & ఎక్స్-పారా మిలిటరీ ఫోర్సెస్ -- తెలంగాణ రాష్ట్రానికి చెందినవారు కావడం మంచిది.
2.రిటైర్డ్ పోలీసు సిబ్బంది -- తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన ఆధార్, ఓటర్ ఐడి, డ్రైవింగ్ లైసెన్స్ వంటి నివాస ధృవీకరణ పత్రాలు కలిగి ఉండాలి.
3.వయో పరిమితి -- ఎక్స్-సర్వీస్‌మెన్ మరియు ఎక్స్-పారా మిలిటరీ సిబ్బంది 31.01.2026 నాటికి 58 సంవత్సరాల లోపు ఉండాలి. గత రెండు (2) సంవత్సరాలలో రిటైర్ అయినవారు మాత్రమే అర్హులు.
4.గౌరవ వేతనం -- నెలకు 26,000. సెలవు హక్కు లేదు; అవసరమైతే సెలవు ఇవ్వబడుతుంది కానీ ఆ కాలానికి గౌరవ వేతనం చెల్లించబడదు.
5.తరలించవలసిన పత్రాలు (మూలాలు ం స్వయంగా ధృవీకరించిన ప్రతులు):
డిశ్చార్జ్ బుక్ / సర్టిఫికేట్ / రిటైర్మెంట్ ఆర్డర్
ఆధార్ కార్డు & పాన్ కార్డు
చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ (హెచ్‌ఎంవీ/ఎల్‌ఎంవీ)
మూడు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు
దరఖాస్తు విధానం:
అభ్యర్థులు వ్యక్తిగతంగా ఈ చిరునామాకు దరఖాస్తు చేయాలి:
డైరెక్టర్, తెలంగాణ ఈగిల్, టవర్-బి, 12వ అంతస్తు, ఐసీసీసీ బిల్డింగ్, రోడ్ నం. 12, బంజారా హిల్స్, జగన్నాథ స్వామి ఆలయం పక్కన, హైదరాబాద్.
దరఖాస్తుల చివరి తేదీ: 04.02.2026 (సాయంత్రం 05:00 గంటల వరకు)
నోడల్ అధికారి: కె. దీపక్ చంద్ర, డీఎస్పీ : 8712661707

## బీఆర్ఎస్ కు మరో షాక్...

- **బీజేపీలో చేరిన బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్**
- **35వ వార్డు కార్పొరేటర్ సాధవేని శ్రీనివాస్, బండి ప్రశాంత్ లను బీజేపీలోకి ఆహ్వానించిన కేంద్ర మంత్రి**
- **బీఆర్ఎస్ కు చెందిన పలువురు నేతలు బీజేపీలో చేరిక**

**కరీంనగర్ జనవరి 30 భారతీయ వెలుగు**
బీఆర్ఎస్ పార్టీకి మరో షాక్. బీఆర్ఎస్ సీనియర్ నేత, 35వ వార్డు కార్పొరేటర్ సాధవేని శ్రీనివాస్ బీఆర్ఎస్ కు రాజీనామా చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఆయనతోపాటు కరీంనగర్ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బండి ప్రశాంత్ సైతం కాషాయ కండువా కప్పుకున్నారు. కొద్దిసేపటి క్రితం తమ అనుచరులతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ ను కలిశారు. సంజయ్ సమక్షంలో బీజేపీ రాష్ట్ర



సీనియర్ నాయకులు కోమాల అంజనేయులు వారికి కాషాయ కండువా కప్పి బీజేపీలోకి సాదరంగా ఆహ్వానించారు. కరీంనగర్ మాజీ మేయర్ సునీల్ రావు, బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు ఓదెలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. బండి సంజయ్ కరీంనగర్ అభివృద్ధి కోసం నయాపైసా తీసుకురాలేదంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆరోపణలను తోసిపుచ్చుతూ కరీంనగర్ కార్పొరేషన్ అభివృద్ధికి కేంద్రం తెచ్చిన నిధుల వివరాలను వెల్లడించారు. కేంద్రం నుండి దాదాపు 1500 కోట్ల రూపాయలకు పైగా నిధులు తెచ్చి కరీంనగర్ ను అభివృద్ధి చేశానని తెలిపారు. కరీంనగర్ కార్పొరేషన్ కళ్లుండి చూడలేని కబోధులు కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలని మండిపడ్డారు. ఎలక్షన్స్ సమయంలో తప్ప కరీంనగర్ ముఖం చూడని నాయకులు తనపై ఆరోపణలు చేస్తే పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. కరీంనగర్ పార్లమెంట్ ప్రజల పక్షాన నేను చేసిన పోరాటాలు, కేంద్రం నుండి ఎన్ని నిధులు తెచ్చానో, ఏయే ప్రాజెక్టులు, పథకాలు తీసుకొచ్చానే ప్రజలకు తెలుసనని పేర్కొన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ తోపాటు మున్సిపాలిటీల్లో మీ కళ్ల ముందు కన్పిస్తున్న ప్రతి పని, జరిగిన అభివృద్ధి కేంద్రం ఇచ్చిన నిధులతోనే జరిగిందనేది ముమ్మాటికీ నిజం. ఎన్నికల ప్రచారంలో పూర్తి వివరాలతో ప్రజలకు ముందుకు వెళతానని స్పష్టం చేశారు.

## బోరుబండ బస్తీ దవాఖాన పరిశీలన

**రోగులకు మెరుగైన వైద్య సేవలు అందాలి.**
**జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి.**



**హైదరాబాద్ జనవరి 30 భారతీయ వెలుగు**
జిల్లాలోని అన్ని బస్తీ దవాఖానాలలో వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందాలని జిల్లా కలెక్టర్ హరిచంద్ర దాసరి వైద్యాధికాలను ఆదేశించారు. శుక్రవారం బోరుబండ వినాయక నగర్ బస్తీ దవాఖాన ను ఆమె పరిశీలించి ఓపిపి విభాగం, మెడికల్ స్టాఫ్ వివరాలు, మందుల నిల్వలు అలాగే ప్రభుత్వం ద్వారా అందించే 57 రకాల ల్యాబ్ టెస్టులను వైద్యాధికారులతో తెలుసున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం వైద్య రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ఆ దిశగా బస్తీ దవాఖానలో వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆమె సూచించారు. ఇంచార్జ్ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు జిల్లాలోని 169 బస్తీ దవఖానాలలో ఈ నెల 29, 30 తేదీలలో జిల్లా అధికారులు తనిఖీలు నిర్వహించి ఆసుపత్రిలో సౌకర్యాలపై నివేదికలు అందించాలని ఆదేశించడంతో జిల్లా అధికారులు ఇప్పటివరకు 145 పై గా ఆసుపత్రులు పరిశీలించి నివేదికలు అందించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. తదుపరి దవాఖానలో పేషెంట్లతో కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రుల్లో టెస్టులు అనంతరం బిపి, షుగర్ తదితర చికిత్సలకు మందులు అందుతున్నాయని పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు.
ఆసుపత్రి లోని ఓపీ విధానం, మెడిసిన్ రిజిస్టర్లు, డాక్టర్స్ హాజరు పట్టికలను కలెక్టర్ పరిశీలించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటి, కార్పొరేటర్ హబీబాసుల్తానా, వైద్యాధికారులు డాక్టర్ మహబూబ్ సుభాన్, డాక్టర్ మురళీధర్, డాక్టర్ ప్రియాంక బస్తీ వాసులు , తదితరులు పాల్గొన్నారు.

## సాధువు ముసుగులో గంజాయి సాగు..

- **685 గంజాయి మొక్కలు స్వాధీనం..**
- **17.741 కేజీల గంజాయి స్వాధీనం.**
- **0.897 గంజాయి మొక్క విత్తనాలు.**
- **రూ. 70 లక్షల గంజాయి స్వాధీనం.**

**హైదరాబాద్ జనవరి 30 భారతీయ వెలుగు**
గుడిలో పూజారి.. గ్రామంతో పాటు చుట్టు పక్కల పది గ్రామాల ప్రజలకు గురువు మహారాజ్‌గా చెలామణి. గుడికి వచ్చె భక్తులకు నాలుగు మంచి మాటలు చెప్పడం, భక్తి భావాన్ని నేర్పించాల్సిన గూరూజీ గంజాయి సాగు, అమ్మకాలు చేస్తూ డీటీఎఫ్ ఎక్సైజ్ సిబ్బందికి పట్టు బడిన ఘటన సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం పంచాగామ్ గ్రామంలో వెలుగులోకి వచ్చింది..ఈ గ్రామంలో పంట చేన్లలోను, పత్తి చేన్లలో గంజాయి సాగు చేసే పరిపాటి. . ఈ గ్రామంలో గంజాయి సాగు చేస్తూ ఉండడంతో ఎక్సైజ్ సిబ్బంది తనీఖీలు నిర్వహించడానికి వెళితే దాడి చేసిన సంఘటనలు ఉన్నాయి. పంచాగామ్ గ్రామం స్థానిక నారాయఖేడ్ ఎమ్మెల్యే స్వంత గ్రామం కావడం కొస మెరుపు. పంచాగామ్ గ్రామంలో గంజాయి సాగు జరుగుతుందనే సమాచారం మేరకు డీటీఎఫ్ సీఐ దుబ్బాక శంకర్, ఎస్సైలు హన్మంత్, అనుదీప్‌లతో పాటు అంజిరెడ్డి, అరుణ జోతి, శివకృష్ణ , రాజేష్‌లు కలిసి దేవాలయం ప్రాంగణంలో బంతిపూల తోటలో గంజాయి మొక్కలను సాగు చేశాడు. చాల కాలంగా గంజాయి సాగు చేస్తూ ప్యాకెట్లుగా తయారు చేసి అమ్మకాలు సాగుచేస్తారనే సమాచారం విచారణలో వెల్లడయ్యింది. పంచాగామ్ గ్రామంలో శుక్రవారం డీటీఎఫ్ ఎక్సైజ్ సిబ్బంది కలిపి జరిపిన దాడిలో 685 గంజాయి మొక్కలు, 17.741 కేజీల గంజాయి, 0.897 గ్రాముల గంజాయి విత్తనాలు, రూ. 30 వేల నగదు, గంజాయిని తూకం వేసి వేయింగ్ మీషన్, గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న గంజాయి విలువ రూ. 70 లక్షల మొక్కలు, గంజాయి ఉంటుందని అంచనా వేశారు. గురువుగా, గుడి పూజారిగా, అవుంటి నర్సియ్య మహారాజ్‌గా చెలమణి అవుతున్న ఈ వ్యక్తి భార్య చనిపోయింది. ఇద్దరు అడ పిల్లలకు పెళ్లిళ్లు చేశాడు. అనంతరం ఒక ఆశ్రమంలో కొంతకాలం ఉండి వచ్చి గ్రామంలోని గుడి పూజారిగా అవతారం ఎత్తాడు. ఇక్కడి వరకు బాగానే ఉన్నా.. పూజ కోసం పూలు పెంచాల్ని స్థలంలో పూల మొక్కలతోపాటు గంజాయి మొక్కలు సాగు సాగు చేస్తూ అదనపు ఆదాయాన్ని అర్జిస్తు ఎక్సైజ్ సిబ్బంది పట్టుబడ్డారు. ఈ కేసులో స్వాధీనం చేసుకున్న గంజాయి మొక్కలు, గంజాయి విత్తనాలను గురూజీగా చెలమణి అవుతున్న నర్సయ్య మహారాజ్‌ను అరెస్టు చేసి నారాయణఖేడ్ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు. గంజాయిని పట్టుకున్న డీటీఎఫ్ సిబ్బందిని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ షానవాజ్‌ఖాసీం, మెదక్ డిప్యూటి కమిషనర్ జె.హరికిషన్, అసిస్టెంట్ కమిషన్ శ్రీనివాసరెడ్డి, ఈఎస్ నవీన్ చంద్రా, ఏఈఎస్ మణెమ్మలు అభినందించారు.

## సమ్మక్క-సారలమ్మ తల్లుల ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి..

**నిలువెత్తు బంగారం సమర్పించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు**

**పెద్దపల్లి జనవరి 30 భారతీయ వెలుగు**
సుల్తానాబాద్ మండలం, గర్రెపల్లి, నీరుకుల్ల,తొగర్రాయి మరియు ఓదెల మండలం, కొలనురు మరియు కాల్వశ్రీరాంపూర్ మండలం, పెగడపల్లి,మీర్జాంపేట మరియు పెద్దపల్లి మండలం, హన్మంతునిపేట గ్రామాల్లో శుక్రవారం రోజున సమ్మక్క, సారలమ్మల జాతర మహోత్సవం సందర్భంగా గద్దెలపై కొలువు తీరిన వనదేవతలకు మొక్కలను చెల్లించుకున్న అనంతరం స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అనంతరం అక్కడే కొలువై ఉన్న గోవిందరాజు, పడిగిద్ద



రాజును ఎమ్మెల్యే విజయరమణ రావు గారు దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు..ముందుగా పలు గ్రామాల్లో అమ్మవార్లకు నిలువెత్తు బంగారాన్ని సమర్పించారు..ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు గారు మాట్లాడుతూ..ఇచ్చిన హామీ మేరకు పెద్దపల్లి నియోజకవర్గంలోని ..నిరుకుల్లా,కొలనూరు మిరజాంపేట,హన్మంతునిపేట నారాయణ పూర్,తరుకల మద్దికుంట,పెద్దరాతపల్లి,పలు గ్రామాల్లో సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం నూతనంగా దాదాపు 8 కోట్ల పై చిలుకు రూపాయల నిధులతో తారు రోడ్లు నిర్మాణం పూర్తి చేయడం జరిగింది అని అన్నారు. ఇచ్చిన మాట నెరవేర్చడమే తప్పా మాట తప్పేది లేదని స్పష్టం చేశారు. సమ్మక్క సారలమ్మ జాతరకు విచ్చేసే భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఆయా గ్రామాలలో అధికారులు మరియు జాతర కమిటీ సభ్యులు మెరుగైన సౌకర్యాలు కల్పించారని అభినందించారు. అలాగే ఆ అమ్మవార్ల ఆశీస్సులతో పెద్దపల్లి నియోజకవర్గం ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని పాడి పంటలతో రైతులందరూ ఆనందంగా ఉండాలని అమ్మవర్లను వేడుకోవడం జరిగిందాని అన్నారు.. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు మరియు ప్రజాప్రతినిధులు, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు యువకులు మరియు గ్రామస్తులు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# 18 వార్డులలో.. కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

- అందరికీ అవకాశాలు రావు, ప్రజాధారణ ఉండి గెలిచే అవకాశం ఉన్న వారికే పార్టీ టికెట్ వస్తుంది
- అవకాశం రాని వారు నిరుత్సాహపడవద్దు, కష్టపడే కార్యకర్తలను పార్టీ కాపాడుకుంటుంది
- ఎలాగైనా ఘనపూర్ మున్సిపాలిటీలో గెలవడానికి ప్రతిపక్ష నాయకులు విశ్వ ప్రయత్నాలు
- ఘనపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలి




**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 30**
మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని అందరం కలిసి కట్టుగా పని చేసి స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పిలుపునిచ్చారు. స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనపూర్ మున్సిపాలిటీ నాయకులు, ఆశవహులు, ఇంచార్జ్ లతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరితో కలిసి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ.. మున్సిపాలిటీ ఎన్నికలను ప్రతీ ఒక్కరూ ప్రతి ష్టాత్మకంగా తీసుకొని పార్టీ గెలుపు కోసం పని చేయాలని తెలిపారు. మనందరం కలిసి కట్టుగా పని చేసి 18కి 18 వార్డులలో గెలిచి ప్రతిపక్షాలకు కాంగ్రెస్ పార్టీ బలం ఏంటో చూపించాలని అన్నారు. అందరం కలిసి కట్టుగా ఉంటేనే మన దరికీ ఎవరూ రాలేరని సూచించారు. చిన్న చిన్న బేదాభిప్రాయాలకు పోయి పార్టీకి నష్టం కలిగించకూడదని పేర్కొన్నారు. అందరికీ అవకాశాలు ఒకేసారి రావని, ప్రజధారణ ఉండి గెలిచే అవకాశం ఉన్న వారికే పార్టీ అవకాశం ఇస్తుందని వివరించారు. అది కూడా పక్క సర్వే ఫలితాల ద్వారా పిసిసి నిర్ణయిస్తుందని తెలిపారు. ఎక్కడ ఏ చిన్న సమన్వయ లోపం జరిగినా పార్టీకే నష్టం జరుగుతుందని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీతోనే స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఇప్పటికే రూ.50 కొట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు వెల్లడించారు. మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే మరో 50 కోట్ల అభివృద్ధి నిధులు తీసుకువచ్చే బాధ్యత నాది, ఎమ్మెల్యే దని హామీ ఇచ్చారు. ఈ ఎన్నికలలో 18కి 18 వార్డులలో గెలుపే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ శక్తి వంచన లేకుండా పని చేయాలని, మీకు తోడుగా నేను, ఎమ్మెల్యే ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ముఖ్య నాయకులు, అభ్యర్థులు, వివిధ మండల నుండి వచ్చిన వార్డు ఇంచార్జ లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విజయ్ సేన్ రెడ్డిని కలిసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్





**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 30**
రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి. విజయ్ సేన్ రెడ్డి హనుమకొండలోని హరిత కాకతీయ హోటల్ వద్దకు చేరుకోగా హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జస్టిస్ విజయ్ సేన్ రెడ్డికి మొక్కను కలెక్టర్ అందజేసి స్వాగతం పలికారు. రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విజయ్ సేన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వారిలో జిల్లా కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ ఎన్. రవి, ఇతర అధికారులు ఉన్నారు.
సీనియర్ ఐఏఎస్ అనితా రామచంద్రన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్
సీనియర్ ఐఏఎస్, రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్ హరిత కాకతీయకు చేరుకోగా హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

# హుస్నాబాద్‌లో మున్సిపల్ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేసిన బీజేపీ

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 30**
రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల సందడి ముమ్మరమవుతున్న నేపథ్యంలో, భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అన్ని మున్సిపాలిటీలకు ఇన్‌ఛార్జ్‌లను నియమించింది. ఈ క్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని హుస్నాబాద్ మున్సిపాలిటీకి బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యురాలు, బీజేపీ మహిళా మోర్చా మాజీ రాష్ట్ర అధ్యక్షురాలు గీతా మూర్తిని ఇన్‌ఛార్జ్‌గా నియమించారు.తన నియామకం అనంతరం, గీతా మూర్తి నెరెడ్‌మెట్ నుండి వచ్చిన బీజేపీ మిత్రులు మరియు పార్టీ కార్యకర్తలతో కలిసి హుస్నాబాద్‌ను సందర్శించారు. ఆమె వెంట సుధాకర్, రాజిరెడ్డి, మల్లికార్జున, మీనాక్షి గిరిధారి, నాగరాజు, శ్రీనివాస్ ఉన్నారు. హుస్నాబాద్ చేరుకున్న తర్వాత, ఆమె రాబోయే మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి స్థానిక పార్టీ నాయకులతో విస్తృతంగా చర్చలు జరిపారు.
ముఖ్య అతిథిగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. హుస్నాబాద్ మున్సిపాలిటీ లోని 20 వార్డు కౌన్సిలర్



స్థానాలకు పెద్ద సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయని గీతా మూర్తి తెలిపారు. పార్టీ దరఖాస్తులను పద్ధతి ప్రకారం పరిశీలిస్తోందని, స్థానిక నాయకులతో సంప్రదించిన తర్వాత అభ్యర్థులను ఖరారు చేసి, వారికి బి-ఫారాలు అందజేస్తామని ఆమె చెప్పారు. అదే రోజు మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావుకు సిట్ నోటీసులు జారీ చేయడంపై ప్రస్తావిస్తూ, ముఖ్య మంత్రిగా పనిచేసినప్పటికీ ఆయనపై తీవ్రమైన ఆరోపణలు ఎదురవుతున్నందున ప్రజలు ఇకపై కేసీఆర్‌ను, ఆయన పార్టీని విశ్వసించడం లేదని ఆమె అన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిపై కూడా ఆమె విమర్శలు గుప్పించారు. తెలంగాణకు నిధులు తెస్తున్నానని చెబుతున్న ఆయన, దావోస్‌కు వెళ్లి రాష్ట్రంలో కనిపించడం లేదని విమర్శించారు. ఇదే పరిస్థితి కొనసాగితే, ప్రజలు త్వరలోనే కాంగ్రెస్ పార్టీని కూడా మర్చిపోతారని ఆమె హెచ్చరించారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హుస్నాబాద్‌కు సీఎస్ఆర్ నిధులతో అనేక అభివృద్ధి పనులను మంజూరు చేయించారని, ఆయన ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటారని గీతా మూర్తి హైలైట్ చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి మద్దతు ఇచ్చి, పార్టీ విజయాన్ని ఖాయం చేయాలని ఆమె హుస్నాబాద్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.
ఈ విలేకరుల సమావేశంలో బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు శంకర్ బాబు, సీనియర్ నాయకులు రామ్ గోపాల్, ఎన్నికల ఇన్‌ఛార్జ్ కోరపాటి విజయ్ కుమార్ మరియు ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు జితేందర్ ను కలిసిన మోహన్ గౌడ్



**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 30**
వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా.., హనుమకొండకు చేరుకున్న కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ ను శుక్రవారం హనుమకొండ అశోక కాన్ఫరెన్స్ హాల్ లో వరంగల్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు నకరకంటి మోహన్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సేవాదళ్ కార్యక్రమాల అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సదానందం తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క-సారలమ్మలను దర్శించుకున్న పిఆర్టియు రాష్ట్ర నేత ఆర్కే వెంకటేష్

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 30**
పిఆర్టియు రాష్ట్ర నేత, వర్కింగ్ ప్రెసిడెంట్ రావుల కార్ వెంకటేష్ సమ్మక్క--సారలమ్మలను శుక్రవారం భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర ప్రజల సంక్షేమం, ఉపాధ్యాయ వర్గానికి మేలు కలగాలని అమ్మవార్లను ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆర్కే వెంకటేష్ మాట్లాడుతూ.. సమ్మక్క--సారలమ్మలు తెలంగాణ ప్రజల ఆరాధ్య దైవమని, వారి ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. అలాగే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పిఆర్టియు ఎప్పుడూ ముందుంటుందని, హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రజల శాంతి, సౌభాగ్యం, సుభిక్షం కోసం ప్రార్థనలు చేశారు.



ముఖ్యంగా ఉపాధ్యాయ వర్గానికి మేలు కలగాలని, వారి సమస్యలు త్వరగా పరిష్కారమవ్వాలని అమ్మవార్లను వేడుకున్నారు. సమ్మక్క-సారలమ్మలు తెలంగాణ ప్రజల ఆరాధ్య దైవాలుగా నిలిచాయని, వారి ఆశీస్సులతో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయుల హక్కుల సాధన, సంక్షేమం కోసం పిఆర్టియు నిరంతరం పోరాటం చేస్తోందని తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేయడమే పిఆర్టియు ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఇదే సందర్భంలో విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని, ఉపాధ్యాయులపై భారం తగ్గిస్తూ గౌరవం పెంచే విధానాలు అమలు చేయాలని ఆయన సూచించారు. రాష్ట్రంలోని ఉపాధ్యాయులందరికీ పిఆర్టియు అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు నాయకులు, కార్యకర్తలు, స్థానిక భక్తులు పాల్గొన్నారు. అమ్మవార్ల దర్శనం అనంతరం నాయకులతో కలిసి ఆర్కే వెంకటేష్ ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు వేణు, రమేష్, మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# క్యాట్ ఫలితాల్లో శ్రీచైతన్య టెక్నో స్కూల్ విద్యార్థుల ప్రభంజనం



**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 30**
క్యాట్ ఫలితాల్లో శ్రీ చైతన్య టెక్నో స్కూల్ హిమాయత్ నగర్ బ్రాంచ్ విద్యార్థుల ప్రభంజనం సృష్టించారు. శ్రీచైతన్య టెక్నో పాఠశాల ప్రభంజనం సృష్టించింది. క్యాట్ లెవల్ -2 ఫలితాలలో క్యాష్ ప్రైజ్ (నగదు బహుమతిని) 15 మంది విద్యార్థులకు అందించారు అలాగే మెడల్ మరియు మెరిట్ సర్టిఫికెట్లు - 59 మంది విద్యార్థులకు అందించారు . మెరిట్ ట్ సర్టిఫికెట్స్ -28 మంది విద్యార్థులకు అందిచారు. బహుమతులను (సర్టిఫికెట్స్ ను) పొందిన విద్యార్థులను, ఉపాధ్యాయులు, బ్రాంచ్ ప్రిన్సిపల్ మీనా, డీన్ రమేష్, వైస్ స్ ప్రిన్సిపల్, సి-ఇంచార్జి సరిత, ఏజీఎం నూర్ మహమ్మద్ అలీ, కోఆర్డినేటర్ రాజేంద్ర ప్రసాద్ అభినందించారు.
ఈ సందర్భంగా ఏజీఎం మాట్లాడుతూ.. విద్యార్థులను అన్ని రంగాలలో విజయం సాధిందేల ప్రోత్సహించాలని చెప్పారు.

# సాధికారత సాధించిన మహిళలే తెలంగాణ ప్రగతికి పునాది

» జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వల్లాల నవీన్ యాదవ్

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 30**
పారిశ్రామిక, వ్యాపార రంగాల్లో పోటీపడి సాధికారత సాధించిన మహిళలే తెలంగాణ ప్రగతికి పునాది అని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వల్లాల నవీన్ యాదవ్ అన్నారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లో ప్రముఖ సౌందర్య నిపుణురాలు రమణి పెనుబాల ఏర్పాటు చేసిన మీయోరీ సెలూన్ & అకాడమీ ను శుక్రవారం ఆయన ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళలకు ఉజ్వలమైన మరియు సమానమైన భవిష్యత్తు అందించేందుకు, వారిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లే పలు ప్రభావవంతమైన విధానాలను ముఖ్యమంత్రి ఎ. రేవంత్




రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం దృఢంగా కృషి చేస్తోందని పేర్కొన్నారు.
అకాడమీ నిర్వాహకురాలు రమణి పెనుబాలను అభినందించిన ఎమ్మెల్యే, ఈ సంస్థ ద్వారా యువతికి నాణ్యమైన శిక్షణ అందించి వారికి ఉత్తమ ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆకాంక్షించారు.
రమణి పెనుబాల మాట్లాడుతూ, చర్మ సంరక్షణ, మేకప్ అప్లికేషన్, హెయిర్ స్టైలింగ్, నెయిల్ కేర్, వాక్సింగ్, హెయిర్ అండ్ ఫేస్ ట్రీట్మెంట్స్ వంటి కోర్సుల్లో అనుభవజ్ఞులైన బోధకుల పర్యవేక్షణలో ఆచరణాత్మక శిక్షణ అందిస్తామని చెప్పారు. ఈ శిక్షణ ద్వారా యువతీయువకులు విజయవంతమైన కెరీర్‌ను ప్రారంభించేందుకు మార్గదర్శనం చేస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపార వృద్ధి విశ్లేషకులు వేణు కళ్యాణ్, ప్రముఖ సంఘసేవకులు భాను కిరణ్ పసుల, కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంధ్య రెడ్డి, టీడీపీ ప్రధాన కార్యదర్శి ఏ. విశ్వం తదితరులు పాల్గొన్నారు.

# 16వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతా..

» హుజురాబాద్ 16వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థి రావుల కార్ పద్మ

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 30**
హుజురాబాద్ లో త్వరలో జరిగే మున్సిపల్ ఎన్నికలలో.. 16వ వార్డు అభ్యర్థిగా బరిలో ఉంటున్నానని, మీ ఇంటి ఆడపడుచుగా, మీ బిడ్డగా ముందుకు వస్తున్నానని, ఈ ఎన్నికలలో తనను ఆదరించి ఆశీర్వదించాలని,16వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని రావుల కార్ పద్మ ఓటర్ మహాశయులను కోరారు. శుక్రవారం తన స్వగృహంలో కౌన్సిలర్ అభ్యర్థి పద్మ మాట్లాడుతూ.. 16వ వార్డులో సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా



పనిచేస్తానని మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థి స్పష్టం చేశారు. ప్రజల ప్రాథమిక అవసరాలకు తొలి ప్రాధాన్యం ఇస్తూ రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, వీధిదీపాలు, పారిశుద్ధ్యం వంటి మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరుస్తామని తెలిపారు. అలాగే విద్య, ఆరోగ్యం, పేదల సంక్షేమం, మహిళల సాధికారత, యువతకు ఉపాధి అవకాశాల కల్పన వంటి అంశాల్లో ప్రత్యేక దృష్టి సారిస్తామని అన్నారు. 16వ వార్డును శుభ్రంగా, సురక్షితంగా, సౌకర్యవంతంగా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వెంటనే పరిష్కరించే విధంగా ఎప్పుడూ అందుబాటులో ఉంటానని, వార్డు అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యంతో ముందుకు సాగుతానని తెలిపారు. ఈ ఎన్నికల్లో తనకు మద్దతు ఇచ్చి గెలిపించాలని ఆయన వార్డు ప్రజలను కోరారు. ఈ సమావేశంలో రావుల కార్ యాదగిరి, రావుల కార్ వెంకటేష్, వేణు, రావుల కార్ నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్ భారత్‌పై అవగాహన పెంచుకోవాలి

- ప్రపంచంలో వస్తున్న మార్పులను స్టడీ చేయాలి
- విద్యార్థులతో భేటీలో సిఎం చంద్రబాబు జూచప
- టీచర్ ట్రైనింగ్ సెంటర్ ప్రారంభం

భవిష్యత్ భారతదేశం ఎలా ఉండబోతోందనే అంశంపై విద్యార్థులు కూడా అవగాహన పెంచుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. ప్రపంచ వ్యాప్తంగా మారుతున్న పరిణామాలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలి. అలా అందిపుచ్చుకోవడం వల్లే ఐటీ రంగంలో ప్రపంచ వ్యాప్తంగా తెలుగు వాళ్లు విస్తరించారని అన్నారు. చిత్తూరు జిల్లా గుడుపల్లి మండలంలో అగస్త్య విద్యాచల్ అకాడమీ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన టీచర్ల ట్రైనింగ్ సెంటర్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. రూ.3 కోట్ల వ్యయంతో 11 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేశారు. ఏడాదికి 5 వేల మంది టీచర్లు, స్కూల్ లీడర్లను తీర్చిదిద్దేలా శిక్షణ ఇవ్వనున్నట్టు అగస్త్య విద్యాచల్ అకాడమీ ప్రతినిధులు తెలిపారు. అనంతరం అకాడమీ ప్రాగంణంలోనే లెర్నర్స్ అకామిడేషన్ ఫెసిలిటీ సెంటర్‌కు చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆగస్త్య అకాడమీ ఆడిటోరియంలో విద్యార్థులతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. అప్పట్లో ఐటీని ప్రమోట్ చేశాను.. ఇప్పుడు ఏఐ గురించి అందరూ ఆలోచన చేయాలని చెబుతున్నా. విద్యార్థులు ఆలోచనా విధానాన్ని మార్చుకోవాలి.. భవిష్యత్ మనదే. రాబోయే రోజుల్లో మరిన్ని కొత్త ఆవిష్కరణలు వస్తాయని అన్నారు. . కొత్త ఆవిష్కరణలకు, స్టార్టప్ కంపెనీలకు అవకాశాలు దక్కేలా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ పెట్టాం. డ్రోన్, స్పేస్ సిటీ వంటి వాటితో ఏపీని అభివృద్ధి చేస్తున్నాం. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు.. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను గమనించాలని వారికి సూచించారు. విద్యుత్ రంగంలో మార్పులు వస్తున్నాయి.. అందుకే విద్యుత్ కొనుగోలు ఛార్జీలు తగ్గించగలిగాం. టెక్నాలజీ అందిపుచ్చుకుంటే విద్యుత్ ఛార్జీలను తగ్గించవచ్చు. కుప్పంను ప్రయోగశాలగా చూస్తా.. ఇక్కడికి అన్ని రకాల టెక్నాలజీలు తెస్తున్నాం. హంద్రీ-నీవా ద్వారా కుప్పం వరకు నీళ్లు తెచ్చాం.. నీటి భద్రత కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం. నీటి సంరక్షణ విషయంలో ఆగస్త్య అకాడమీ ప్రతినిధులు వినూత్నంగా ఆలోచన చేయాలి. నీటి సంరక్షణ, నీటి సద్వినియోగం విషయంలో కుప్పంలో పైలెట్ ప్రాజెక్టు చేపడదాం అని చంద్రబాబు తెలిపారు.

## చెబర్తి లో మహాత్మా గాంధీకి ఘన నివాళి



**గజ్వేల్ జనవరి 30, భారతీయ వెలుగు**
సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం చెబర్తి లో శుక్రవారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ ర్యాకం యాదగిరి, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు



బబ్బూరు రాందాస్ గౌడ్,సారధి ఫౌండేషన్ చైర్మన్ గుడాల శేఖర్ గుప్త ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ అహింస మార్గం ద్వారా భారత దేశానికి స్వతంత్రం తెచ్చిన మహాత్మా గాంధీ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని,గ్రామాలు దేశానికి పట్టు కొమ్మలు అన్న మహాత్మా గాంధీ చూపిన బాటలో నడవాలని గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ శ్రీకాంత్, వార్డ్ సభ్యులు, గ్రామ పాలక వర్గం,మాజీ ఉప సర్పంచ్ స్వామి,సీనియర్ నాయకులు నయీం షరీఫ్,సంజీవ్, జాలని యాదగిరి, చిన్ని కృష్ణ,గుడాల నరేశ్,కొత్త శ్రీనివాస్, కొంతం యాదగిరి,కరుణాకర్, బాలాజీ న్యూరో గజ్వేల్ హాస్పిటల్ యాజమాన్యం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## జగదాంబ అమ్మవారి ఆశీస్సులు ప్రజలపై ఉండాలి : బిఆర్ఎస్ ఎల్పీ విప్ కె.పి. వివేకానంద్

» సూరారం డివిజన్ శివాలయ నగర్‌లో 19వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**సూరారం, జనవరి 30 భారతీయ వెలుగు**
129 సూరారం డివిజన్ పరిధిలోని శివాలయ నగర్‌లో వెలసిన శ్రీశ్రీశ్రీ జగదాంబ (దుర్గాదేవి) దేవాలయంలో నిర్వహించిన 19వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగాయి. ఈ బ్రహ్మోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ శాసనసభా పక్ష విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ జగదాంబ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ, శ్రీశ్రీశ్రీ జగదాంబ అమ్మవారి కృపా కటాక్షాలు, సంపూర్ణ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. అమ్మవారి దయతో రాష్ట్రం సుభిక్షంగా ఉండి, ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ప్రార్థించారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, సౌహార్దాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థాన మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, దొడ్ల ఆంజనేయులు, ఫిరోజ్, కోలా శ్రీకాంత్ ముదిరాజ్, మక్సూద్ అలీ పాల్గొన్నారు. అలాగే దేవాలయ కమిటీ అధ్యక్షులు గోపాల్ రాథోడ్, ప్రధాన కార్యదర్శి శంకర్ పవర్, సభ్యులు వి. లక్ష్మణ్ పవార్, ప్రసాద్ నాయక్, రాజేందర్, శ్రీనివాస్, రమేష్ తదితరులు పెద్ద సంఖ్యలో హాజరై బ్రహ్మోత్సవాలను విజయవంతం చేశారు

## 6 వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన కేతోజి కరుణ

» ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తానని హామీ
» కేతోజి వినోద్ కుమార్



**గజ్వేల్ జనవరి 30, భారతీయ వెలుగు**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో 6 వ వార్డు స్వాతంత్ర అభ్యర్థి కేతోజి కరుణ శుక్రవారం గజ్వేల్ ఐ ఓ సి కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు ఈ సందర్భంగా వారు కేతోజి వినోద్ కుమార్ మాట్లాడుతూ కౌన్సిలర్ అభ్యర్థి గా మ అమ్మ కేతోజి కరుణ మీ ముందుకు వస్తున్నారని వార్డ్ అభివృద్ధి ధ్యేయంగా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తానని చెప్పారు అలాగే శివాలయం వీధిలో రోడ్డు సరిగ్గా లేకపోవడం గత 10 సంవత్సరాల నుండి ఎ ప్రభుత్వం పట్టించుకునే నాథుడే లేడు కాబట్టి నేను ఇవి చేయడానికి ముందుకు వస్తున్ననీ మీరు ఆదరించి నన్ను 6,వ వార్డు ప్రజలు ఆశీర్వదించాలని కోరారు, ఈ కార్యక్రమంలో హనుమంతు, వెంకటేషం, నరేష్, ప్రభుదాస్, సంతోష్, వనపతి, భాస్కర్, విష్ణు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సమ్మక్క సారక్క వన దేవతల జాతర



**బెజ్జంకి, జనవరి 30: భారతీయ వెలుగు**
సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని దేవక్కపల్లి,తోటపల్లి, వడ్లూరు ,గ్రామలలో గల సమ్మక్క- సారలమ్మ జాతర వైభవంగా కొనసాగాయి. శుక్రవారం వన దేవతలను దర్శించుకోవడానికి భక్తులు పెద్ద ఎత్తున పోటెత్తారు. వడ్లూరు లో అమ్మవార్లను మానకొండూరు ఎమ్మెల్యే సత్యనారాయణ దర్శించుకున్నారు. వనదేవతలకు భక్తులు నిలువెత్తు బంగారం సమర్పించి, అమ్మవార్లకు భక్తులు చీర, సారె సమర్పించి, ఒడిబియ్యం పోశారు.అమ్మవారికి ఎదురు కోడ్లను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా జాతర కమిటీ సభ్యులు అన్ని ఏర్పాటు చేశారు. ఈ జాతరలో ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజ ప్రతినిధులు అధికారులు, ప్రజాలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## 11వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి గా గోశిక వినయ్ కుమార్ నామినేషన్ దాఖలు




**గట్టుప్పల.జనవరి30.భారతీయ వెలుగు**
చౌటుప్పల్ మున్సిపాలిటీ 11వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి ఆశీస్సులతో యువనాయకులు విద్యావంతుడు గోశిక వినయ్ నామినేషన్ దాఖలు చేశారు. . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని తెలిపారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గ సహకారం తో 11 వార్డ్ అభ్యర్థిగా నన్ను గెలిపిస్తే అభివృద్ధి చేస్తానని. వార్డులో ప్రధాన సమస్యలు గెలిచిన ఆరు నెలల లోపు పూర్తిగా పరిష్కరిస్తానని . తెలిపారు

# 18వార్డులలో గెలిచి ఘనపూర్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి.....

- బేదాభిప్రాయాలు పక్కన పెట్టి ప్రతీ ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పని చేయాలి......
- అందరికీ అవకాశాలు రావు, ప్రజధారణ ఉండి గెలిచే అవకాశం ఉన్న వారికే పార్టీ టికెట్ వస్తుంది.
- అవకాశం రాని వాళ్లు నిరుత్సాహపడవద్దు, కష్టపడే కార్యకర్తలను పార్టీ కాపాడుకుంటుంది.
- ఎలాగైనా ఘనపూర్ మున్సిపాలిటీలో గెలవడానికి ప్రతిపక్ష నాయకులు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు.

ఘనపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలి.
మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని అందరం కలిసి కట్టుగా పని చేసి స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురావేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పిలుపునిచ్చారు.
**భారతీయ వెలుగు జనగాం జిల్లా**

స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్




కార్యాలయంలో ఘనపూర్ మున్సిపాలిటీ నాయకులు, ఆశవహులు,ఇంచార్జ్ లతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తో కలిసి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎన్నికలను ప్రతీ ఒక్కరూ ప్రతిష్టాత్మకంగా తీసుకొని పార్టీ గెలుపు కోసం పని చేయాలని తెలిపారు. మనందరం కలిసి కట్టుగా పని చేసి 18కి 18వార్డులలో గెలిచి ప్రతిపక్షాలకు కాంగ్రెస్ పార్టీ బలం ఏంటో చూపించాలని అన్నారు.అందరం కలిసి కట్టుగా ఉంటేనే మన దరికీ ఎవరూ రాలేరని సూచించారు.చిన్న చిన్న బేదాభిప్రాయాలకు పోయి పార్టీకి నష్టం కలిగించకూడదని పేర్కొన్నారు. అందరికీ అవకాశాలు ఒకేసారి రావని, ప్రజధారణ ఉండి గెలిచే అవకాశం ఉన్న వారికే పార్టీ అవకాశం ఇస్తుందని వివరించారు.అది కూడా పక్క సర్వే ఫలితాల ద్వారా పిసిసి నిర్ణయిస్తుందని తెలిపారు. ఎక్కడ ఏ చిన్న సమన్వయ లోపం జరిగినా పార్టీకే నష్టం జరుగుతుందని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీతోనే స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఇప్పటికే 50కొట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు వెల్లడించారు. మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే మరో 50 కోట్ల అభివృద్ధి నిధులు తీసుకువచ్చే బాధ్యత నాది, ఎమ్మెల్యే గారిదని హామీ ఇచ్చారు.ఈ ఎన్నికలలో 18కి 18వార్డులలో గెలుపే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ శక్తి వంచన లేకుండా పని చేయాలని, మీకు తోడుగా నేను,ఎమ్మెల్యే ఉంటామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ముఖ్య నాయకులు,అభ్యర్థులు, వివిధ మండల నుండి వచ్చిన వార్డు ఇంచార్జ్ లు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు కొంపల్లి పరిధిలో విద్యుత్ సరఫరాలో తాత్కాలిక అంతరాయం

» నిర్వహణ పనుల కారణంగా 31.01.2026న పలు ప్రాంతాల్లో విద్యుత్ నిలిపివేత

**కొంపల్లి, జనవరి 31 భారతీయ వెలుగు**
కొంపల్లి విద్యుత్ ఉప కేంద్రం పరిధిలో నిర్వహణ పనుల నిమిత్తం 31.01.2026 శనివారం తాత్కాలికంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఈ మేరకు ఉదయం 10:00 గంటల నుంచి 10:30 నిమిషాల వరకు:
11 కెవి గార్డెన్ సొసైటీ ఫీడర్ పరిధిలో: జయభేరి కాలనీ, గార్డెన్ సొసైటీ నివాస భవనాలు, హై విజన్ నివాస భవనం,



ఉమా మహేశ్వర కాలనీ, అదేవిధంగా 11 కెవి జయభేరి ఫీడర్ ప్రాంతంలో: జయభేరి బ్యాంకు కాలనీ, జయభేరి శివాలయ రహదారి, శ్రీనివాస్ కాలనీ, అలాగే 11 కెవి వీజీ హోమ్స్ ఫీడర్ పరిధిలో: వీజీ హోమ్స్ నివాస భవనాలు,
మధ్యాహ్నం 12:00 నుంచి 12:30 నిమిషాల వరకు: అదేవిధంగా 11 కెవి వీజీ హోమ్స్ ఫీడర్ ప్రాంతంలో: వీజీ హోమ్స్ నివాస భవనాల్లో విద్యుత్ నిలిపివేత,
ఉదయం 10:00 నుంచి మధ్యాహ్నం 1:00 వరకు: అదేవిధంగా 11 కెవి వెన్నాయి ఫీడర్ ప్రాంతంలో: వెన్నాయి ప్రాంతం, న్యూమార్క్ నివాస భవనాలు, శ్వేత శుభం నివాస భవనాలు, రాయల్ మెడోస్ ( కొంపల్లి గ్రామ పరిధి) లో విద్యుత్ నిర్వహణ పనులు పూర్తయిన వెంటనే సరఫరా పునరుద్ధరించబడుతుందని, కావున ప్రజలు తాత్కాలిక అసౌకర్యానికి సహనం చూపాలని కొంపల్లి ఆపరేషన్ విభాగం సహాయ ఇంజనీర్ శ్రీనివాసులు తెలిపారు.

# గాంధీజీ అహింసా మార్గం నేటి తరానికి దిశానిర్దేశం - కొలన్ హన్మంత్ రెడ్డి

» జీడిమెట్లలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ నేతల ఘన నివాళులు

**జీడిమెట్ల, జనవరి 30 భారతీయ వెలుగు**
మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జీడిమెట్ల గ్రామ పరిధిలో గల మహాత్మా గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశానికి మహాత్మా గాంధీ చూపిన అహింసా మార్గం, సత్యం, త్యాగ భావనలు



నేటి తరానికి ఎప్పటికీ ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో ఆచరించాలని పిలుపునిచ్చారు. సమాజంలో శాంతి, సమానత్వం, సౌభ్రాతృత్వం నెలకొల్పేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. గాంధీజీ కలలుగన్న స్వతంత్ర, సమగ్ర భారతదేశాన్ని నిజం చేయడమే మనందరి బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్, డా. ఆ.బి.జె. జేమ్స్, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, ఎస్. పండరి రావు, సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, బి. శివకుమార్, ఎం.డి. లాయక్, ఎం.డి. జాకీర్, సంతోష్ ముదిరాజ్ పాల్గొన్నారు. అలాగే సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాలప్ప, రంగన్న, సిద్ధనోల సంజీవ రెడ్డి, మైసిగారి శ్రీనివాస్, ప్రవీణ్, ఆకుల హరికిరణ్, డి. నాగిరెడ్డి, కరణ్, చందు, రాజు చారి, గఫ్ఫార్, ఖలీమ్, పెంటయ్య ముదిరాజ్, అనిల్, జి. అంజనేయులు, సంతోష్ చారి, పిట్ల ప్రవీణ్ కుమార్, బి.ఆర్. లక్ష్మణ్, ఆనంద్ కుమార్, బి. దశరథ్, సత్యనారాయణ, సంతోష్ కుమార్ లక్ష్మి, నాగలక్ష్మి, రేవతి తదితరులు పాల్గొని గాంధీజీకి నివాళులు అర్పించారు.




## గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలి

**గట్టుప్పల జనవరి30. భారతీయ వెలుగు**
గట్టుప్పల మండల కేంద్రం లో సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలను ఎంపిడిఓ వసంత లక్ష్మి తహశీల్దార్ రాములు శుక్రవారం ప్రారంభించారు.కబడ్డీ వాలీబాల్ అథ్లెటిక్స్ యోగా క్రీడల్లో గెలుపొందిన విజేతలకు



మెమొంటో మెడల్స్ అందజేశారు.పల్లెల్లో యువత విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని కోరారు.సీఎం కప్ క్రీడల ద్వారా, యువతకు విద్యార్థులకు క్రీడా ప్రతిభను ప్రదర్శించుకునే గొప్ప వేదికను కల్పించిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ సునీత, ఎంఈఓ అమృత దేవి, సర్పంచ్ లి నామని జగన్నాధం, సింగం వెంకటేశం,రావుల స్వప్న రమేష్, బిమనపల్లి రామయ్య,పంకేర్ల ప్రభాకర్,ఉప సర్పంచ్ కమ్మం లక్ష్మయ్య,కంచుకట్ల సుదర్శన్, వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శులు ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు

## 15, వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన పుల్లమినమ్మ బీరయ్య



**గజ్వేల్ జనవరి 30,భారతీయ వెలుగు**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో 15,వ వార్డు బి ఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సంగుపల్లి నుంచి పోటీ చేస్తున్న పుల్లమినమ్మ బీరయ్య నామినేషన్ కు సంగుపల్లి నుంచి తరలివచ్చిన గ్రామస్తులు. ఐఓసీ సమీపంలో భారీ ర్యాలీగా వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కౌన్సిలర్ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నానని వార్డ్ అభివృద్ధి ధ్యేయంగా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తానని 15, వ వార్డు ప్రజలు ఆశీర్వదించాలని కోరారు తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సారాధ్యంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి సంక్షేమంలో 50 సంవత్సరాలకు ముందుకు వెళ్లిందన్నారు కెసిఆర్ హయాంలో గజ్వేల్ లోని తూప్రాన్ రోడ్డు నుండి ప్రజ్ఞాపూర్ రోడ్డు వరకు ఇరువైపులా డివైడర్ తోపాటు బటర్ఫ్లై లైట్ల ఏర్పాటు , గజ్వేల్లో ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ లాంటి డి ఆఫీసులను ఏర్పాటుచేసిన ఘనత కేసిఆర్ ది అన్నారు కానీ నేడు అబద్దాల పునాదుల మీద రాజ్యమేలుతున్న కాంగ్రెస్ రేవంత్ రెడ్డి సర్కార్ ప్రజలకు ఇచ్చిన హామీలలో పూర్తిగా విఫలమైందన్నారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ జెజాల వెంకటేష్ గౌడ్, పుల్ల బీరయ్య నల్ల మాధవరెడ్డి బిల్దే కిషన్ గౌడ్ బి ఆర్ఎస్ కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## కె.పి. వివేకానంద్ చేతులమీదుగా
# నేటితరం దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

» ప్రజాస్వామ్యంలో మీడియా కీలక స్థానం – – బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్

**కథనం:**

**కుత్బుల్లాపూర్, జనవరి 30: భారతీయ వెలుగు**

బీఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ శుక్రవారం తన నివాసం దండమూడి ఎంక్లేవ్ లో ఘనంగా నేటితరం దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు.



ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ, ప్రజల సమస్యలను నిస్పాక్షికంగా, బాధ్యతాయుతంగా ప్రజల ముందుకు తీసుకెళ్లడంలో నేటితరం దినపత్రిక విశేష పాత్ర పోషిస్తోందని కొనియాడారు. ప్రజాస్వామ్యంలో మీడియా నాల్గో స్తంభంగా వ్యవహరిస్తూ, సమాజ హితాన్ని దృష్టిలో ఉంచుకుని వార్తలను అందించడం అభినందనీయమని తెలిపారు.

అయన ప్రకారం, ప్రాంతీయ సమస్యలు, ప్రజల ఆకాంక్షలు, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు సమతుల్యంగా ప్రతిబింబించడం ద్వారా నేటితరం దినపత్రిక ప్రజల విశ్వాసాన్ని సంపాదించిందని పేర్కొన్నారు. విలువలతో కూడిన జర్నలిజాన్ని కొనసాగిస్తూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

కె.పి. వివేకానంద్, నేటితరం దినపత్రిక యాజమాన్యం, సంపాదకవర్గం, విలేకరులు ప్రజాసేవ ధ్యేయంతో ముందుకు సాగాలి అని సూచించారు. 2026 నూతన సంవత్సరంలో పత్రికకు మరింత ఆదరణ లభించి, ప్రజలకు నాణ్యమైన వార్తలు అందిస్తూ సమాజానికి సరైన దిశానిర్దేశం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నేటితరం దినపత్రిక ఇంచార్జ్, సీనియర్ పాత్రికేయులు యాసర్ల లక్ష్మీ శ్రీనివాస్, నాగబాబు, దుర్గారావు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగురవేస్తాం

– గజ్వేల్ గడ్డం కెసిఆర్ అడ్డా
– ప్రతిపక్ష పార్టీలకు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిలో అభ్యర్థుల కరువు

**గజ్వేల్ జనవరి 30, భారతీయ వెలుగు**

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలోని సంగుపల్లి గ్రామంలో బిఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి గా పోటీ చేస్తున్న పుల్లమినమ్మ బీరయ్య తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించిన గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సారాధ్యంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి సంక్షేమంలో 50 సంవత్సరాలకు ముందుకు వెళ్లిందన్నారు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీని అన్ని రంగాలలో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి హాస్టల్ వసతితో కూడిన ఎడ్యుకేషన్ హబ్ నిర్మాణం, గజ్వేల్ ప్రజలకు సుపరిపాలన అందించడానికి అధికారుల ఒకే చోట ప్రజలకు అందుబాటులో ఉండడానికి ఐఓసీ పరిపాలన నిర్మాణం, అధునాతమైన మున్సిపాలిటీ భవన నిర్మాణం, గజ్వేల్ తలమానికంగా ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం, గజ్వేల్ ప్రజలకు సౌకర్యం 1000 మంది ఒకే దగ్గర కూర్చొని మీటింగ్ లాంటిది పెట్టుకోవడానికి మహతి నిర్మాణం, గజ్వేల్ పట్టణానికి ఇతర పట్టణాల నుండి రవాణా సౌకర్యం కోసం రింగ్ రోడ్డు నిర్మాణం, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ లో ఇతర గ్రామాల నుండి



రావడానికి డబుల్ రోడ్ల నిర్మాణం, వ్యవసాయ మార్కెట్ యార్డ్ నిర్మాణం, మున్సిపాలిటీలో పారిశుధ్యం నివారించడానికి 150 కోట్ల రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, ప్రతి ఇంటికి మిషన్ భగీరథ పథకం ద్వారా సురక్షితమైన స్వచ్ఛమైన నల్ల ద్వారా త్రాగునీరు అందించడం, ఆహ్లాదమైన వాతావరణం కోసం అర్బన్ పార్క్ ఏర్పాటు చేయడం, పాండవులు చెరువు సుందరీకరణ, గజ్వేల్ లోని ప్రతి గల్లీలో సిసి రోడ్ల నిర్మాణం, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీని వ్యాపారంలో తీర్చిదిద్దడం, లాంటి ఎన్నో రకాల అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతుబంధు రైతు బీమా 24 గంటల ఉచిత కరెంటు రైతులకు సకాలంలో ఎరువులను విత్తనాలను సరఫరా చేయడం రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడం ఆసరా పెన్షన్లు వృద్ధాప్య వికలాంగ పెన్షన్లు కేసీఆర్ కిట్టు న్యూట్రిషన్ కిట్టు లాంటి ఎన్నో రకాల సంక్షేమ ఫలాలను అవినీతి లేకుండా నేరుగా ప్రతి ఇంటికి అందించిన ఘనత కేసిఆర్ ది అన్నారు కెసిఆర్ హయాంలో గజ్వేల్ లోని తూప్రాన్ రోడ్డు నుండి ప్రజ్ఞాపూర్ రోడ్డు వరకు ఇరువైపులా డివైడర్ తోపాటు బటర్ఫ్లై లైట్ల ఏర్పాటు , గజ్వేల్లో ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ లాంటి డి ఆఫీసులను ఏర్పాటుచేసిన ఘనత కేసిఆర్ ది అన్నారు కానీ నేడు అబద్దాల పునాదుల మీద రాజ్యమేలుతున్న కాంగ్రెస్ రేవంత్ రెడ్డి సర్కార్ ప్రజలకు ఇచ్చిన హామీలలో పూర్తిగా విఫలమైందన్నారు, రైతు రుణమాఫీలో విఫలం, మహిళలకు 2500 రూపాయలు ఇవ్వడంలో విఫలం, విద్యార్థినిలకు స్కూటీల పంపిణీలో విఫలం, కళ్యాణ లక్ష్మి లక్షతోపాటు తులం బంగారం ఇవ్వడంలో విఫలం, రైతు రుణమాఫీ చేయడంలో విఫలం, రైతులకు సకాలంలో ఎరువులు విత్తనాలు సరఫరా చేయడంలో విఫలం, కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ప్రజల జీవన ప్రమాణాలు దయనీయంగా మారాయి రియల్ ఎస్టేట్ వ్యాపారం తో పాటు అన్ని వ్యాపారాలు దివాలా తీసాయి, ప్రజల పరిస్థితి అగమ్య గోచరంగా తయారుచేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి అన్నారు మున్సిపాలిటీ ఎన్నికలలో రాజకీయ లబ్ధి పొందడానికి ప్రజల మనసును డైవర్ట్ చేయడానికి చెట్టు విచారణల పేరిట కెసిఆర్ కుటుంబాన్ని బద్నాం చేయాలని విచారణల పేరిటం కాలయాపన చేస్తూ అభివృద్ధి సంక్షేమాన్ని రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం గాలికి వదిలేసారు అన్నారు ఈ మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ బిజెపి పార్టీలకు ప్రజలు ఓటు ద్వారా తగిన గుణపాఠం చెప్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ జై జైల వెంకటేష్ గౌడ్, పుల్ల బీరయ్య
నల్ల మాధవరెడ్డి బిల్దే కిషన్ గౌడ్ బి ఆర్ఎస్ కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# కైసర్ నగర్‌లో యువతి అదృశ్యం

» ఉదయం ఇంటి నుంచి వెళ్లిన హీనా తిరిగి రాకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు

**గాజులరామారం, జనవరి 29 భారతీయ వెలుగు**

కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం పరిధిలోని కైసర్ నగర్ ప్రాంతంలో యువతి అదృశ్యమైన ఘటన స్థానికంగా ఆందోళన కలిగిస్తోంది. పని నిమిత్తం బయటకు వెళ్లిన యువతి తిరిగి ఇంటికి చేరకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించారు.



కైసర్ నగర్‌కు చెందిన ఎం.డి. హైమాది (42) పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు, ఆమె కుమార్తె ఎం.డి. హీనా (22) తేదీ 29-01-2026 న ఉదయం సుమారు 08:00 గంటలకు పని నిమిత్తం మామిడి తోటకు వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి బయలుదేరిందని తెలిపారు. అయితే తలనొప్పి కారణంగా ఉదయం సుమారు 11:00 గంటలకు తిరిగి ఇంటికి వచ్చిందని పేర్కొన్నారు.

అనంతరం అదే రోజు మధ్యాహ్నం సుమారు 13:00 గంటలకు హీనా ఇంటి నుంచి బయటకు వెళ్లిన తర్వాత తిరిగి రాలేదని ఫిర్యాదుదారు తెలిపారు. రాత్రి సుమారు 10:00 గంటలకు విధుల నుంచి ఇంటికి వచ్చిన తల్లి, కుమార్తె ఇంట్లో లేకపోవడాన్ని గమనించి, చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలించినప్పటికీ ఆమె ఆచూకీ లభించలేదని పేర్కొన్నారు.

యువతి మొబైల్ ఫోన్ స్విచ్ ఆఫ్‌లో ఉండటంతో కుటుంబ సభ్యుల ఆందోళన మరింత పెరిగిందన్నారు. ఈ ఘటనపై సూరారం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. యువతిని ఎవరికైనా చూసిన లేదా సమాచారం తెలిసిన వారు సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# సంగారెడ్డి మున్సిపల్ బీఆర్ఎస్ అభ్యర్థుల ప్రకటన

**సంగారెడ్డి భారతీయ వెలుగు జనవరి 30**

సంగారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయబోతున్న భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ అభ్యర్థులను సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ గారు అధికారికంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ఎన్నికల సమన్వయకర్తగా వ్యవహరిస్తున్న పటోళ్ల శశిధర్ రెడ్డి గారు, ఎన్నికల ఇన్‌చార్జిగా నియమితులైన సిద్దిపేట మాజీ మున్సిపల్ చైర్మన్ రాజ నర్సు గారు, పట్టణ అధ్యక్షులు రాస వెంకటేశ్వర్లు గారు, కార్యదర్శి నరసింహులు గారు, మాజీ సిడిసి చైర్మన్ బుచ్చి రెడ్డి గారు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ విజేందర్ రెడ్డి గారు, డాక్టర్ శ్రీహరి గారు, హాకీమ్ గారు తదితరులు పాల్గొన్నారు.
ప్రస్తుతం ఈరోజు 32 వార్డులకు బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించగా, మిగిలిన 6 వార్డుల అభ్యర్థులను త్వరలోనే ప్రకటిస్తామని



నాయకులు తెలిపారు.

**బీఆర్ఎస్ అభ్యర్థుల జాబితా**

వార్డ్ నంబర్ 1 -- దండు నర్సిములు
వార్డ్ నంబర్ 3 -- నంద నాయకుల నరసింహారాజు
వార్డ్ నంబర్ 4 -- కసిని శ్రీకాంత్
వార్డ్ నంబర్ 5 -- షాజిదా బేగం (W/o యూనిస్ బేగ్)
వార్డ్ నంబర్ 7 -- మొగుళ్ళ శరత్ యాదవ్
వార్డ్ నంబర్ 8 -- కర్రే సురేష్
వార్డ్ నంబర్ 9 -- లాడే శిరీష (W/oబాలు)
వార్డ్ నంబర్ 10 -- ప్యాట విటల్ రెడ్డి
వార్డ్ నంబర్ 11 -- పొన్న దశరథ్ రెడ్డి
వార్డ్ నంబర్ 12 -- పొన్న రాజేందర్ రెడ్డి
వార్డ్ నంబర్ 14 -- అల్లూరి లక్ష్మణ్
వార్డ్ నంబర్ 16 -- కొత్తపల్లి శ్రీకాంత్
వార్డ్ నంబర్ 17 -- నౌషిన్ (W/o ఎండి మున్ను)
వార్డ్ నంబర్ 18 -- దుర్గాల లక్ష్మి
వార్డ్ నంబర్ 19 -- చాకలి స్వప్న (W/o నర్సింలు)
వార్డ్ నంబర్ 20 -- గౌసియా బేగం
వార్డ్ నంబర్ 22 -- మున్నూరు విష్ణువర్ధన్
వార్డ్ నంబర్ 23 -- ఎం.ఆర్. మనోరంజని (W/o వెంకటేశ్వర్లు)
వార్డ్ నంబర్ 24 -- అరిఫా బేగం
వార్డ్ నంబర్ 25 -- అంజుమ్ (W/o ఎండి అజ్జు)
వార్డ్ నంబర్ 26 -- ఎండి జీషన్ పర్వేజ్
వార్డ్ నంబర్ 27 -- నక్క మంజులత (W/o నాగరాజు గౌడ్)
వార్డ్ నంబర్ 28 -- కాశిపురం లక్ష్మి (W/o గంగయ్య)
వార్డ్ నంబర్ 29 -- బేగరి శ్రీకాంత్

వార్డ్ నంబర్ 31 -- శంకరి విజేందర్ రెడ్డి
వార్డ్ నంబర్ 32 -- నాయకోటి అశ్విని (W/o నవీన్ కుమార్)
వార్డ్ నంబర్ 33 -- ఆర్.వి. గోవర్ధన్ నాయక్
వార్డ్ నంబర్ 34 -- షబానా బేగం
వార్డ్ నంబర్ 35 -- శంకరన్నోల్ల శైలజ (D/o మల్లేశం)
వార్డ్ నంబర్ 36 -- లాడే మనీలా (W/o మల్లేశం)
వార్డ్ నంబర్ 37 -- బలవంతుల జలేందర్ రావు
వార్డ్ నంబర్ 38 -- ఎండి జాఫర్

## అహింసా మార్గదర్శి మహాత్మా గాంధీకి ఘన నివాళులు

– కుత్బుల్లాపూర్‌లో మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటి రెడ్డి పున్నారెడ్డి ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం

**కుత్బుల్లాపూర్, జనవరి 30 భారతీయ వెలుగు**

జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సొంటి రెడ్డి పున్నారెడ్డి



మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ అహింసా మార్గం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, సేవా భావనలను నేటి యువత అనుసరించాలని ఆయన పిలుపునిచ్చారు. గాంధీజీ ఆలోచనలు నేటి సమాజానికి మరింత అవసరమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేష్ గౌడ్, వెంకటరామిరెడ్డి, నాయుడు, సతీష్ తదితర ముఖ్య నాయకులు పాల్గొని మహాత్మా గాంధీకి ఘనంగా నివాళులర్పించారు. గాంధీజీ బోధనలు ప్రతి ఒక్కరి జీవితంలో మార్గదర్శకంగా నిలవాలని వారు ఆకాంక్షించారు.

# ప్రజా పోరాటాలను బలపరచండి సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించండి

**భారతీయ వెలుగు సంగారెడ్డి జనవరి 30**

**– ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే సామల, మురళిని గెలిపించండి.**



సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీరం, మల్లేశం నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతున్న సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీరం మల్లేశం అన్నారు ఈరోజు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం 16వ, వార్డుల పోటీ చేస్తున్న సామల, మురళిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన అన్నారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీరం, మల్లేశం మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార ధ్యేయంగా నిరంతరం ప్రజల మధ్యలో ఉండి పోరాటాల నిర్వహించి అనేక సమస్యల పరిష్కారం కోసం సిపిఎం సంగారెడ్డిలో కృషి చేసిందని రానున్న రోజులలో మున్సిపాలిటీ వేదికగా ప్రజా సమస్యలపై గొంతు ఎత్తి వాటి పరిష్కారం కోసం సిపిఎం నుండి గెలిచే అభ్యర్థులు పాటుపడతారని అందుకోసం ఈ ఎన్నికల్లో ఓటరు మహాశయులు నీతి నిజాయితీగా నిబద్ధతతో పనిచేసే సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని గతంలో మున్సిపాలిటీని పరిపాలించిన పాలకులు అస్తవ్యస్తంగా పరిపాలించారని తద్వారా మున్సిపాలిటీ పాలన గాడి తప్పి పట్టణ ప్రజలకు శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకోసం సిపిఎం అభ్యర్థులు గెలిస్తే మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో పయనించడానికి కృషి జరుగుతుందని వివరించారు

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ అభ్యర్థి సామల, మురళి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, రేవంత్ కుమార్ సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కార్యదర్శి, యాదగిరి సిపిఎం నాయకులు లక్ష్మి , అశోక్, మహేష్ బాలరాజు, శివ, శ్రీనివాస్, శంకర్ మనీ, ఎల్లమ్మ, రాజు, సుశీల సువర్ణ, లకం, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు....

# శ్రీ చిత్తరమ్మ తల్లి జాతరలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కూన శ్రీనివాస్ గౌడ్

» **గాజులరామారంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు -- భక్తుల శ్రేయస్సు కోరిన కాంగ్రెస్ కంటెస్టెడ్ కార్పొరేటర్**

**కుత్బుల్లాపూర్ జనవరి 30: భారతీయ వెలుగు**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం ప్రాంతంలో వెలసిన ప్రఖ్యాత శ్రీ చిత్తరమ్మ తల్లి జాతర సందర్భంగా ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా ఆయన శ్రీ చిత్తరమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పూజారులు ఆయనను శాలువాతో సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆ తరువాత ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, భక్తుల చింతలను తీర్చే శ్రీ చిత్తరమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ఆకాంక్షించారు. అమ్మవారి కృపతో ప్రజల జీవనాల్లో సుఖసంతోషాలు, ఆరోగ్యం, శాంతి నెలకొనాలని ప్రార్థించారు.
ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానిక డివిజన్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతరను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

# సూరారం శివాలయ నగర్‌లో ఘనంగా జగదంబ దుర్గాదేవి జాతర -- 19వ వార్షిక బ్రహ్మోత్సవాలు

» ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి

**సూరారం, జనవరి 30:భారతీయ వెలుగు**





కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 సూరారం డివిజన్ పరిధిలోని సూరారం శివాలయ నగర్‌లో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ జగదంబ దుర్గాదేవి జాతర, 19వ వార్షిక బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి హాజరై, శ్రీ జగదంబ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరికీ లభించాలని, ప్రాంత ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ఆయన ప్రార్థించారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో దుర్గాదాస్ మహారాజ్, నాగరాజు, సుదర్శన్, నార్లకంటి దుర్గయ్య, నల్లనాగుల కృష్ణ, కూన శ్రావణ్ గౌడ్, శ్రీనాథ్, శ్రీకాంత్ రెడ్డి, అర్జున్ ముదిరాజ్, శ్రవణ్, శివ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడగా, జాతర ఉత్సవాలు ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగాయి.

## కొడకండ్ల కెనాల్ వద్ద...నీటి విడుదల పట్ల హర్షం

– మంత్రి "ఉత్తశీ"కు కృతజ్ఞతలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

**గజ్వేల్ జనవరి 30, భారతీయ వెలుగు**



పంట పొలాలు ఎండిపోకుండా నీటిని విడుదల చేయడం పట్ల మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూశీకుంట నర్సారెడ్డి గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి మరియు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సాగునీటి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని గురువారం మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ ఈఎన్సి శివ చరణ్ తేజ, సంబంధిత అధికారుల దృష్టికితేగా, శుక్రవారం కొడకండ్ల కెనాల్ వద్ద నీటి విడుదలకు ప్రభుత్వం ఆదేశాలిచ్చి వెంటనే విడుదల చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వమని ఈ సందర్భంగా నర్సారెడ్డి స్పష్టం చేశారు. అయితే రబీ సాగు పూర్తయ్యే వరకు నీటిని వృధా చేయకుండా పంట పొలాలకు మాత్రమే వినియోగించుకోవాలని ఆయన రైతులకు విజ్ఞప్తి చేశారు.

Publishers Gunnala lavanya Printers VASISTA PRINTERS Pothuganti Rajanna, 18-97#306, 3rd Floor, Rajini gandha Complex , kamala Nagar, Chaitanyapuri, Rangareddy, Telangana, 500060 Aditar Gunnala Anilreddy Phone 9642844456, 9705043131